ముక్కోటి ఆంధ్రుల అభిమాన పత్రిక

ఆంధ్రసచిత్రవారపత్రిక

1961 జనవరి 18 వ తేది

సంక్రాంతి ప్రత్యేక సంచిక

'బాపు' ముఖచిత్రంతో, పిన్నలకు పెద్దలకు అందరికి ముచ్చటగొలిపే
ప్రత్యేక ఆకర్షణలతో వెలువడుతుంది!

ప్రముఖ సినీతారలు రామారావు, జానకి,
నాగేశ్వరరావుగార్ల వ్యాసాలు

సుప్రసిద్ధ రచయితలు శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి,
శ్రీ దాశరథిగార్ల కథలు

శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ హాస్యరచన
'మీ న్యాయశాస్త్ర పరిచయమెంత?'
—ప్రత్యేక ప్రశ్నావళి

'చాటు కథామంజరి'
—బాలలకు ఒక కొత్తశీర్షిక ప్రారంభం

వనితాలోకానికి సంబంధించిన ప్రత్యేక వ్యాసాలు

ఎప్పుడూ ఇంతే, కార్టూనులు

వింత గొలుసుకట్టు

ఎక్కువ పేజీలు: వెల 25 నయాపైసలుమాత్రమే

మీకాపీ నేడే రిజర్వ్ చేసుకోండి!

తెలుగు వెలుగులు

21-12-60 సంచికలో తెలుగు వెలు... పుట్టపర్తివారినిగురించి, ఉన్నదు... వ్రాసినందుకు రచయితకభినందనలు. ...యులకు, అంతరంగికులకు, అనుయా... కూడ తెలియని విషయము లందులో... పించబడుట ముదావహము. పుట్టప... సంగీతములోగల ప్రవేశము, వా... నాట్యాభిగానము, చదువరుల కెంతో... సిన విషయాలు.

కాని, తండ్రి శ్రీ శ్రీనివాసా... తిరువేంకట నారాయణాచార్యులవారికి... పడిన దనటము, రామాయణములోని పాత్రలను దిద్దటానికి వీ రుపక్రమించి... టము సత్యదూరములు. రచయితకు... వాదముల ... ప్రయోగమునకు నిరసన తెలుపుచున్న... కృష్ణమాచార్యులు, బేతూల్ (య...

* * *

"పరస్పర వైరుధ్యాలరాశి శ్రీ ... నారాయణాచార్యులు" అనుట ... కూర్పు. కాని సమగ్రమైన తీర్పు... చెప్పాలి. ఎందుకంటే వారి చిత్రంలో... లోని "విమర్శక - అనుభవరసిక" ... ప్రత్యేకంగా స్పృశించబడలేదు. ... కానా "అగ్రశ్రేణి-సిద్ధహస్తుడు, రసా... పుత్తిన్నాడు" అయిన సరస్వతి... "సులభవ్యంజనా" ... "రసా... స్వాదన" ... తెలుగున ... సరించబడుట ముదావహము. చిత్ర... లకు నా ప్రత్యేక అభినందనలు.

... రామ్మారెడ్డి (వ...

* * *

14-12-60 సంచికలో శ్రీ పిచ్చ... గూర్చి వ్రాసినందుకు సంతోషం. ... అందులో ముద్రించిన వీణాపాణి శ్రీ ... సంగమేశ్వర శాస్త్రిగారు అని ... న్నారు. ఇది పొరబాటు.

వీణాచార్య సంగమేశ్వరులు ... తుమురాడ సంగమేశ్వర శాస్త్రిగారు, కోట సంస్థాన విద్వన్మణి. పిఠాపుర... ఇది గమనించవలెను.

వి. సుందరి (...

* * *

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము	55
సంచిక	18

4-1-61
బుధవారం

శార్వరి పౌష్య బహుళ విజయ

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి 'మా బాబు' లో సావిత్రి

వచ్చే వారం....

జీవాతువు, భయం - కథలు

కాంగోరగడ - వ్యాసం

స్త్రీలు, పతనా[illegible]క్తి - వనితాలోకం

వనితలకు వినతి

'వనితాలోకం' శీర్షికకు రచనలు పంపగోరేవారు కవరుపైన స్పష్టంగా 'వనితాలోకం శీర్షికకు' అని వ్రాయాలి. లేకపోతే అసంఖ్యాకంగా వచ్చే రచనలలో వనితల వ్యాసాలు వింగడించడం కష్టసాధ్యం.


వనితలు పంపే వ్యాసాలు తగు మాత్రపు పరిమితికి — అంటే అచ్చులో రెండు పేజీలకు మించకుండా ఉండాలి.

వ్రాసే రచన గానీ, చేసే సూచన గాని సమకాలీన సాంఘిక పరిస్థితులకు సంబంధించేదిగా ఉండాలి ప్రయోజనాత్మకమైన వ్యాసాలకు ప్రాధాన్యం లభిస్తుంది.

కాగితానికి ఒకే వైపున ... పాత్రం కాగలవు. డిజైనులు, పంపేవారు అవి పావుతావు సైజు డ్రాయింగు పేపరుమీద ఇండియన్ ఇంకుతో వ్రాసి పంపవలెను. రచయిత్రుల చిరునామా లేని ఏ రచన ప్రచురణార్హం కాదు.

గమనిక

కార్టూన్ పోటీలో పాల్గొనగోరే వారు తగుమాత్రపు సైజు కాగితంపై ఇండియన్ ఇంకుతో కార్టూన్ వ్రాసి పంపాలి. క్రింద చిరునామా స్పష్టంగా వ్రాయాలి. చాలీచాలని కాగితాలపై పెన్సిల్ తోను, కలంతోను వ్రాసే బొమ్మలు పోటీకి స్వీకరించడం లేదు.


పంచాయితీ కోడి బంగారుగుడ్లు!
ముఠాకీచులాట
కులతత్త్వాలు
ఆంధ్రలో పంచాయితీ పాలన
హత్యలు
దొమ్మీలు
ఒకేఒకసరళరేఖతో ఈ మూడు చుక్కలు కలపడం ఎలా?
పాశ్చాత్యరాజ్యాల అభిప్రాయం
సోవియట్ వాదం
ఆఫ్రికాసియాల దృక్పథం
నేపాల్ సుందర మందిరం— మహారాజా చర్య అనంతరం
"ఇస్! ఉండండి. ఏదో అమెరికా గొంతు వినపడుతోంది!!"

మీ పత్రికలో శ్రీ చీమలమర్రి వెంకట బృందావనరావుగారి (పేరాలికట్ల) లేఖ చదివి చాల విచారించాను. వీరు, మీరు ఇంతవరకు "తెలుగువెలుగులు" లో ప్రకటించిన పెద్దలను "కాంతివిహీనమైన మినవ్రుత్తులు" అని తీసి వేయుట చాల అసమంజసము. సాహసము కూడ. ఇంతకూ వారు తను "పెద్దతరహా ప్రట్టోమున్న వెట్లను" గురించి గాని, కనీసం వారి పేర్లను గాని తెలుపకపోవుటకు కారణమేమి? అటువంటి వారెవరు మిగలేదు కనుక ఆంధ్రదేశంలో ఉన్న పెద్దలను అందరిని మీరు "తెలుగువెలుగులు" లో పరిచయం చేశారు గనుక, ఇంకా ఒకరిద్దరు మిగిలివుంటే వారినిగురించి ప్రాయమని సూచిస్తే బాగుంటుంది కాని, ఇట్లా ఇంతవరకు పరిచయము చేసినవారిని అవమానించడం శ్రీ చీమలమర్రి వారికి తగదు. శ్రీ శ్రీ పాద, రాళ్ళపల్లి, ఈయని మొదలైన వారంతా "కాంతి విహీనమైన మినవ్రుత్తులు" అని ఏ నిజమైన ఆంధ్రుడు అనలేడు.

కె. రవీంద్రనాథ్ (తిరుపతి)

* * *

కార్టూనులు

21-12-60 ఆంధ్రసచిత్ర వారపత్రికలో "బహుమతి పొందిన కార్టూన్" ఈ రోజుల్లో జరిగేట్టుగా ఉంది.

టి. వి. ఎస్. సుధాకరరావు

(చింతలపూడి.)

* * *

ఈ వారం (14-12-60) శంకర్ గారు వేసిన కార్టూను ఏమీ బాగాలేదు. చుట్ట కాడి ఆయన మాట్లాడినప్పుడే ఆయన చేతుల మీద పడివుంటుంది. కాని అట్లాగే ఉండదు. దానికిగాను ఆయన సతీమణి రానవసరము లేదు. ఇంకెప్పుడు శంకరుగారు ఇట్టి కార్టూనులు వేయరనుకుంటాను.

పి. రామకృష్ణ (నెల్లూరు.)

ఢిల్లీ లేఖ

21-!2-60 తేది ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని 'న్యూఢిల్లీ లేఖ' నిష్పక్షపాత దృష్టిలో పరాకాష్ఠనందుకున్నదనడంలో సందేహంలేదు. ప్రజాస్వామ్య వాదులెల్లరూ తప్పక చదువదగినది ఈ లేఖ. శ్రీ నెహ్రూను కేవలం ఒక అవతారమూర్తి అనుకొనేవారి మనస్సుల్లో కొంత అశాంతి చెలరేగవచ్చు.

'...తమ తప్పులను బహిరంగంగా అంగీకరించటం మహాత్మాగాంధీ సద్గుణాలలో ఒకటి. శ్రీ నెహ్రూ గాంధీజీ సిద్ధాంతాలను అనుసరిస్తున్నామంటారు ...... అయినా శ్రీ నెహ్రూ తమ జీవితంలో ఎన్నడూ చేసిన తప్పును ఒప్పుకోలేదు!..."

'...కాంగ్రెసు పార్టీ శ్రీ నెహ్రూ ఆడునే చదరంగంబోర్డువంటిది. అధిష్ఠానవర్గ సభ్యులందరు పావులవంటివారు." అన్న వాక్యాలు ప్రశంసనీయం.



ఉత్తరాలు

80 రోజులలో భూప్రదక్షిణం

21-12-60 తేదీ పత్రిక చాలా బాగుంది. అందుకు కారణం మీరు "శ్రీ పార్థసారథి" గారిచే అనువదింపబడిన "80 రోజులలో భూ ప్రదక్షిణం" ప్రచురించుటయే. సీరియల్ చదువుచున్నంతసేపూ "ఫాగ్" మీద దయ, కరుణ కలుగుచున్నవి. ఒకొక్కప్పుడు నవ్వు కూడా వచ్చుచున్నది.

కాని ఒకవిషయం తెలుపుటకు విచారించుచున్నాను. 33 వ పేజీలో "సేవా కార్యక్రమం సరిగ్గా ఎనిమిదిగంటలకు అంటే యజమాని నిద్రలేచేవేళకి — ఆరంభం అవుతుంది; పదకొండున్నరకల్లా — అంటే ఫిలియాస్ ఫాగ్ క్లబ్బుకు బయల్దేరి వెళ్ళి పోయే నిమిషంతో పూర్తి అవుతుంది. ఈ నాలుగున్నర గంటలలోనూ నౌకరు చేయవలసిన పనులు వివరంగా ఉన్నాయి." అని ఉన్నది. కాని "ఫాగ్" ఎనిమిదింటికి లేచి పదకొండున్నర గంటలకు క్లబ్బుకెళ్తాడు. అంటే "ఫాగ్" ఇంటిదగ్గఱ మూడున్నర గంటలే ఉంటాడన్న మాట. కాని దురదృష్ట వశాత్తు మన పత్రికలో నాలుగున్నరగంటలని పడినది. ఇంత చిన్నతప్పు "శ్రీ పార్థసారథి" వ్రాస్తారంటే నమ్మలేకున్నాను.

ఈమని సత్యనారాయణమూర్తి (నర్సాపురం)

* * *

కథలు

14-12-60 ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురించిన "నిప్పుకోడి" నన్నెంతో ఆనంద పరచింది. బయటకు అమాయకులుగా కనిపించినప్పటికి లోకంపోకడ సున్నితంగా అర్థం చేసికొని ఆపదసమయాలలో ఆదుకొని పూర్తిసహాయము చేసే "రాజారావు" లాంటి వారిని, వాక్ శూరులేగాని కార్యశూరులు గాని రఘునాథ్ వంటి వారిని, నిత్యజీవితంలో చూస్తూనే ఉన్నాము. రచయిత శ్రీ వై. వి. రామారావు కథ బిగువుపోకుండా నిండుగా రచించారు. వారికి నా హృదయపూర్వక అభినంద

పసుపుల రామారావు, (విశాఖపట్టణము.)

* * *

వై. వి. రావు, రచించిన "నిప్పుకోడి" ఏమీ బాగులేదు. రూమ్ మేట్ ఎంతమందమతి అయినా, పక్కవాడు పెడదారిపడితే మందలించకపోవడం. మరీ ముఖ్యంగా రచన అక్కడక్కడ కుంటుపడింది. కథారంభం లోనే తారస్థాయిలో మొదలుపెట్టి, పోను పోను కథాంతంలో ప్రథమస్థాయికి తీసుకు వెళ్లారు. మరణవార్త తెలిసిన రఘునాథ్ ను కొంచమైనా కంగారు కలిగింపలేదు. పిల్లవాళ్ళ చంచేటనులు ప్రతిబింబించినయెడల కథకు మంచిపట్టు దొరికిఉండేది.

వి. రామేశ్వర (లోగరేడు).

* * *

కవితా కింకిణి

ఈవారం పత్రిక (21-12-60) లో ని కవితా కింకిణి శీర్షికలోని 'పుష్ప సమితి' పద్యాలు సొంపుగా, ఇంపుగా వున్నాయి. పదములు చాల బాగుగ కూర్చారు.

దేశంశెట్టి రామారావు (రామాయపట్నం.)

* * *

"బాధితః" పద ప్రయోగం

శ్రీ గాలి బాలసుందరరావుగారి 'క్రిమి దోషముల' వ్యాసంలో 'పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధితః' అన్న ప్రయోగం సరిఅయినదేనా? అని 21-12-60 వ తేదీ వారపత్రికలో శ్రీ శెట్టి సత్య గౌరీపతిశాస్త్రిగారు ప్రశ్నించారు.

'పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే' అంటే సరిపోతుంది. శ్రీ గాలివార లాగ ప్రయోగించారో, లేక అది అచ్చు తప్పో తెలియదుగాని ఈ "బాధతే" మీద ప్రాచీనకాలంలో ఒకానొకప్పుడు ఒక పెద్ద కథ నడిచింది.

ధారా నగరాధీశ్వరులు భోజమహారాజులుంగారు రాజ్యపరిపాలనం సాగించే కాలంలో, ప్రభువులు కంటబడినవారి నెవరి నయినా తమ పల్లకీ మోతకుపయోగించే వారట!

ఒకనాడు భోజమహారాజే పొరపాటున ఒక కవిని తమ పల్లకీ మోయవలసిందని ఆదేశించారట.

అయితే అలవాటులేక ఆకవికి అడుగు పడిపడిగా సాగలేదు! ఆపైన ఆబాధే భరించలేక అతగాడు మూలగడం ప్రారంభించాడట! అప్పుడు ప్రభువువారు అలవోకగా కవివైపు చూచి దేవవాణిలో "కిం బాధతి?" అని ప్రశ్నించారట. సంస్కృత వ్యాకరణ సూత్రాల ప్రకారం "బాధతి" తప్పు. బాధతే ఒప్పు. ఆకవీశ్వరుడు వెంటనే అందుకుని "నాయమాందోళికా దండః తవ బాధతి బాధతే!" అన్నాడట! "మహారాజా! పల్లకి బొంగుమోత నాకేమి బాధకలిగించడం లేదు గాని తమ "బాధతి" అన్న అపప్రయోగం మాత్రం నన్నెంతో బాధిస్తున్నది!" అని దాని అర్థం.

ఆపైన ప్రభువులు తమ తప్పిదం గ్రహించకున్నవారై పల్లకీ దిగివచ్చి అపారబా మన్నింపవలసిందని వేడుకున్నారట!

ఒక పాఠకుడు



తెలుగు వెలుగులు 66

పాశ్చాత్యసంగీతంలో పియానో, భారతీయులకు వీణ వలె శాస్త్రీయతా, అశాస్త్రీయతా, నిర్ణయించడానికి గీటురాయిగా ఉంటున్నవి. హార్మోనియమ్ శాస్త్రీయమైనవాద్యం కాదని పలువురు విజ్ఞుల అభిప్రాయం. అయినా కాకపోయినా హార్మోనియమ్ బహుళమైన ప్రజాదరణం పొందిన వాద్యంమాత్రం అవును. హార్మోనియమ్‌కు ప్రజాదరణంతోపాటుగా శాస్త్రీయమైనదనే గౌరవమూ చేకూర్చడానికి నిరవధికంగా పాటుపడుతున్న వారిలో ప్రముఖుడు శ్రీ అంబాప్రసాద్. వేరొకవిధంగా చెప్పాలంటే తెలుగునాట సంగీత ప్రపంచంలో ప్రవేశం ఉన్నవారందరికీ హార్మోనియమ్ మారుపేరు శ్రీ అంబాప్రసాద్.

అంతగా హార్మోనియమ్‌తో ఐక్యమై కొనసాగించుకొన్న ఈ నాదోపాసకుని చూడదగిన సమయం ఒక్కటే. హార్మోనియమ్ చేతపట్టుకొని, మెట్లమీద ప్రేళ్ళు ఆడించినంత మృదువుగా సునాయాసంగా శ్రోతల హృదయాలను మీటుతూ, ఎన్నిక రసానికి కోరిన మూర్ఛనలు పోయేటట్లు చేసే సమయమది. సంగీతంలో లీనమై, ఏలోకంలోనో విహరిస్తూ, తనలో తాను నవ్వుకొంటూ, తోడుగా ఉండే గాయకులకు ఉత్సాహం కలుగచేస్తూ, అంతలో ఆవేశం పట్టలేక ముందుకు సాగిపోతూ, తిరిగి ప్రకృతంలోపడి గాయకులను అనుసరిస్తూ, పరిశ్రాంతిహీనుడై, అందరిని సమ్మోహపరిచే మూర్తి ఆయనది.

శ్రీ అంబాప్రసాద్ నీలమేఘశ్యామ సమున్నత శరీరుడు. అలౌకికమైన ఆనందమేదో తనువుగా చేసుకొని, దానిని అందరికీ పంచిపెట్టాలనే ఆవేదనతో ఎదుటివారి హృదయాల్లోకి సూటిగా చూచే కన్నులు ఇతరులను ఇట్టే ఆకర్షిస్తాయి.

హార్మోనియమ్ ముఖ్యంగా ఆంధ్రుల అభిమానం చూరగొన్న వాద్యం. ఆంధ్రుల స్వంతమే అయినది. నాడు నేడు కూడా తెలుగువారి ఆదరాభిమానాలు అధికంగా చూరగొన్న నాదోపాసకులలో పలువురు హార్మోనియమ్ సాధన చేసినవారే. నాదోపాసన అతి కఠినమైన తపశ్చర్య. జీవితమంతా అంకితం చేసుకొన్నవారికి మాత్రమే సాధ్యమైనది. అంతేకాదు. ఇతర వ్యావృత్తులకు వ్యాసంగాలకు ఎడమీయనిదీని. అలాంటిది ప్రభుత్వసేవతో పాటుగా నాదోపాసన కూడా చేసి రెంటికీ వైరుధ్యం ఏర్పడడానికి అవకాశం ఇవ్వని ధన్యుడైన నాదోపాసకుడు శ్రీ అంబాప్రసాద్.

వంశపారంపర్యంగా ఉగ్గుపాలతో అబ్బినది హార్మోనియమ్ వాదనం ఈయనకు. ముక్కుపచ్చలారని బాల్యంలోనే అగ్రసోదరుడు శ్రీ వెంకటరావువద్ద, యౌవనంలో 'అరబాతే నిషాద్' బిరుదాంకితుడు నైజాముల ఆస్థాన విద్వాంసుడు అయిన శ్రీమారి రామచంద్రరావువద్దను శుశ్రూష చేసి నిష్ణాతుడైనాడు. హిందూస్థానీ సంగీతంలో విశిష్టమైన సంప్రదాయాలు నెలకొల్పిన అబ్దుల్ కరీమ్ ఖాన్, ఉస్తాద్ ఫయ్యాజ్ ఖాన్, 'సమయగంధర్వ' ప్రభృతులు అయిన మహావిద్వాంసులకు తోడుగా హార్మోనియమ్ వాయించి వారి మెప్పు పొందినాడు. ఆంధ్రలో పలుచోట్ల కచేరీలు చేసి ప్రజల అభిమానం సంపూర్ణంగా చూరగొన్నాడు. ఇటీవల [illegible] (కీ. శే.) శ్రీ కాశీ నాగభూషణంగారి అధ్యక్షతన జరిగిన సభయందు శ్రీ అంబాప్రసాద్‌ను 'సువర్ణ ఘంటా కంకణం' బహూకరించి సన్మానించినది. ఆయన భాగ్యనగరంలోనూ విశేషమైన మన్ననలు పొందినాడు.

నాదోపాసనలో లీనం కావడమే కాక ఎన్నో సంస్థలలో బాధ్యత కలిగిన పదవులు నిర్వహిస్తూ సంగీత శాస్త్రాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నవాడు శ్రీ అంబాప్రసాద్.

అయిదేళ్ళలో షష్టిపూర్తి చేసుకోబోతున్నా యువకులకు తీసిపోని ఉత్సాహంతో, ఏనాటికి అయినా హార్మోనియమ్ శాస్త్రీయమైన వాద్యమని అందరిచే గుర్తింప చేయడానికి అకుంఠితమైన పట్టుదలతో శ్రమిస్తున్న శ్రీ అంబాప్రసాద్ లక్ష్యం నెరవేరుతుందో లేదో చెప్పలేము. కాని ఆంధ్రుల హృదయాలలో ఆయన కున్న స్థానం మాత్రం శాశ్వతమైనది. ★



జూల్స్ వెర్న్ నవల

80 రోజులలో భూప్రదక్షిణం

(గతవారం తరువాయి)

ఫిలియాస్ ఫాగ్‌ని అరెస్టు చేస్తానంటూ డిటెక్టివ్ ఫిక్స్ లండన్‌కు టెలిగ్రాం పంపడానికి కారణం లేకపోలేదు. దానికి కొంత కథా కమామిషూ ఉంది.

అక్టోబరు 9 వ తేదీ బుధవారం ఉదయం సూయజ్ రేవు 9 గంటలనుంచీ చాలా సందడిగా ఉంది. స్థానికులూ విదేశీయులూ, సంరంభంతో తిరుగుతున్నారు. 11 గంటలకు 'మంగోలియా' స్టీమరు రావలసి ఉంది. మంగోలియా, పెనిన్సులర్ అండ్ ఓరియంటల్ కంపెనీ వారి ఓడ. 2800 టన్నులది. 500 హార్స్‌పవర్ ఇంజన్ ఉంది. ధాటీగా వేగంగా పోతుంది. ఇటలీలో బ్రిండిసీనించి సూయజ్ కాలవ ద్వారా బొంబాయికి వేళ ప్రకారం వెళ్లివస్తూ ఉంటుంది. ఆ మార్గంలో చాలా వేగంగా పోయే వాటిలో అది ఒకటి. అంటే బ్రిండిసీ సూయజ్‌ల మధ్య గంటకి పదిమైళ్లు వేగం వెళ్ళాల్సి ఉంటే, ఇది అంతకన్న చురుగ్గా వెళ్తుంది. సూయజ్ బొంబాయి మధ్య నిర్ణయించిన వేగం గంటకి 9 53/100 మైళ్ళు అయితే ఇంకో అడుగు చురుగ్గా వేస్తుందంటారు. అది దానికి రివాజు.

అందుచేత అది పదకొండింటికి సూయజ్ రావలసిఉండీ అంటే 10-55 కు కాకపోయిన 11 వచ్చి తీరాలి. అక్టోబరు 9 న ఆ ఓడ కోసం ఎదురుచూస్తున్న వారిలో చిన్నా పెద్దా అనేకులున్నారు. లెసెప్స్ సేవ ఫలితంగా సూయజ్ గొప్ప "రహదారి" అయింది. ప్రాముఖ్యం పెరిగింది. ఊరూ వాడా పెరిగాయి. ముమ్ముందు సూయజ్‌కు చాలా గొప్ప భవిష్యత్తు ఉందని విశదం అయింది. సందడిగా తిరుగుతున్న అందరిలోను, ప్లాట్‌ఫారంమీద ఆ చివర్నించి ఈ చివరకి నిర్విరామంగా పచారుచేస్తున్న పెద్ద మనుషులిద్దరు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నారు. ఒకాయన సూయజ్‌లో బ్రిటన్‌కు ప్రతినిధి. కౌన్సల్ హోదా. సూయజ్ గురించి, నౌకాయానాలలో దాని ఉపయోగంగురించి తన దేశం చులకనగా మాటాడిందిగాని, ఇక్కడ

అనువాదం:

ఎస్. పార్థసారధి

ఇక్కడ ఈ దారి ఉన్నందువల్ల ఇంగ్లాండు నించి ఈస్టిండీస్‌కు వెళ్ళాలంటే గుడ్ హోప్ అగ్రంమీదుగా పెద్ద ప్రదక్షిణం చేయాల్సిన దుర్గతితప్పింది. సగానికి సగం దూరం కలిసి వచ్చింది. రోజూ తనదేశంనించి ఓడలు ఈ దారిగుండా వస్తూపోతూనే ఉన్నాయి. చూసి రోజూ తలతాటిస్తూ ఉంటాడాయన.

ఆయనకూడా పచారుచేస్తున్న రెండో పెద్దమనిషికూడా ఆంగ్లేయుడే. భారీ విగ్రహం కాకపోయినా, తీరుగా దిట్టంగా ఉన్నాడు. చురుకైన ముఖం. ఆయన భ్రుకుటిముడేసి తిరుగుతున్నాడు. కళ్లుచాలా చురుకైనవి. కావాలంటే చురుకుదనాన్ని ఇట్టే మాయంచేసి ఏమీ ఎరగనట్టు అమాయకంగా కనిపించే సామర్థ్యంఉంది. ఆయన ఎక్కడా ఒకచోటకూడా స్థిమితంగా నిలబడలేకపోతున్నాడు. చికాగ్గాఉన్నాడు. ఏదో తెగఆలోచిస్తున్నాడు.

అతనిపేరు ఫిక్స్. డిటెక్టివ్. బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో చోరీచేసిన అసామినిపట్టుకోడానికి ఇంగ్లాండు పోలీసు, దేశాంతరాలకు పంపినవారిలో అతనొకడు. సూయజ్ మీదుగా—ఎటునించి ఎటైనాసరే, వచ్చే పోయే ప్రయాణికులనందరినీ కనిపెట్టిచూడడం ఇతనిపని. వారిలో ఎవరైనా, తనకంటికి వదరుగాకనిపిస్తే — అంటే దొంగఅనితోస్తే వాళ్ళవెంట బయల్దేరి వాళ్లు ఎక్కడికివెళ్తే అక్కడికి వెంబడించడం. ఈలోపల లండన్‌కు కబురుచేస్తే అరెస్టు వారంటు జారీచేస్తారు. అందగానే అనుమానితుడిని అరెస్టు చేయవచ్చు.

బాంకు దొంగ విగ్రహంగురించి రూపురేఖావిలాసాలగురించి వివరాలు తెలుపుతూ రెండు రోజుల క్రితమే లండన్ పోలీసు కమిషనర్ దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. దొంగతనం జరిగిన రోజున ఖజానా గదిలో పదిసార్లు అటూ ఇటూ తిరిగ్గా నలుగురూ చూశారని, చూసిన నలుగురూ చెప్పిన 'పెద్దమనిషి' వరస అన్నమాట. ఆ మనిషి చక్కగా పెద్దమనిషిలాగే ఉన్నాడు. శుభ్రమైన బట్టలు వేసుకున్నాడు.

ఈ వర్ణన అందినప్పటినుంచి డిటెక్టివ్ ఫిక్స్ హుషారుగా ఉన్నాడు. దొంగనిపడితే దొరికేబహుమతి చాలాపెద్దది. అందువల్ల అతనువచ్చేపోయేఓడల్ని ఒళ్లంతాకళ్లు చేసుకు

జరిగిన కథ

లండన్ రిఫారం క్లబ్ సభ్యులలో ఫిలియాస్ ఫాగ్ విశిష్టమైన వ్యక్తి. 80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమేనని 20 వేలపౌండ్లు పందెం కాసి, ఆరోజు రాత్రే తన సేవకుడు పాసపార్టూను వెంటతీసుకొని భూప్రదక్షిణానికి బయలుదేరుతాడు ఫాగ్. ఫాగ్ ప్రయాణం ప్రారంభమైన ఏడవరోజున స్కాట్లండ్ యార్డ్ సెంట్రల్ ఆఫీసులోని పోలీసు కమీషనర్ "కేవాన్"కు సూయజ్ నుంచి డిటెక్టివ్ ఫిక్స్ టెలిగ్రాం వస్తుంది. బ్యాంకు దొంగ ఫిలియాస్ ఫాగ్ దొరికాడనీ, అతనిని అరెస్టు చేయడానికి వెంటనే బొంబాయికి ఒక వారంటు పంపమనీ దాని సారాంశం.

చూస్తున్నాను. ఇప్పుడు మంగోలియా ఓడ బ్రిండిసీనుంచి వస్తోంది. దొంగ, ఇంగ్లాండ్ నుంచి యూరప్ వచ్చి ఏ ఇండియా ఓడలో పోవాలంటే, దారిఇదే. గట్టిగా అనుకోడం లేదు గాని, ఇందులో ఆదొంగవస్తాడని ఫిక్స్ కి మనసులో ఏదో తోచుతోంది; ఇపుడు దొంగసంగతి అలా ఉంచి, ఎంత సేపయినా ఓడ రావడంలేదు. అందుకని ఫిక్స్ కి క్షణక్షణం ఓపిక తగ్గిపోతోంది. చిరాకు పెరిగిపోతోంది.

"అయితే ఓడ రావడానికి ఆలస్యం అవదంటారు-అవును" అన్నాడు పదోసారి కౌన్సల్ కేసి చూసి.

"అవదయ్యా, అదగో పోర్ట్ సయిద్ నించి నిన్న బయల్దేరినటు వార్త వచ్చింది. అక్కడికి ఇక్కడికి మధ్యదూరం నూటఅరవై కిలోమీటర్లు. మంగోలియాలాటి ఓడకిది పెద్ద లెక్కలోది కాదు. ఆలస్యం కాకపోడమే కాదు. అనుకున్న వేళకన్న 24 గంటలు ముందర వచ్చేస్తే ప్రభుత్వం బహుమతిగా ఇచ్చే పారితోషికం పొందుతూ ఎప్పుడూ మంగోలియా కేదక్కుతున్నాయి" అన్నాడు కౌన్సల్.

"అయితే, ఈ స్టీమరు బ్రిండిసీనించి సరాసరి వచ్చేస్తుందంటారా" అన్నాడు ఫిక్స్.

"ఆహా! సరాసరి బ్రిండిసీలో ఇండియాకి వెళ్ళే టపా వేసుకుంది. శనివారం సాయంకాలం ఐదోగంటకల్లా బయల్దేరిపోయింది. అంచేత "మరేం ఖంగారుపడవద్దు కాస్త సహించండి. ఆలస్యం అవడానికి వీల్లేదు" అన్నాడు కౌన్సల్ ఓర్పుగా.

"ఇంతకీ నాకు ఒకటి బోధపడలేదు. ఒకవేళ మీ కావలసిన మనిషి ఈ ఓడలో వచ్చినా మీకు అందిన వర్ణన బట్టి అతన్ని ఎలా గుర్తుపట్టగలరో నాకు అర్థం కావటం లేదు" అన్నాడాయన ఒకక్షణం ఆగి.

డిటెక్టివ్ ఫిక్స్ "అదేమాగొప్ప" అన్నట్టు నవ్వాడు.

"వాళ్ళని చూడడం, చూసి గుర్తుపట్టడం అన్నటుండదు—చూసీ చూడగానే వాడెవడని అనిపించేస్తుందిఅంతే. వాసనతగులుతుందన్నమాట. ఆవాసన పట్టడం అనేది ఒక విద్య. ఒక ప్రజ్ఞ, చూడడం—వినడం, వాసన బట్టి పసిగట్టడం అన్నీ కలిసిన ప్రజ్ఞ. ఇలాంటి పెద్ద మనుష్ఠుల్ని ఈ ఉద్యోగంలో చాలామందిని చూశాను; పట్టుకున్నాను కూడా. వాడు ఓడమీద ఉండాలేతప్ప, ఉంటే చెయిజారి పోనీయడం ఉండదు" అన్నాడు.

"వాడు దొరకాలనే ఆశిద్దాం దొంగతనం చేసినసొమ్ము కొస్తా కూస్తా కాదుకదా."

"అబ్బో బ్రహ్మాండమైన చోరీ!" 55 వేలపౌండ్లు. ఇలాటివి ప్రతినిత్యం జరగవుకదా. దొంగవెధవలు ఈమధ్య మరీ కక్కుర్తి వెధవలయిపోతున్నారు. జాక్ షెఫీల్డ్ లాంటి దొంగలేరీ ఈనాడు! ఈ కాలపుఎర్ఱిప్రజ్ఞ పదికి పరక్కూడా కక్కుర్తిపడి అఘోరిస్తున్నారు" అన్నాడు ఫిక్స్ ఈసడింపుగా.

కౌన్సల్ ఇంకా ఇందాకటి విషయమే ఆలోచిస్తున్నాడు. చోరకళ సాయి గురించి, వికాసంగురించి బెంగపడడంలేదు.

"మీరు చెప్పేది వింటూంటే, మీధీమా చూస్తుంటే—తప్పకుండా మీరు ఇందులో నెగ్గాలనే నాకూ అనిపిస్తుంది. కాని—చాలా కష్టమేమో, సాగిరాదేమోనని అనుమానంగా ఉంది. మీకుఅందిన వర్ణనలో దొంగచూట్టానికి పెద్ద మనిషిలా ఉంటాడని ఉందిగదా? ఏ పెద్దమనిషిని మీరు పట్టుకోగలరూ?" అన్నాడు కౌన్సల్ సాలోచనగా.

డిటెక్టివ్ ఫిక్స్ కి దొంగలగురించి దొరలగురించి నిశ్చితాభిప్రాయాలున్నాయి. చాలా రకాల్ని చూసిన నాడుతను. జాలిగా నవ్వాడు కౌన్సల్ని చూసి.

"అసలు గొప్ప గొప్ప దొంగలంతా గొప్పవాళ్ళలా, ఘరానామనుష్ఠుల్లా ఉంటారు. అచ్చు మర్యాదస్తుల్లాగే ఉంటారు. మీరే చెప్పండి దొంగమొహం ఉన్నవాడు, ఆ మొహానికి తోడు దొంగపని చేసే క్షణం బతకగలడా? అసలు వెయ్యగలడా? పాడుపనులజోలికి పోకుండా మర్యాదగాఉండడంతప్ప, వాడికి మరోమార్గంలేదు. వాడు ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటాడు. అంచేత ముఖారవిందం చూడ ముచ్చటగా వుండి పెద్దమనిషి తరహా కొట్టొచ్చినట్టుండే వాళ్ళకే ఇందుకు సదుపాయాలుంటాయి. ఆ ముఖాలనే మనం ఓ కంట కనిపెట్టాలి. ఆ కళ్ళలోకే తొంగి చూడాలి. ఆ ఘరానాతనాన్ని చీల్చి వెనక వున్న దొంగ బుద్దిని కనిగట్టి పట్టుకోవాలి. చాలా కష్టమే. కాదనను. ఈ విద్య వృత్తిరీత్యా పట్టుబడేదీ కాదు. ఇది ఒక కళ" అన్నాడు.

ఈ గంభీరోపన్యాసం విన్నవారెవరికైనా, డిటెక్టివ్ ఫిక్స్ మహా వినమ్రుడనీ, అహంకారం బొత్తిగా లేదనీ ఎంతమాత్రం అనిపించదు.

వార్ఫ్ మీద సందడి ఎక్కువవుతూంది. జనం గుంపులు గుంపులుగా వస్తున్నారు. దేశదేశాల నావికులు, వర్తకులు, బ్రోకర్లు, కూలీలూ, పనులున్నవారూ లేనివారూ అటూ ఇటూ తిరుగుతున్నారు. రద్దీ పెరుగుతోంది. ఓడ వచ్చేస్తోందన్నమాటే. గాలి బాగానే వుంది కాని కొంచెం చలిగాఉంది. దూరంగా ఎర్రసముద్రంలో అలలకు లయవేస్తున్నట్లుగా చేపల పడవలు, కోస్తానౌకలూ నెమ్మదిగా అటూ ఇటూ ఊగుతున్నాయి. వాటిలో కొన్ని పూర్వపు రోమన్ల నౌకల(గాలీలు) కల్పాన్ని తీరును సంతరించుకొని సొగసుగా వయ్యారంగా నర్తనం చేస్తున్నాయి.

పని నిరామంలేకుండా తిరుగుతున్న డిటెక్టివ్ ఫిక్స్ కళ్ళు, వచ్చే పోయే వాళ్ళందరినీ శ్రద్ధగా పరిశీలిస్తున్నాయి. ఫలానావాడని వెతకాలని లేకపోయినా వాటికది అలవాటు.

పదిన్నర అయింది. రేవులో గడియారం అరగంట గంట కొట్టింది.

"ఛ. ఈ స్టీమరింక రాదు" అన్నాడు ఫిక్స్ చిరాగ్గా.

"ఈపాటికి బాగా దగ్గర పడుండాలి" అన్నాడు కౌన్సల్.

"సూయజ్ లో ఎంతసేపుంటుందంటారు?"

"నాలుగుగంటలు. బొగ్గువేసుకుందికి సరిపోతుంది. ఇక్కడినించి ఎర్ర సముద్రం అవతలి కొసనున్న ఏడెన్ కి 13 వందల మైళ్ళు గదా. అంచేతఇక్కడే వేసుకుంటారు బొగ్గు."

"అయితే ఇక్కణ్ణించి సరాసరి బొంబాయి పోతుందన్నమాట. అంతేనా?" అన్నాడు ఫిక్స్.

"తిన్నగా అక్కడికే."

"ఓహో. అయితే, ఇపుడు మనకావలసిన దొంగ ఈ దారిన ఈ ఓడలో వస్తూవుంటే, బహుశా ఇక్కడే దిగిపోతాడు. దిగి మరో ఓడమీద మరోదారిన ఆసియాలో ఏ డచ్చి వలసకో ఫ్రెంచి వలసకో చేరుకోవాలని చూస్తాడు. ఇండియా వెళ్తే ప్రమాదం అని వాడికి తెలిసే వుంటుంది. ఇంగ్లీషు హయామేగదా. ఇట్టే పట్టుకుంటాం"—అన్నాడు ఫిక్స్—అడక్కపోయినా తన ఊహ వెల్లడిస్తూ.

"తెలివైన ఘటం అయితే తప్ప—" అన్నాడు కౌన్సల్.

"మీరొకటి గమనించారో లేదో. ఇంగ్లీషు దొంగ దొరక్కుండా ఉండడానికి లండన్ కన్న అనువైన చోటు లేదు. దేశాంతరాల లోకన్న అక్కడే క్షేమం" అన్నాడు ఫిక్స్.

ఈ ఊహ రాగానే డిటెక్టివ్ ఫిక్స్ బుర్ర కొత్త కొత్త పంథాలలో పరుగులెత్తింది. కౌన్సల్ తన కార్యాలయానికి వెళ్లి

పోయాడు. రేవుకి దగ్గరలోనే వుంది ఆ భవనం.

ఫిక్సుకి చిరాకు కొంచెం తగ్గుతూ వానికి పెరిగిపోతున్నాయి. కొంగ తప్పకుండా "మంగోలియా" ఓడలో ఉండి తీరతాడని అతని మనసు ఘోషిస్తోంది. ఆ దొంగ నవ్ అమెరికా పోదలుచుకున్నా, అందుకు అట్లాంటిక్ మీదుగా కన్న తూర్పిండియా నుండి ప్రయాణం అనుకూలమైనది. ఇక్కడ నిఘా అంత ఉండదు. ఉన్నా పట్టుకోవడం కష్టం.

ఆలోచనా తరంగాలు ఇంకా సాగా ఎత్తుకి లేచి విరుచుకుపడక లోగానే, స్టీమరు మోతా, వార్ఫు మీద సందడి మోతా ఫిక్సుని మేల్కొలిపాయి. జనం హడావుడిగా ఓడ ఆగే చోటుకి పరుగులు పెడుతున్నారు. ఆ సందడిలో, కొత్త స్థిమితంగా నిలబడ్డవాళ్ల కాళ్ళూ చేతులూ భుజాలూ కూడా స్థిమితంగా ఉండడానికి వీల్లేక తోపిడికి, ఒరిపిడికి గురి అయి ఇబ్బంది పడుతున్నాయి. మంగోలియా గొట్టాల పొగ అల్లంత దూరంలో కనబడగానే పది పన్నెండు పడవలు ఎదురే గాయి. అంతలోనే బ్రహ్మాండమైన నౌక ముందరి భాగం ప్రత్యక్షమైంది. మెల్లిగా కాలవదారిలో పడి, ముందుకు సాగి వచ్చింది. సరిగ్గా పదకొండు గంటలు కొట్టేసరికి లంగరు పడింది. పొగ గొట్టాలు చెవులు బద్దలు చేస్తున్నాయి—జనం సందడికి, కేకలకు తోడు. ఓడమీద చాలమంది ప్రయాణీకు లున్నారు. కొందరు తీరుబడిగా ఓడముందు భాగం మీద నించుని, సూయజ్ పట్టణ సౌందర్యాన్ని, ఎండ ముదిరి, సూర్యకాంతి బంగారువన్నె కొంచెం చెన్ను తరిగినా అందులో అందంగా ఠీవిగా మెరుస్తున్న బురుజాలను చూసి ఆనందిస్తున్నారు. చాలా మంది, ఓడకి ఎదురేగిన పడవలు ఎక్కి రేవులోకి వచ్చారు.

పడవలోంచి గట్టెక్కుతున్న ప్రతి ప్రయాణీకుడినీ డిటెక్టివ్ ఫిక్సు ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తున్నాడు. ఒక ఆసామీని, కొందరు కూలీలు చుట్టు ముట్టడించారు. వాళ్లతో బాహాబాహీ యుద్ధం చేసినంత పని చేసి తప్పించుకొని ఇవతల పడ్డ ఆ మనిషి తిన్నగా ఫిక్సు దగ్గరకు వచ్చాడు. ఇంగ్లిష్ కౌన్సల్ కార్యాలయం ఎక్కడో చెప్పగలరా అని చాలా మర్యాదగా అడిగాడు. అడుగుతూనే ఒక పాస్‌పోర్టు తీసి చూపించాడు. అందు మీద బ్రిటిష్ వీసా ముద్ర వేయించుకోవాలన్నమాట. ఫిక్సు ఊహలూ చేతులూ కూడా ఏకమై వేగంగా పని చేస్తున్నాయి. వెంటనే అది అందుకుని అందులో ఆ పాస్‌పోర్టు గల మనిషి వర్ణన ఏమిటో చూసేశాడు. గుండె ఎగిరి గంతేసింది. అతను ఊహించుకున్నట్లుగానే ఆశ్చర్యం అతని ముఖంలో మెరుపులా మెరిసి మాయమైంది. ఆ పాస్‌పోర్టులో ఉన్న వర్ణన సరిగ్గా, మనకి లండన్ కమిషనర్ పంపిన దానిలాగే ఉంది.

"ఇది నీది కాదు కదూ?" అన్నాడు ఫిక్సు.

"కాదు. మా యజమానిది."

"ఆయన ఎక్కడ?"

"ఓడమీదే ఉన్నారు."

"ఆయన ఎదుట కనిపిస్తే కాని, ఇందు మీద కౌన్సల్ ముద్ర వెయ్యడే. ఎలా?" అన్నాడు ఫిక్సు.

"అయితే ఆయన వచ్చి తీరాలంటారు."

"తప్పనిసరి."


"మరి ఆఫీసు ఎక్కడ?"

ఫిక్సు పక్కకి తిరిగి "అదిగో ఆ వాకిలో అవతల" అన్నాడు వేలుతో చూపిస్తూ. ఆ కార్యాలయం రెండు వందల గజాల దూరంలో ఉంది.

"అయితే వెళ్ళి ఆయనని పిలుచుకు వస్తాను. తగాదాలు జరిగితే ఆయన ఊరుకోరు" అంటూ అతను ఫిక్సుకి వందనం చేసి, ఓడమీదికి వెళ్ళిపోయాడు.

(ఇంకా ఉంది)





సింహళం ప్రధాని శ్రీమతి బండారనాయకే ఇటీవల భారతయాత్రలో మద్రాసు వచ్చినప్పుడు
ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ స్వాగతమిచ్చారు.

న్యూఢిల్లీ లేఖ **శ్రీ కృష్ణ**

ఢిల్లీ పోలీసులతో అకాలీల యుద్ధం: విశాలబెంగాల్ వాదం వికృతరూపం

రోమ్ నగరం భగ్గున మండిపోతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించాడట. అదే విధంగా ఒక వైపున అకాలీలు ఢిల్లీ పోలీసులతో యుద్ధం చేస్తుంటే మన ప్రభుత్వం కాంగో కల్లోలాలపై మితిమీరిన ఆందోళన ప్రకటించింది.

ప్రధాన మంత్రి లోక్ సభలో మాట్లాడుతూ, "ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదన్న" తన విధానాన్ని ఐక్యరాజ్యసమితి కాంగోలో మరీ చాదస్తంగా పాటించిందనీ, చర్య తీసుకోవలసిన పరిస్థితులలో కూడా తీసుకోలేదనీ ఆరోపించారు. ముఖ్యంగా శ్రీ లుముంబా నిర్బంధంపట్ల సమితి అనుసరించిన వైఖరిని విమర్శించారు. ఆ దేశం విచ్ఛిన్నమవుతుంటే, అంతర్జాతీయసంస్థ చచ్చుగా వ్యవహరించిందని ఉద్ఘాటించారు.

గాజు ఇళ్ళలో ఉండేవారు సాధారణంగా రాళ్ళు విసరరు. మనదేశం ముక్కలు కాకుండా నిరోధించేందుకు శ్రీ నెహ్రూ ఎంత కట్టుదిట్టంగా వ్యవహరించారు? అన్నదే మనకు సంబంధించినంతవరకు ముఖ్యమైన సమస్య. యథార్థంగానైతేనేమి, రాజ్యాంగరీత్యానైతేనేమి ఐక్యరాజ్య సమితికంటే ఎంతో శక్తివంతమైన శ్రీ నెహ్రూ ప్రభుత్వమే, భారతదేశం ఛిన్నాభిన్నం అవుతుంటే సహించి ఊరుకొన్నది. కొత్త రాష్ట్రాలను ఏర్పాటుచేయడం తగదని గంటాపథంగా తర్కాణించిన సంఘంలో శ్రీ నెహ్రూ కూడా సభ్యుడుగా వ్యవహరించారు. మరో ఐదు రోజులకు ఆయన చరిత్రాత్మకమైన పిల్లిమొగ్గ వేస్తారనగా, ఏమైనా సరే ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేదిలేదన్నారు. ఐదు రోజుల అనంతరం ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించటమే కాక, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని నియమిస్తున్నట్లు కూడా ప్రకటించారు. కాలక్రమేణా ఈ సంఘం తన నివేదికను అందచేసింది. ప్రధానమంత్రి ఈ నివేదికను ప్రకటిస్తూ,

న్యూఢిల్లీ లేఖ

సంఘం నిర్ణయాలు తమకు ఆశ్చర్యం కలిగించాయన్నారు. ప్రజాస్వామ్యంలో చిట్టచివరి సంఘటన అని చెప్పుకోదగినది ఏదీ ఉండదని ఈ సందర్భంలోనే ఆయన మరొక చరిత్రాత్మకమైన ప్రకటన చేశారు. దేశం విచ్ఛిన్నం కావడానికి ఈ మాటలవల్లనే విత్తనాలు పడ్డాయి. ఆ విత్తనాలు ఇప్పుడు ప్రత్యూతన్ని, దేశ ఐక్యతను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

పంజాబ్ వ్యవహారాలలో శ్రీ నెహ్రూ అనుసరించిన విధానంవల్లనైతే నేమి, ముఖ్యమంత్రిని సమర్థించినందువల్లనైతే నేమి, అక్కడ పరిపాలనా వ్యవస్థ ధ్వంసమైపోతోంది. శిఖ్ఖులకు, హిందువులకు మధ్య ఏర్పడిన అగాధం నానాటికీ పెద్దదవుతోంది. శిఖ్ఖులు పంజాబీ సుబా కావాలని కోరకముందే, పంజాబీహిందువులు ఢిల్లీ రాజధానిగా హారియానరాష్ట్రం కావాలని కోరారు. వారి కోరికను ఇంకా వదులుకోలేదు.

శిఖ్ఖులనువెనుక వేసుకొచ్చేందుకు కేనీ విషయాలు చెప్పటంలేదు. పంజాబ్‌లోని హిందువులు, శిఖ్ఖుల అధికారాన్ని వ్యతిరేకిస్తే, శిఖ్ఖులు మాత్రం హిందువుల అధికారాన్ని ఎందుకు అంగీకరించాలి? పంజాబీ సుబా ఏర్పాటు కావడం న్యాయం అనే విషయం ఇప్పుడు ఢిల్లీలోను, పంజాబ్‌లోను ఉన్నవా రందరికీ తెలుసు. ఇందుకు శిఖ్ఖులెవ్వరూ వ్యతిరేకించటం లేదు. ఈ ఉద్యమానికి ఆర్థికసహాయం చేస్తున్న ధనవంతులైన శిఖ్ఖులు పంజాబ్‌లో కాక, బొంబాయి, కలకత్తా నగరాలలోను, బీహారు రాష్ట్రంలోను ఉన్నారు. పంజాబీ సుబా ఏర్పాటు కావడం, స్వతంత్ర భారతదేశంలో సంభవించిన దుర్ఘటనలన్నింటిలోను దారుణమైనదిగా పరిణమించగలదు. దేశనాయకు లందరూ ఈ విషయాన్ని గ్రహించారు. ఇది సరిహద్దులో ఉండే రాష్ట్రంకనుక శిఖ్ఖులు, పాకిస్తానకు, భారతదేశానికి మధ్య కీచులాటలు తెచ్చిపెడతారు. ఈ దుర్ఘటనను నివారించేందుకు ఒకే ఒక మార్గం ఉన్నది.

మాటలతో ఎంత అందమైన బురఖా తొడిగినా, పంజాబీ సుబా అంటే శిఖ్ఖుస్తానను మారు పేరనే చెప్పుకోవలసి ఉంటుంది. ఇది ఒక మతవర్గం కోరిక కనుక, ఇందుకు అంగీకరించినట్లయితే దౌర్జన్యకాండకు దారి ఏర్పడుతుంది. హిందువులకు, శిఖ్ఖులకు మధ్య సంఘర్షణలు కలుగుతాయి. పాకిస్తాన్ విషయంలో పొందిన అనుభవాన్ని పురస్కరించుకొని అయినా, పంజాబీ సుబా ఏర్పాటుకు ముఖ్యమైన షరతుగా జనాభా బదిలీ జరిగితీరాలని కాంగ్రెసు పట్టుబట్టాలి. తామందరు శిఖ్ఖుస్తానకు వెళ్ళవలసి వస్తుందని

ఢిల్లీలోని శిఖ్ఖు డైరెక్టర్లకు తెలిసినా వారు తారాసింగ్‌కు ఎదురు తిరుగుతారనేమాట యథార్థం.

స్వర్గీయ మహమ్మదాలీ జిన్నా ఏ ప్రాతిపదికపై పాకిస్థాన్ ఏర్పాటు కావాలని కోరారో, ఇప్పుడు పంజాబీ సుబా ఏర్పాటు కావాలంటున్నవారు కూడా అదే ప్రాతిపదికపై కోరుతున్నారు. ముస్లింలకు స్వదేశం ఉండాలని జిన్నా కోరారు. శిఖ్ఖులకు స్వదేశం కావాలని మాస్టర్ తారాసింగ్ కోరుతున్నారు. అయితే, ఏ మాటకు, ఆ మాటే చెప్పుకోవాలి, జనాభా బదలీకి జిన్నా అంగీకరించారు. కాని అప్పుడు శ్రీ నెహ్రూ సిద్ధాంతమే ఇందుకు అడ్డువచ్చి, అనేక సమస్యలను సృష్టించింది. ఆ సమస్యలు ఈనాటి వరకు అపరిష్కృతంగానే ఉన్నాయి. ఇప్పుడు పంజాబీ సుబా ఏర్పాటుకు జనాభా బదలీపరతుగా విధించడానికి మళ్లీ శ్రీ నెహ్రూ సిద్ధాంతమే అడ్డు తగులుతుంది. రానున్న తరాలవారు దీని ఫలితాలను గమనించవలసి ఉంటుంది.

ఇప్పటికైనా శ్రీ నెహ్రూ ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తున్నామనే భ్రమను పోగొట్టుకోవటం అవసరమని నిరూపించేందుకే ఈ విషయాలన్నీ చెప్పవలసివచ్చింది. ఒకవంక దేశం ముక్కలవుతుంటే లోక్‌సభ ఉపన్యాసాల ఫక్కీలో శ్రీ నెహ్రూ చేసే ప్రసంగాలు విని విదేశీయులు పరిహాసిస్తున్నారు. కాంగోలో జరుగుతున్న రగడ మన దేశంలో జరగకపోవడానికి కారణం, స్వతస్సిద్ధంగా మన ప్రజలకు దేశమందు భక్తి విశ్వాసాలు ఉండటమే. శిఖ్ఖిస్తాన్ ఏర్పడిన తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోవచ్చు.

* * *

రాష్ట్రపతి ప్రధానమంత్రితో తమకుగల వివాదాన్ని మళ్లీ రెచ్చగొట్టారు. గత ఐదు సంవత్సరాలుగా బాబు రాజేంద్రప్రసాద్ తమకు ఇతోధికంగా అధికారాలు ఉండాలని కోరుతున్నారు. ఈ సందర్భంలో ఆయన సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తులతో కూడా సంప్రదించారు. కాని ప్రయోజనం లేకపోయింది. ఇక ఇప్పుడు ఆయన తమ అభిప్రాయాన్ని బహిరంగంగా వెల్లడించారు. అయితే, పత్రికలుగాని, ప్రజలుగాని, రాష్ట్రపతిని అంతగా బలపరచినట్లు కనిపించటం లేదు.

* * *

విశాల బెంగాల్ వాదం మళ్ళీ తన వికృత రూపాన్ని కనబరచింది. ఈ విషయమై కొంత వివరణ అవసరం. బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ప్రక్క ప్రక్కనే ఉన్నా, ఉత్తరప్రదేశ్‌లో బీహారీలు అన్నా, బీహా

(51-వ పేజీ చూడండి)



వర్షము

ఆర్. ఎస్. సుదర్శనం

మృగయా వినోదుడై శివుఁ
డగపడిన ముహూర్తమున వియత్తల మెల్లన్
వగఁగూరిన యట్లై మ
బ్బుగములతోడ నొక యడవి పోలిక నుండెన్.

ఫాలనేత్రుని యుద్వేగ వహ్నిరగిలి
మెఱుపు శూలమై రివ్వున మేనుఁదాక
నార్చు మరణవేదన వరాహ జలదమ్ము,
అడవి ఘూర్ణిల్లె, ఆకసమ్మదలిపోయె.

ఆకసమ్మొడద కదలి ఆలపించు,
అమృత వర్షిణియై ప్రణయమ్ముసాగు.
ఆర్ద్రమై స్రవించి లయించి అడవి బ్రదుకు
స్మృతుల శిలలపై నలవోక జాఱిపోవు!

ముకురములు కొన్ని, తెలిమంచు ముత్తియములు
కొన్ని, శృంగార వీణియల్ కొన్ని, తృష్ణ
దీర్చు పానీయములు కొన్ని - తీరి నిలిచె,
అడి పరువెత్తె, బ్రదుకు తోయమ్ములన్ని!

లక్షించి వ్యోమకేశుడు
నక్షత్ర మయూఖముల గుణమ్మున గూర్చున్,
అక్షయ తూణీరమ్మది
నా క్షత హృది నొక్క దివ్యనయన మొనర్చున్.

కవితాకింకిణి

బహుమతి పొందిన కవిత

కాలెండర్ సంస్కరణ

ప్రస్తుతం వాడుకలో ఉన్న కాలెండర్ అసంతృప్తికరంగా ఉన్నదని చాలామంది అభిప్రాయం. పండుగలూ, పుణ్యదినాలూ ఏరోజులలో వచ్చినా, సాధారణంగా తేదీలప్రకారం నిర్ణయించబడిన ప్రత్యేకదినాలు కూడా, ప్రతిసంవత్సరం వేరువేరురోజులలో వస్తాయి. దిగువసూచించిన కాలెండర్ను అందరూ స్వీకరించినట్లయితే ఈ ఇబ్బంది ఉండదు. దీనిని 1664 లో మార్కో మాస్ట్రోఫిని తయారుచేశారు.

భూమి సూర్యుడిచుట్టూ ఒకసారి తిరగటానికి 365 రోజుల, 5 గంటల, 48 నిమిషాల, 46 సెకండ్లు పడుతుంది. ఇదే ఒక సంవత్సరం. సౌకర్యంకోసం ఒక సంవత్సరంలో (సుమారు) 365¼ రోజులే ఉన్నాయనుకోవచ్చు. కాని కాలనిర్ణయానికి సూర్యుడేకాక చంద్రుడుకూడా కొలమానంగా ఉండిపోవటంచేత 'నెలలు' ఏర్పడ్డాయి. ఈ నెలలు పన్నెండనుకుంటే 365¼ రోజుల సంవత్సరాన్ని వీటిలోకి సమానంగా విభజించడం కష్టం. సౌరమాన సంవత్సరాన్ని చంద్రమాన సంవత్సరంలోకి ఇమిడ్చే ప్రయత్నాలు ఇంతవరకూ సఫలం కాలేదు.

ప్రస్తుతం ప్రపంచమంతటా అమలులో ఉన్న 'కాలెండరు' పోప్ గ్రెగరీ 13 సృష్టించారు. 365 రోజులను 12 నెలలోకి సర్ది మిగిలిన ¼ రోజునూ నాలుగు సంవత్సరాలకొకసారి కూడి ఆ సంవత్సరానికి మాత్రం 366 రోజులుండేట్లు చేశారు. ఇదే 'లీప్' సంవత్సరం. [నిజానికి గ్రెగరీ లెక్కలు అంత సరియైనవి కావు. సంవత్సరానికి 26 సెకండ్ల తేడా వస్తుంది. కాని ఈ చిన్న తేడావల్ల కాలెండర్ మారలేదు. 1079 లో ఒమర్ ఖయ్యాం తయారు చేసిన కాలెండర్ లో ఇంచుమించు తప్పే లేదని ప్రతీతి.] గ్రెగరీ కాలెండర్ను జర్మనీ 1700 లో, ఇంగ్లాండ్ 1752 లో, జపాన్ 1873 లో, చైనా 1912 లో, గ్రీస్ 1924 లో, టర్కీ 1927 లో రష్యా 1918 లో అమలుపరచాయి. రష్యాలో విప్లవం అసలు నవంబరులో జరిగినా వారికి అంతవరకూ సరియైన కాలెండర్ లేకపోవడంచేత "అక్టోబర్ విప్లవం" గానే ఉండిపోయింది. అంతేకాక గ్రెగోరియన్ కాలెండర్ను రష్యాలో 1918 తర్వాత వదిలేసి మళ్లీ 1940 లోనే వాడుకలోకి తీసుకువచ్చారు.

ఏది ఎలాఉన్నా మనం ప్రస్తుతం వాడుతున్న కాలెండర్ అసంతృప్తికరంగా ఉన్నదని చాలామంది అభిప్రాయం. పండగలూ, పుణ్యదినాలూ ఏరోజులలో వచ్చినా సాధారణంగా తేదీలప్రకారం నిర్ణయించబడిన ప్రత్యేక దినాలుకూడా ప్రతి సంవత్సరం వేరు వేరు వారంరోజులలో వస్తాయి. సెలవుల విషయంలో ఈ మార్పులు తెచ్చిపెట్టే ఇబ్బందులను విశేషంగా వర్ణించనక్కరలేదు! కాని పరిశ్రమలలో వారాలప్రకారం వేతనాలూ, సెలవలూ లెక్కవేయుడంవల్ల ఉత్పత్తి సంఖ్యలు మారినట్లు తెలుస్తుంది. ఉదాహరణకు, 1936 సంవత్సరంలో ఒక ఎలెక్ట్రిక్ కంపెనీ 2200 లక్షల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసింది. అదే కంపెనీ 1937 జనవరిలో 2580 లక్షల కి. గం. ను ఉత్పత్తిచేసింది. అంటే '37 లో '36 లో కన్నా 17% ఎక్కువ ఉత్పత్తి అనిపిస్తుంది. కాని 36 జనవరిలో 5 శని ఆదివారాలు రావటంచేత ఈ పెరుగుదల నిజానికి 20.5% అని తేల్చవచ్చు.

ఇటువంటి వాదాలను అటుంచి, నిజంగా కాలెండర్ సంస్కరణ కావాలనే వారి వాదాలను పరిశీలిస్తే ప్రస్తుతపు కాలెండర్ లో సంవత్సరం సంవత్సరం వచ్చే మార్పులు ఇష్టంలేదనిపిస్తుంది! నెలల ప్రకారం విభజిస్తే సంవత్సరం మొదటి ఆరునెలల్లో 181 రోజులుండగా మిగిలిన ఆరునెలలలోనూ 184 రోజులుంటాయి. సంస్కరణ కావాలని వంద సంవత్సరాలకుపైగా అంటూనే ఉన్నారు. 1931 లో గాంధీగారు కాలెండర్ సంస్కరణ అవసరమన్నారు. నెహ్రూ కూడా సంస్కరణ అవసరమనే వారిలో ఒకరు. 1912 లో వాటికన్, 1931, లో నానాజాతి సమితీ కొన్ని ప్రయత్నాలుచేశారు. చివరకు 1937 లో సమితివారు సూచించిన కాలెండర్ అన్నిటిలోనూ ఉత్తమమైనదనిపిస్తుంది.

ఒక సంవత్సరాన్ని నాలుగుగాభాగించి ఒక్కొక్క భాగంలోని మూడు నెలలకూ 31, 30, 30 రోజులు, ఆ క్రమంలో, 'ఇవ్వాలి.' ప్రస్తుతం ఫిబ్రవరి 29 న అదనంగా వస్తున్న లీప్ సంవత్సరం రోజును జూన్ 31 వ తేదీగా నాలుగు సంవత్సరాలకొకసారి సర్దాలి. ఈ కాలెండర్ లో క్రిస్మస్ ఎప్పుడూ సోమవారం రోజునే వస్తుంది. జనవరి ఒకటవతేదీ ఎప్పుడూ ఆదివారంనాడే వస్తుంది. ఈ కాలెండర్ ప్రక్కపుటలో చూపించినట్లుఉంటుంది. దీనిని అసలు 1834 లో మార్కో మాస్ట్రోఫిని సృష్టించారు. ఈ కాలెండర్ను అందరూ స్వీకరించేటట్లయితే మనపండుగలు ఏవిధంగా వస్తాయో లెక్కవేసి చూస్తే బాగుంటుందేమో! ★

జనవరి

ఆ	సో	మం	బు	గు	శు	శ
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

ఫిబ్రవరి

ఆ	సో	మం	బు	గు	శు	శ
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

మార్చి

ఆ	సో	మం	బు	గు	శు	శ
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
30	25	26	27	28	29	30

ఏప్రిల్

1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

మే

			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

జూన్

					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
30	25	26	27	28	29	30

జూలై

1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

ఆగస్టు

			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

సెప్టెంబరు

					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
30	25	26	27	28	29	30

అక్టోబరు

1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

నవంబరు

			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

డిశంబరు

					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
30	25	26	27	28	29	30

ఉదర పోషణార్థం...

వేమూరి సుబ్రహ్మణ్యం

తేట తెలుగుకథ ఎలావుంటుందో ఒక మచ్చుతునక. ఈ కథలో ఇతి వృత్తం వ్యవహారజగత్తు! వ్యవహారానికి, వాస్తవికతకి ఎంత దూరమో, ఎంత సాన్నిహిత్యమో - ఇందులో దుర్గయ్య తన కొడుక్కి చేసిన హితోపదేశం చదవండి.

ఏడో నెంబరు సిటీబస్సు యూనివర్శిటీ దగ్గర ఆగింది. అది అంతటితో సరి. మళ్ళీ తిరిగి వెనక్కి పోతుంది. ఉదయం ఎనిమిది గంటలవుతోంది. అందుచేత నే అందులోంచి ఎక్కువమంది దిగలేదు. దిగినవాళ్ళలో, ఇద్దరు విద్యార్థులు అక్కడే ఉన్న కాఫీ హోటలు లోకి వెళ్ళారు. ఇంకో ఇద్దరు విద్యార్థులు 'కాంటీన్‌లో కాఫీ తాగుదాం లేరా' అను కొంటూ గేటులోంచి లోపలికెళ్ళారు. ఒక విద్యార్థినిమటుకు చకచకా అందరికంటె ముందుగానే గేటులోంచి వెళ్ళింది. ఇక మిగిలిన ఒక నడివయస్కుడు అటు యూని వర్శిటీలోకి కాకుండా, ఇటు కాఫీహోటలు లోకి కాక నడచి బయలుదేరాడు. రెండు ఫర్లాంగులునడిచి ఒక కొత్తగా కట్టిన మేడా ముందు నిలబడి "దుర్గయ్యగారూ" అని కేకేశాడు.

లోపలినుంచి ఒక ఆరేళ్ళ పిల్ల బయటి కొచ్చి "నాన్నగారు జపంచేసుకొంటు న్నారు. కూర్చోండి" అని చెప్పి లోపలి కెళ్ళింది. ఆయన వరండాలో ఉన్న నాలుగు కుర్చీల్లో ఒకదాంట్లో కూర్చున్నాడు. వరం డాలోంచి ఎదురుగా సముద్రం కనబడు తోంది. అప్పుడు ఒకటి రెండు పడవలు సము ద్రంలోకి బయలుదేరినయ్. 'దుర్గయ్యగారు ఊరికి దూరమయినా చక్కటి చోటు చూసి మరీ ఇల్లు కట్టుకొన్నారు. పొద్దున వేళగానే మునిసిపాలిటీలారీలు, సిటీబస్సులు కాకుండా ప్రశాంతంగావున్న సముద్రం, సూర్యోదయం కనిపిస్తుంది. సిటీగా మారిపోతున్న యీ విశాఖపట్నంలో ఇంతకంటే ఏం కావాలి?' అని మనస్సులో అనుకొన్నాడు. ఇంతలో డాబాముందున్న మొక్కలమీద ఆయన కళ్ళు పడినయ్. మెల్లిగా కుర్చీలోంచి లేచి ఒక్కొక్క మొక్కనే చూస్తూ మెల్లిగా తిరుగుతున్నాడు.

ఇంతలో దుర్గయ్యగారు లోపలినుంచి వచ్చాడు. వస్తూనే "నమస్కారం కోదండ రామయ్యగారూ! ఎంత సేపయింది వచ్చి?" అన్నాడు. దుర్గయ్య ఎర్రగా, బొద్దుగా పొట్టిగా బట్టతలతో పదిమందిలో వున్నా ఓ ప్రత్యేకమైనమనిషిగా కనబడేటట్టుంటాడు.

కోదండరామయ్య పూలమొక్కల పరీక్ష మానేసి వరండాలోకొచ్చాడు. కుర్చీలో కూర్చున్నాడు. "చక్కగా ఇంటిముందు ఓ చిన్నతోట పెంచుతున్నారే. బాగుందండి. ఎదురుగా సముద్రం, పట్నంలో వున్న గోల అదీ ఉండదు. ప్రశాంతంగా ఉంటుంది" అన్నాడాయన.

"ఏదోనండి, చవకగా వచ్చిందని స్థలం కొని ఇల్లు కట్టాను. అదీకాక అబ్బాయి, అమ్మాయి యూనివర్శిటీలోనే చదువుతు న్నారు కదండీ. వాళ్ళకూ దగ్గరగా వుంటుంది" అన్నాడు దుర్గయ్య కుర్చీలో కూర్చుంటూ.

"అంతేనండీ. పట్టణంలో మధ్యనఇల్లుంటే మనకు ఒరిగిపోయిందేముంది?" అన్నాడు కోదండరామయ్య. రెండు నిముషాలు వూరు కొని ఇక అసలు వ్యవహారంలోకి దిగాడు. "మరి అయితే సంగతి..."

"రాత్రి కూర్చుని మీ జాతకం, మీ ఆవిడ జాతకం జతచేసి పరీక్షచేసి, ఆ ఇళ్ళ పరిస రాలు పోల్చి జాగ్రత్తగా పరీక్షచేశాను. అంతా పూర్తయేసరికి రాత్రి రెండు గంట లయిందనుకోండి. ఆఖరికి వెంకయ్యనాయుడు గారి యిల్లు మీకు అచ్చొస్తుందని తేల్చు కొన్నానండి." అన్నాడు దుర్గయ్య.

"అది కొంచెం ఓల్డుమోడలేమో అనిపి స్తుందండీ?"

"ఓల్డుమోడలేమిటండీ? మనం కొను క్కుని కొన్ని మార్పులు చేసుకొంటే అదే న్యూమోడల్ అయిపోతుంది. అసలు ఇక్కడ మనపాయింటు అది కాదు కదండీ. కొత్తగా మీవాడిచేత ప్రాక్టీసు పెట్టిస్తున్నారాయె. ఇల్లు కలిసివస్తే ఇక అతడిజీవితానికి ఢోకా లేదండీ. ఒకసారి అతడిజాతకంకూడ తీసుకురాక పోయ్యారా? చూసేవాడినిగా?"

"అరెరె. మర్చిపోయ్యానండీ. పర్లే పోనీయండి. ఇప్పుడు మీరోకసారి రారాదూ. మా ఇంట్లో వాడిజాతకం చూద్దురుగాని. అట్లాగే వెంకయ్యనాయుడుగారిల్లు ఇంకో సారి చూసిరావచ్చు."

ఇంతలో దుర్గయ్య ఆరేళ్ళకూతురు రెండు గ్లాసులతో కాఫీ తెచ్చింది. దుర్గయ్య ఓ గ్లాసు కోదండరామయ్యగారి కిస్తూ "కాఫీ తీసుకోండి" అన్నాడు.

"అరెరె. ఇప్పుడే తాగివస్తున్నానండీ."

"ఫరవాలేదు తీసుకోండి. కాఫీ ఎన్ని సార్లు తాగితేనేమిటి?"

కాఫీ తాగినతరువాత కోదండరామయ్య

"ఒకసారి వెళ్ళివద్దాం లేవండి దుర్గయ్య గారూ!" అన్నాడు.

"ఇప్పుడు వెళ్ళదామంటారా?... సరే పదండి. ఇదుగో ఇంట్లోకెళ్ళి చొక్కా వేసుకొస్తాను" అని ఇంట్లోకి వెళ్ళాడు దుర్గయ్య. "ఏమే ఎక్కడున్నావ్?" అని భార్యను కేకేశాడు.

వంటయింట్లోంచి ఆయనభార్య సీతాదేవి వచ్చింది. ఆవిడకు దాదాపు నలభై ఏళ్లుంటయ్. మొగుడికంటె కొంచెం పొడుగుంటుంది. ఆయనలాగే ఎర్రగా ఉంటుంది. కాకపోతే సన్నగా ఉంటుంది. "ఏమిటండీ?" అంటూ వచ్చింది.

దుర్గయ్య కొంచెం గొంతు తగ్గించి "కోదండరామయ్యగారు ఊళ్ళోకి రమ్మంటున్నారు. ఎటూ వెడుతున్నానుకదా, ఇంట్లోకిఏమన్నా కావాలా?"అనిఅడిగాడు.

"ఏమున్నయ్? ఖాళీఅయిపోయినయ్... ఓ అరవీశె పంచదార, ఓ శేరు గోధుమలు పట్టుకురండి."

"సరే. సంచి ఇటు తే."

"అన్నట్టు మరిచిపోయ్యాను. అమ్మాయి ఏదో పుస్తకం కొనుక్కోవాలి అయిదు రూపాయ లిమ్మంది కదుటండీ."

"అవునేవ్. ఇప్పుడెట్లా మరి? నాదగ్గర రెండో మూడో వున్నాయ్. ఇక బ్యాంకు కెళ్ళాలి.. అయినా ఎందుకు? ఇప్పుడే కోదండరామయ్య అయిదోపదో ఇస్తాడులే. వచ్చి ఇస్తాను. సరేనా?"

"అట్లాగేలెండి."

సంచీ తీసుకొని కోదండరామయ్యతో బయలుదేరాడు దుర్గయ్య. ఇద్దరూ యూనివర్సిటీదగ్గరకొచ్చి రెడీగావున్న పదో నెంబరు బస్సు ఎక్కారు. కోదండరామయ్య రెండుటిక్కట్లు కలెక్టరాఫీసుదగ్గరికి తీసుకొన్నాడు. తనకేమీ సంబంధం లేదన్నట్టు దుర్గయ్య కూర్చున్నాడు.

కోదండరామయ్య టికెట్లు తీసుకొన్న తరువాత, "వెధవది, ఇంట్లోంచిబయలుదేరితే, ఏదోవొకటి తేవలిసివుంటుందండీ" అన్నాడు దుర్గయ్య.

"సంసారం కదుటండీ. అంతే."

"ఇదుగో ఇప్పుడు ఓ వీశె పంచదార, రెండుశేర్లు గోధుమలు తెమ్మని చెప్పారు. ఏంచేస్తాం? తప్పుతుందా?"

"దానికేముందిలెండి. మాకొట్లో తీసుకోవచ్చు. వెళ్ళగానే నౌకరాడిని పంపించి తెప్పిస్తాను. మీ క్కేశమ ఎందుకు?"

"శ్రమేముంది లెండి. ఎటూ నేను బజారుదాకా పోవాలి. తీసికెళ్ళిపోతే సరిపోతుంది. దానికోసరం మీవాడు పళ్లి తేవటం ఎందుకు.

"అంతేలెండి. ఇప్పుడు మా ఇంటికి వెళ్లి మావాడి జాతకంచూసి, ఆ తరువాతి నాయుడుగారిఇల్లు మీరింకోమారు చూద్దురుగాని. ఆతరువాత ఇద్దరం మాకొట్టుకెడదాం. అక్కడ మీ సామానులు తీసుకొందురుగాని."

"పోనీయండి అట్లాగే చేద్దాం."

బస్సు బయలుదేరింది.

దుర్గయ్యగారంటే, వ్యాపారస్తులలోనూ, డాక్టర్లలోనూ, ప్లీడర్లలోనూ ఇంకా చెప్పాలంటే మధ్యతరగతిలో పైతరగతివాళ్ళలో ఈయన మంచి సాముద్రికుడని పేరుంది. ఈయన భవిష్యత్తును, వ్యవహారాలలో లాభనష్టాలు, కష్టసుఖాలను ఖచ్చితంగా చెప్పగలడని నమ్మకంవున్నది...

ఇద్దరూ కలెక్టరు ఆఫీసుదగ్గర బస్సుదిగి కోదండరామయ్య ఇంటికి బయలుదేరారు. కోదండరామయ్య పెద్దబజారులో రెండుమూడురకాల వ్యాపారాలు చేస్తున్నాడు. బాగా గడించాడని పలుగురూ అనుకొంటారు. కొడుకు ఎం. బి. బి. ఎస్. ప్యాసయ్యాడు. ఇప్పుడు స్వంతంగా ప్రాక్టీసు చేయించాలని ఆయన ఆశయం. అందుకని ఒక కొత్తఇల్లు కొనుక్కొని భారీఎత్తున డిస్పెన్సరీ ఏర్పాటుచేయిస్తే కొడుకు పైకొస్తాడని ఆయన నమ్మకం. అందుచేత దుర్గయ్యను సంప్రదించి కలిసొచ్చే ఇల్లొకటి కొనుక్కోవాలని సంకల్పం. రెండు మూడు ఇళ్ళు చూశాడు. వాటిల్లో తమకు కలిసొచ్చే ఇల్లు ఇప్పుడు దుర్గయ్య నిర్ణయించాలి.

దుర్గయ్య కోదండరామయ్యకొడుకు జాతకం బహుజాగ్రత్తగా పరీక్షచేశాడు. ఈ జాతకలక్షణాలనుబట్టి, ఆ జాతకుడు అభివృద్ధిలోకి రావటానికి ఏయే లక్షణాలుగల ఇల్లు లాభిస్తుందో ఆయన తేల్చి చెప్పాలి. అరగంట తీక్షణంగా పరీక్షచేసిన తరువాత దుర్గయ్య "కోదండరామయ్యగారూ ఒకసారి నాయుడుగారింటికి వెళ్లి వద్దాం. ఏమంటారు?" అన్నాడు.

"అవెూ్య పదండి. అంతకంటేనా?"

కోదండరామయ్య కొందామనుకుంటున్న నాయుడుగారిల్లు "డాబాగార్డెన్సు"లో వున్నది. ఇద్దరూ అక్కడికి చేరారు. అది డాబాయిల్లు. గోడ్డుమీదికే వున్నది. నాయుడుగారు రాయలసీమ వెళ్ళిపోవాలని ప్లానువేసుకొన్నారు. అక్కడాయన కొడుకులు ఉద్యోగాలు చేస్తున్నారు. అందుకనే కొత్తగాకట్టిందే అయినా ఈడాబా అమ్మేయాలని ప్రయత్నం. దుర్గయ్య డాబా లక్షణాలను పరీక్షచేశాడు. అదో అరగంట పట్టింది.

"పదండి కోదండరామయ్యగారూ."

ఇద్దరు మళ్లీ బజారువేపు బయలుదేరారు. దారిలో దుర్గయ్య "అన్ని లక్షణాలు సరిపోయినయ్యండి. మీవాడి జాతకంలో వున్న నివాస యోగానికి ఈ ఇంటికి లక్షణాలు సరిపోయినయ్యండి. కాకపోతే మీ వాడుమీదపై నాలుగేళు వచ్చేసరికి, అంటే ఇంకో



పదేళ్లకు ఇంకో గృహం కట్టుకొంటాడని జాతకంలో కొట్టొచ్చినట్లు కనబడుతోందనుకోండి... అది వేరేసంగతి. ఇప్పటికిమటుకు ఈఇల్లే కొనుక్కోండి" అన్నాడుదుర్గయ్య.

"సరే, ఇంకేం మీరే నిర్ణయించారుగా. నాయుడుతో బేరం ఆడి యివ్వాళో రేపో సెటిల్ చేయించేస్తాను"

"అలాగే చేయండి. ఇక నేను వెడతానండి. బుచ్చిరాజు ప్లీడరుగారు ఒకసారి వచ్చి వెళ్లమని కబురుచేశారు."

"అదేమిటండీ, ఏవో సామానులు తీసుకోవాలనుకున్నారు? తీసుకోరా ఏమిటి? రండి మా కొట్టుకు వెడదాం."

"అవునండోయ్. ఆ సంగతే మర్చిపొయ్యాను. సరే పదండి" అంటూ దుర్గయ్య ఆయన వెనకాలే కొట్టుకు బయలుదేరాడు. కొట్టుకెళ్ళగానే కోదండరామయ్య వీశ పంచదార, రెండు శేర్లు గోధుమలు పొట్లం కట్టించి దుర్గయ్యకిచ్చాడు.

"మొత్తం ఎంతయిందండీ"

"డబ్బుకేమిటిలెండి. ఫరవాలేదు."

"అదిగో మీరెప్పుడూ అట్లాగే అంటుంటారు..."

"దానికేంలెండి. ఇదుగో తీసుకోండి..." అని కోదండరామయ్య పదిరూపాయల కాగితం ఇచ్చాడు. అది దుర్గయ్య జాతకాలు పరీక్షచేసి భవిష్యత్తు చెప్పినందుకు ఫీజు.

"ఇప్పుడెందుకండీ. గృహప్రవేశం అయిన తరువాత చూసుకోవచ్చుగా?" అన్నాడు దుర్గయ్య.

"ఫరవాలేదు ఉంచండి" అని కోదండరామయ్య ఒకవిధంగా ఆ నోటును బలవంతంగా దుర్గయ్యచేతిలో పెట్టాడు. ఇక తప్పనిసరి అయినట్టుగా ఆయన దాన్ని మడిచి జేబులో పెట్టుకొన్నాడు. "ఇక వెళ్లివస్తానండీ."

"మంచిదండి. రేపో ఎల్లుండో ఒకసారి రండి. ఆ బేరమేమయిందో చెబుతాను."

"అయ్యో రానుటండీ. తప్పకుండా" అంటూ దుర్గయ్య బజారునుంచి మెల్లిగా ప్లీడరు బుచ్చిరాజుగారింటికొచ్చాడు. బుచ్చిరాజుగారు పార్టీలతో ఏదో సుదీర్ఘంగా మాట్లాడుతూ ఒకసారి ఇటు చూసి "అనుకున్నప్రకారం వచ్చేశారే. అటు కూర్చోండి దుర్గయ్యగారూ. ఇంకొక పావు గంటలో వచ్చేస్తాను" అన్నాడు.

గంట పది అవుతోంది...

దుర్గయ్య అక్కడే కుర్చీలో కూర్చుని పక్కనే పడివున్న పేపరు చూడటం మొదలు పెట్టాడు.

గంట పదకొండుం బావయింది. అప్పటికి బుచ్చిరాజుగారు పార్టీలను పంపించేసి ఇటొచ్చాడు. "అయ్యో చాలా సేపయిందండీ. కూర్చోబెట్టేశాను" అన్నాడు.

"ఆఁ! దానికేముందండి. ఫరవాలేదు..."

"మావాడు ఎం. కాం. చదువుతున్నాడు తెలుసుగదూ? వాడి పెళ్లి చేద్దామనుకొంటున్నానండి. ఏదో మంచి సంబంధం ఒకటి వచ్చింది. పిల్లజాతకం పంపించారు. మావాడిజాతకం, పిల్లజాతకం మీకు చూపిద్దామని పిలిపించాను. ఒకసారి చూడండి" అని బుచ్చిరాజు లేచి వెళ్లి అలమారులోంచి రెండు జాతకాలు పట్టుకొచ్చి యిచ్చాడు. "ఇద్దరి జాతకాలు సరిపోతే చేసేద్దామని చూస్తున్నానండి. పిల్ల తండ్రి గవర్నమెంటులో డిప్యూటీ సెక్రెటీగా వుంటున్నాడు. ఈ దిక్కుమాలిన రోజుల్లో కట్నం తీసుకోవటం కూడ నేరమయిపోయింది కదుటండీ. అందుచేత కట్నంరూపేణా గాకుండా ఏదోవిధంగా ఓ పాతిక వేలు ముట్టచెబుతానంటున్నాడు. అందుచేత జాతకాలు కలిస్తే చేసెయ్యాలని అనుకొంటున్నాను."

"అట్లాగేనండి. పరీక్షచేసి చెబుతాను." అంటూ దుర్గయ్య ఇక వెళ్ళటానికి లేచాడు.

"ఎప్పుడు చెప్పటానికి వీలవుతుంది?"

"ఎప్పుడో ఎందుకండీ. సాయంత్రం చెప్పనూ? సాయంత్రం ఏడున్నర ఆ ప్రాంతాల వస్తాను వుంటారా?"

"వుంటాను, రండి."

"మంచిది వెళ్ళొస్తానండి." అని దుర్గయ్య బయలుదేరాడు. ఆయన ఇల్లు చేరేసరికి పన్నెండున్నరయింది. ఆయనభార్య సంచీ చూసి అయ్యో కూరలేవీ తేలేదేమండి?" అని అడిగింది.

"మర్చిపోయ్యానే. అయినా కూరలు బజారునుంచి తీసుకురమ్మనకపోతే దొడ్లో నాలుగు కూరమొక్కలు పెట్టుకోరాదూ? అనవసరం డబ్బుదండుగ..."

"అవును. మీకన్నీ డబ్బుదండగలుగానే కనిపిస్తయ్. కూరలు తెస్తే డబ్బుదండుగ అనుకొంటే ఎలాగండీ?"

"అవునే. అబ్బాయి అమ్మాయి ఆ అనగన్న పూర్తయేదాకా కొంచెం డబ్బు జాగ్రత్తగా వాడుకోవాలి. ఆతరువాత వాడే మనల్ని కూర్చోపెట్టి పోషిస్తాడు..."

"వాడిసంపాదనసరే, మీసంపాదన ఏమవుతుందండీ?"

"నా సంపాదనను నమ్ముకొంటే అయినట్టే. అంతా గాలివాటం."

ఆ మధ్యాహ్నం భోజనంచేసిన తరువాత దుర్గయ్య బుచ్చిరాజుగారిచ్చిన జాతకాలను ముందర పెట్టుకొని కూచున్నాడు. ఆయన భార్య సీతాదేవి వంటయింట్లో పనిముగించుకొచ్చి కూర్చుంది ఆయనకు కొంచెం దూరంగా. "ఆజాతకాలు ఎవరివండీ?"

"బుచ్చిరాజు ప్లీడరుగారు కొడుక్కు పెళ్ళిచేస్తాట్ట. ఏదోసంబంధం వచ్చింది. పిల్ల జాతకం కొడుకుజాతకం యిచ్చి చూడమన్నాడు."

"ఇద్దరి జాతకాలు సరిపోయినాయా" అని కుతూహలంతో అడిగింది సీతాదేవి.

"సరిపోయినా సరిపోకపోయినా ఇబ్బందిలేదు నన్నడిగితే. కుర్రవాడు ఎం. కాం. చదువుతున్నాడు. కాబోయే మామగారు గవర్నమెంటులో డిప్యూటీ సెక్రటరీ. ఈ పెళ్ళి అయితే చదువుకాగానే మామగారే ఎక్కడో ఒకచోట గెజిటెడ్ ఆఫీసరు ఉద్యోగం ఇప్పించేస్తాడు. ఇక వాళ్ల జీవితానికి ఢోకాలేదు. అటువంటప్పుడు ఈ జాతకాలు ఎట్లావుంటేనేమిటి?"

"ఇకమీరే జాతకాలు ఎట్లావుంటే నేమిటంటే ఇక చెప్పేదేముంది? అటువంటప్పుడు ఇక మీరు చూడటం ఎందుకు? ఎవరినమ్మకాలు వాళ్ళవి."

దుర్గయ్య జవాబివ్వకుండా జాతకపరీక్షలో నిమగ్నుడయిపోయాడు.

"ఇన్నిసార్లు చెప్పినా మన అమ్మాయి, అబ్బాయి జాతకాలు చూడరుకదా? ఒకసారి చూసి చెప్పండీ"

దుర్గయ్య తలఎత్తాడు. "ఎన్నిసార్లు చెప్పానే. ఇద్దరి జాతకాలు బ్రహ్మాండంగా వున్నాయి. ఇద్దరూ మంచివుద్యోగం సంపాయించుకొంటారు. చక్కగా పెళ్లిళ్లు చేసుకొంటారు..."

"ఇదిమీకు రోజూపాటేగా. అంతేకాని నేను అడిగానని నేనా కొంచెం చూసి చెప్పగు కదా?"

దుర్గయ్య కొంచెం నవ్వేసి తన పనిలో నిమగ్నుడయిపోయాడు.

సాయంత్రం అయిదు గంటలకు దుర్గయ్య బుచ్చిరాజుగారింటికని బయలుదేరాడు. ఇల్లు దాటి ఓ యాభైగజాలు వచ్చాడో లేదో, ఎదురుగా ఓ నలభైఏళ్ళ వయస్సున్నాయన ఈయనవంక రెండు మూడు సారులు ఎగాదిగా చూసి "ఏమండి! దుర్గయ్యగారంటే మీరేనా?" అని అడిగాడు.

"అవునండీ నేనే."

"నా పేరు సత్యనారాయణండీ. కలక్టరాఫీసులో పనిచేస్తున్నాను. మీతో కొంచెం అర్జంటు పనివుండి వచ్చాను."

"ఓహో! అట్లాగా! చెప్పండి ఫరవాలేదు."

"అబ్బే ఇక్కడ కాదు. ఎటన్నా వెళ్లి ఒంటరిగా కూర్చుందాం."

"ఓ దానికేం? పదండి" అని దుర్గయ్య ఆయన్ని తన ఇంటికి తీసుకొచ్చి డాబా మీదికి తీసుకెళ్లాడు. "ఇక చెప్పండి. ఏమిటో మీ పని"

"నా యిల్లు అమ్మేద్దామనుకొంటున్నానండీ. మీకు చాలామంది తెలుసు. మీతో సంప్రదిస్తే పని జరుగుతుందని విన్నాను..."

"మీ ఇల్లెక్కడండీ? ఎంత ధర వస్తుందనుకొంటున్నారు?"

"మహారాణీపేటలోనండీ. ఇరవై వేలు అయినా వస్తుందనుకొంటున్నారు."

"సరే ఒకసారి వెళ్లి చూద్దామా ఏమిటి?"

"ఇప్పుడే పదండి" అని లేచాడు సత్యనారాయణ.

"చూడండి. సత్యనారాయణగారూ! ఆహార వ్యవహారాలలో మొహమాటం పనికిరాదంటారు. మీ ఇల్లు యిరవై వేలకయినా పాతిక వేలకమ్ముడుపోయినా నాకు నూటికి రూపాయి కమిషన ఇవ్వాలి. నా సాధ్యమయినంతవరకూ ఎక్కువ ధరకే అమ్ముడుపోయేటట్టు ప్రయత్నిస్తాను. ఏమంటారు? అంత్యనిష్ఠూరంకంటె ఆది నిష్ఠూరం మంచిది కదుటండీ. అందుచేత ముందుగానే చెప్పాను" అన్నాడు దుర్గయ్య.

మంచిధరవచ్చి అనుకున్న పని సవ్యంగా జరిగిపోవాలె గాని మీ కమిషన్ పువ్వుల్లో పెట్టి యివ్వనుటండీ. సరే పదండి ఒకసారి ఇల్లు చూద్దురుగాని."

సత్యనారాయణ కుర్చీమీద ఇద్దరూ మహారాణీపేట చేరారు. ఆయన ఇంటికి చేరగానే దుర్గయ్య ముందు తన లాల్చీ జేబులోంచి 'టేపు' తీసి ఇంటి,పొడుగు వెడల్పు, స్థలం పొడుగు వెడల్పు కొల్చుకొన్నాడు. ఆ తరువాత ఇంట్లో ఎన్ని గదులున్నదీ, ఏయే సౌకర్యాలున్నదీ ఒకచిన్న నోటుపుస్తకంలో రాసుకొన్నాడు. "ఇల్లు దివ్యంగా వున్నదండీ. ఇరవై వేలు రాకపోవట మేమిటి?" అన్నాడు.

"ఏదో మీరు శ్రమతీసుకొని తప్పకుండా ఈ సహాయం చెయ్యాలి. ఈ యిల్లు అమ్మ

ఉపాధ్యాయుడు - ఒరేయ్ భగవన్నారాయణా, మనం నోటితో గాలి ఎందుకు పీల్చమో చెప్పరా!

భగవన్నారాయణ.... నోటితో పీల్చితే చాలాగాలి లోపలికి పోయి ఊపిరితిత్తులు ప్రేలి ఛస్తామండి.

హరి (పలాసా హైస్కూల్)

ఉదర పోషణార్థం

ఇద్దరు కూతుళ్ళ పెళ్ళిళ్లు చేయాలని సంకల్పం. ధర వస్తుందంటారా?"

"తప్పకుండా వస్తుంది. మీకెందుకు? మీ ప్రయత్నాలమీద మీరుఉండండి. అనుకొన్న ధరకి ఇల్లు అమ్మే బాధ్యత నాది. ఆఁ! అన్నట్టు ఈ యింటికి సంబంధించిన డాక్యుమెంట్సు అవీ ఒకసారి చూపించండి."

సత్యనారాయణ లోపలికెళ్ళి ఆ కాగితాలు పట్టుకొచ్చాడు. దుర్గయ్య అవన్నీ ఒకసారి తిరగేశాడు. ఆ తరువాత వాటిని తిరిగి ఇచ్చేస్తూ "ఇక మీరు నిశ్చింతగా వుండండీ. మీ ఏర్పాటుల్లో మీరుంటుండండి. ఇంకో వారంరోజుల్లో మీ ఇల్లు అమ్మేయొచ్చు" అని ఇక లేచాడు.

"అట్లాగేనండీ. మీ మాటమీద నమ్మకంతో ఇంకో పదిహేను రోజుల్లో ముహూర్తం ఒకటి వుంది. దానికే పెళ్ళి జరిగేటట్టు నిశ్చయించి వియ్యాంకులకు వుత్తరాలు రాసేస్తాను. సరేనా ?"

"ఖచ్చితంగా రాయండి. ఇక వెళ్ళొస్తానండీ. శెలవు." అని దుర్గయ్యగారు బయలుదేరబోతూ ఏదో గుర్తొచ్చి వెనక్కి తిరిగి "సత్యనారాయణగారూ, మీరువున్నా లేకపోయినా ఈ ఇల్లు చూసుకోవటానికి ఎవరినన్నా తీసుకొచ్చి చూపించవచ్చుగా?"

"అయ్యో, మీకు అభ్యంతరమేముంటుందండీ?"

దుర్గయ్య బుచ్చిరాజుగారింటికని బయలుదేరాడు. బుచ్చిరాజుగారు ఇంట్లో లేరు. 'సరే ఇదీ ఒకందుకు మంచిదే. ఆ సత్యనారాయణ వ్యవహారం చూసుకోవచ్చు' అని మనస్సులో అనుకొంటూ తాను వచ్చి వెళ్ళానని చెప్పమని చెప్పి బయలుదేరాడు. మెల్లిగా అట్లాగే ఏదో ఆలోచిస్తూ నడుస్తూ ఒక ఫ్యాన్సీ షాపులో దూరి "నమస్కారమండీ లక్ష్మీనరసయ్యగారూ?" అన్నాడు.

ఏదో బేరం చూస్తూన్న లక్ష్మీనరసయ్య ఇటు తిరిగి చూసి "ఓహో ఇటొచ్చారేమిటండోయ్ దుర్గయ్యగారూ! కూర్చోండి" అని బేరంసంగతి చూసి ఆ తరువాత మళ్ళీ ఇటు తిరిగాడు లక్ష్మీనరసయ్య. "ఏమిటండీ విశేషాలు?"

"ఏముందండీ? ఏదో పనుండి బజారొచ్చాను. ఊరికే చూసిపోదామని ఇటొచ్చాను."

"ఓహో ! ఏమిటి సంగతులు?"

"సంగతుల కేమున్నయ్? ఆ మధ్య మీరు

కొంటున్నారు కదూ? ఆసంగతే చెబుదామని వచ్చాను. మహారాణీపేటలో డాబా ఒకటి అమ్మకానికొచ్చింది లెండి. మీకు ఏమయినా వీలుంటుందేమోనని అడగటానికొచ్చాను."

"ఓహో. మహారాణీపేటలోనా? ఏ మాత్రం చెబుతున్నారేమిటి?"

"ఇరవై వేలు చెబుతున్నాడండీ. సత్యనారాయణ అని ఏదో గవర్నమెంటు ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నాడుట..."

"సరేలెండి. రేపొద్దున ఒకసారి ఇల్లు చూద్దాము. మీకు వీలవుతుందా?"

"ఎందుకు వీలుకాదండీ? రేపు పదింటికి మీ షాపు దగ్గిర కొస్తాను. సరేనా?"

"అట్లాగేనండి."

మరునాడు పదిన్నరకు దుర్గయ్య లక్ష్మీనరసయ్య దుకాణం దగ్గిరకొచ్చాడు. ఆయన ఈయనకోసరమే ఎదురు చూస్తున్నాడు. ఇద్దరు కలిసి మహారాణీపేట కొచ్చారు. సత్యనారాయణ ఆఫీసుకు బయలుదేరే సమయానికి ఇద్దరు ఎదురొచ్చారు.

"రండి. రండి" అంటూ ఇద్దరిని లోపలికి తీసుకెళ్ళాడు.

"ఈయన లక్ష్మీనరసయ్యగారని, ఈ వూళ్లో వ్యాపారస్థుడు. మీ ఇల్లు ఒకసారి చూసిపోదామని వచ్చారు" అన్నాడు దుర్గయ్య.

సత్యనారాయణ ఇల్లు అంతా చూపించాడు. "ఎంత చెబుతున్నారండీ?" అని లక్ష్మీనరసయ్య అడిగాడు.

"ఇరవై వేలండీ" అని జవాబిచ్చాడు సత్యనారాయణ.

ఇల్లంతా చూడటం పూర్తయిన తరువాత దుర్గయ్య లక్ష్మీనరసయ్య మళ్లా బజారుకు బయలుదేరారు. ఇద్దరు షాపుకు చేరిన తరువాత లక్ష్మీనరసయ్య "ఇల్లు బాగుందండీ. అదీకాక మంచి 'లొకాలిటీ'లో ఉంది. కాని ధర కొంచెం ఎక్కువే" అన్నాడు.

"మంచి లొకాలిటీలో ఉందికనుకనే ధర ఎక్కువండీ."

అయిదునిముషాలు ఎవరూ మాట్లాడలేదు. తరువాత లక్ష్మీనరసయ్య ధర ఏమయినా తగ్గితే కొనవచ్చండీ" అన్నాడు.

"ఆయన వ్యవహారం చూస్తే ధర తగ్గించే సూచనలేమీ కనబడటం లేదండీ."

"దానికేముందిలెండి. మొదట్లో అందరూ అట్లాగే అంటారు. ఏమయినా మీరు ప్రయత్నిస్తే సరి. చూడండి. ఇరవై వేలకు ఎంతతగ్గినా, ఆ తగ్గించిన ధరలో నాలుగో వంతు మీకిస్తాను. ప్రయత్నించి చూడండి."

అప్పటికి ఉదయం పదకొండున్నర దాటింది. దుర్గయ్య బయలుదేరాడు. బుచ్చిరాజుగారింట్లో కనుక్కుంటే ఆయన కోర్టు కెళ్లారని తెలిసింది. 'ఈయన్ను చూడటం పడలేదే. ఆ జాతకాలు సరిపోయినయ్యని చెబితే ఆపాటిక ఇస్తాడు. దాంతో ఇంట్లో సామానులు తేవచ్చు. లేకపోతే బ్యాంకులోంచి తీయాల్సొస్తుంది' అని అనుకొంటూ బయలుదేరాడు.

మధ్యాహ్నం దుర్గయ్య నిద్రపోతుంటే సీతాదేవి వచ్చి లేపింది. "ఏమండోయ్ లేవండీ. ఎవరో ఇద్దరు మీకోసరం వచ్చారు." అన్నది.

దుర్గయ్య లేచి దొడ్లోకివెళ్లి మొహం కడుక్కొని వరండాలోకొచ్చాడు. ఎవరో ఇద్దరు — ఒక ముసలాయనా, ఓ పాతికేళ్ళ యువకుడు-కుర్చీల్లో కూర్చొని ఉన్నారు. దుర్గయ్యను చూడగానే ఇద్దరూ లేచారు.

"కూర్చోండి. కూర్చోండి. ఫరవాలేదు. మీరు..." ఎవరన్నట్టు వారివంక చూశాడు దుర్గయ్య.

దుర్గయ్యకు యువకుడు సమాధానమిచ్చాడు. "నేను బుచ్చిరాజుగారబ్బాయినండి. ఎం. కాం. చదువుతున్నాను. ఈయన మా మేనమామ. హైస్కూల్లో టీచరు. మీతో ప్రత్యేకంగా మాట్లాడాలని వచ్చాము."

"ఓహో. అట్లాగా. సరే పైకివెడదాం రండి" అని ఇద్దరిని డాబా పైకి తీసికెళ్లి తనగదిలో కూర్చోపెట్టాడు. ఆయనకు ప్రత్యేకంగా డాబామీద ఒకగదివుంది. అందులో ఒక టేబులూ, నాలుగుకుర్చీలూ ఓఅలమారనిండా ఏవోవో పుస్తకాలూ – బహుశా జ్యోతిశ్శాస్త్రానికి సంబంధించినవి-వున్నయ్. గది శుభ్రంగావుంది.

"కూర్చోండి" అని ఇద్దరికి చెరొకకుర్చీ చూపించి తానొక కుర్చీలో కూర్చుని "ఏమిటండీ విశేషం?" అని ప్రశ్నించాడు.

"నువ్వే చెప్పమన్న"ట్టుగా యువకుడు మేనమామవైపు చూశాడు..

బిచ్చగాడు—ధర్మం చెయ్యండి బాబూ!

గృహయజమాని- దుక్కలాగున్నావు. పని చేసుకోలేవూ? కుంటివాడికి అయినా గుడ్డివాడికి అయినా ధర్మం చేస్తే పుణ్యం కాని నీ వంటి వాడికా? ఛో. ఛో.

బిచ్చగాడు—మీరిచ్చే పిడికెడు బియ్యానికి ఏమి పోగొట్టుకోమంటారు బాబూ?

ఆర్. వి. హరనాధ్ (వాల్తేరు)

ముసలాయన మొదలుపెట్టాడు. "బుచ్చిరాజు మా మేనత్త కొడుకండీ. మొదటినుంచీ మా యిద్దరి కుటుంబాలూ కలిసిమెలిసే వుండేవి. అందుచేతే మా అమ్మాయిని మొదటినుంచీ వీడికే ఇద్దామని వాళ్ళూ మేమూ కూడ అనుకొంటుండే వాళ్ళం. దాంతో అందరూ అదేమాట అనుకొన్నారు. ఎటుతిరిగి ఈ నాలుగేళ్ళనుంచీ ఆయన ప్రాక్టీసు బాగాపెరిగింది. అంతస్తూ పెరిగింది. దాంతో వీడూ బాగా చదువుకొంటూ ఎం. కాం. దాకా వచ్చాడు. ఇప్పుడు బుచ్చిరాజుకు నేనన్నా మా అమ్మాయన్నా అంత ఇష్టంలేదు. నేనే రెండు మూడుసార్లు పెళ్ళిసంగతి కదిలిస్తే దాటేస్తూ వచ్చాడు. మొన్న నొకసారి గట్టిగా అడిగితే మా సంబంధం ఒకటేనా ప్రపంచంలో ఉన్నది? కావాలంటే ఇంకో సంబంధం చూసుకో ' అని చెప్పాడు. మొదటినుంచీ మేనరికమని అందరికీ తెలుసు. అటువంటప్పుడు పైవాళ్ళు ఎవరొస్తారు చెప్పండి. ఒక వేళ ప్రయత్నించినా పిల్లలో ఏదో లోపం వుందంటారు. అసలు సంగతి అది కాదు. వీడు అదీ మొదటినుంచీ ఎంతో 'ఇది'గా ఉన్నారు. ఆ సంగతి అందరికీ తెలుసు. వీడికి ఇంకో సంబంధం చూశారనీ, ఆ అమ్మాయి జాతకంకూడా మీకు ఇచ్చారని మా అమ్మాయికి తెలిసి నాదగ్గిరకొచ్చి చెప్పి కంట తడిపెట్టింది. వీడు సరే సరి ఇవ్వాళ నన్ను మీదగ్గిరికి తీసుకొచ్చాడు."

"అది సరే, ఇప్పుడు నన్నేం చేయమంటారు?" అని అడిగాడు దుర్గయ్య..

"ఏం చేయమంటానండి. ఇద్దరి జీవితాలు అధోగతి కాకుండా రక్షించమంటాను. బుచ్చిరాజుకు జాతకాలంటే, పిచ్చినమ్మకం. అందులో ఆయనకు మీ మాట అంటే గురి. అంత పెద్ద ప్లీడరుకు ఈ జాతకాలంటే ఎందుకింత గురివుందా అని అందరికీ ఆశ్చర్యం వేస్తుంది. ఆ సంగతి మీకు తెలియనిది కాదనుకోండి... ఇప్పుడు ఆ సంబంధం పిల్ల జాతకం వీడి జాతకానికి పొత్తు కుదరలేదని ఆ సంబంధం తప్పిపోయేటట్టు చేసి ఎలాగయినా మా పిల్లకూ వీడికి..."

"రామరామ! నమ్మినవాళ్ళకు అన్యాయం చేయమంటారుటండీ?"

"మీరు అట్లాగంటే భావ్యం కాదు. మిమ్మల్ని ప్రాధేయపడుతున్నాను. ఇందులో ఎవరికీ అన్యాయం కాదు. ఆ డిప్యూటీ సెక్రెటరీగారు తల్చుకొంటే ఇంతకంటే మంచిసంబంధం తెచ్చుకోగలరు. ఇక మా అమ్మాయి, వీడు మేనత్త మేనమామ బిడ్డలు. మొదటినుంచీ ఎంత అన్యోన్యంగా వుంటున్నారు. ఇటు వీళ్ళు సుఖపడతారు. వీడు ఎటూ ఎం. కాం. ప్యాసవుతాడు గనక మంచి ఉద్యోగం రిక

కుంచెవసే లేకుండానే వస్తుంది. మీరు ఈ సహాయం చేయక తప్పదు. మీ ఋణం ఉంచుకోను."

దుర్గయ్య ఓ పదినిముషాలుసేపు ఆలోచించాడు. "ఏమిటో నా మనస్సు ఒప్పుకోవటం లేదండీ" అన్నాడు.

"అబ్బెబ్బె మీరట్లా అనరాదు. అన్నీ బాగా ఆలోచించి చూడండి. ఇందులో మీరు ఎవరికీ అపకారం చేయటంలేదు. అందరికీ వుపకారమే చేస్తున్నారు. విడిపోవటానికి సిద్ధంగావున్న రెండు కుటుంబాలను కలుపుతున్నారు. అన్యోన్యంగా వుంటున్న ఇద్దరి జీవితాలను శాశ్వతంగా ముడివేసి వాళ్ళకు ఎంతో ఉపకారం చేస్తున్నారు. ఇక బుచ్చిరాజును కొంచెం మోసంచేస్తున్నారు. అదయినా అతనికి ఈ మధ్య డబ్బురాబడి కొంచెం ఎక్కువై కళ్ళు కు దృష్టి కొంచెం వక్రించింది. మనం అనుకున్నట్లు జరిగితే డబ్బుకంటే ఆత్మీయత ఎంత విలువైందో తెలుసుకొంటాడు."

దుర్గయ్య ఓ పావుగంట సుదీర్ఘంగా ఆలోచించాడు. తరువాత "సరే కానివ్వండి. ఒకసారి మీరిలా రండి" అని ముసలాయన్ను పక్కకు తీసుకెళ్ళాడు. తీసుకెళ్ళి ఏవో ఓ పది నిముషాలు మాట్లాడాడు. ఆఖరికి ముసలాయన జేబులోంచి అయిదు పదులుతీసి మెల్లిగాదుర్గయ్యకు అందించాడు. దుర్గయ్య అందుకొని జేబులో పెట్టుకున్నాడు. మళ్లా ఇద్దరూ తిరిగొచ్చారు. దుర్గయ్య "సరే. నా చేతనయినంత వరకు ప్రయత్నిస్తాను" అన్నాడు.

"మీరు ఆమాత్రం మాట ఇస్తే చాలు. మాకు ధైర్యంగా వుంటుంది. ఇక వెళ్లివస్తామండీ"

"ఆఁ! అన్నట్టు రేపో ఎల్లుండో మీరు బుచ్చిరాజుగారి దగ్గరికెళ్ళి మీ అమ్మాయిని ఇవ్వాలనుకొంటున్నట్టు, కట్నం శక్తి వంచనలేకుండా ఇవ్వదల్చుకొన్నట్టూ చెప్పండి. మీ అమ్మాయి జాతకం వుంది కదూ? ఆయన అడిగితే అదీ ఇవ్వండి..."

"అట్లాగేనండి. శెలవు."

"వెళ్ళొస్తానండి. చాలా థ్యాంక్సు" అని యువకుడు అన్నాడు.

"పది నిముషాలు ఉండరాదూ? కాఫీ తాగి పోవచ్చు" అన్నాడు దుర్గయ్య.

"అబ్బే ఎందుకండీ! దారిలో ఎక్కడైనా తాగేస్తాం, ఫరవాలేదు" అని ఇద్దరు బయలుదేరారు.

వాళ్ళు వెళ్ళినతరువాత దుర్గయ్య జేబులో నోట్లను తడిమిచూసుకొంటూ "మనకదృష్టం ఎప్పుడూ రెండువేపులా పదునే" అని మనస్సులో అనుకొంటూ కిందికొచ్చాడు. తరువాత అరగంటలో తయారయిపోయి బుచ్చిరాజుగారి దగ్గరికి బయలుదేరాడు. దారిలో ఆయనకు ఇంకో అయిడియా

ఉదర పోషణార్థం

ఏదో తట్టింది. కలక్టరు ఆఫీసు దగ్గిర బస్సు దిగి ఒక ఇంటి దగ్గరకొచ్చి "వెంకట్రావు గారూ?" అని కేకేశాడు.

వెంకట్రావు బయటికొచ్చాడు.

"ఇప్పుడే ఇంటికొచ్చారా? ఏమిటి?"

"లేదండీ. చాలాసేపయింది వచ్చి. పేపరు చూస్తూ కూర్చున్నాను. ఏమిటి సంగతులు."

"ఏం లేదండి. మాబంధు వొకాయన ఇల్లు కొనుక్కుందా మనుకొంటున్నాడు. దగ్గిరలోనే కలక్టరాఫీసులో సత్యనారాయణ గారని, ఆయనిల్లు అమ్మకానికొచ్చిందట. ఒకసారి చూసివద్దాం వస్తారేమోనని పిల్చాను."

"ఆయన ఈపాటికింటికొచ్చివుంటాడా?"


"ఎవరు? సత్యనారాయణగారా? రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగంచేసేవాళ్ళు ఐదున్నరకు యింటికి రావడం ఎక్కడయినా ఉందా? ఆయన రాకపోయినా మనం చూడొచ్చు పదండి."

ఇద్దరూ సత్యనారాయణయింటికొచ్చారు. ఆయన ఇంకా ఇంటికి రాలేదు. దుర్గయ్య చొరవగా లోపలికెళ్ళి ఇంటావిడతో "నన్ను దుర్గయ్య అంటారండి. ఒకసారి ఇల్లు చూడాలని..." అన్నాడు.

ఆవిడ అర్థంచేసుకొన్నది. "అట్లాగేనండి. చూసుకోండి" అన్నది.

ఇద్దరూ ఇంటిచుట్టూ ఒకసారి తిరిగి బయటికొచ్చారు. దారిలో దుర్గయ్య ఇల్లు ఎట్లా ఉందండీ. ఇరవై చెబుతున్నాట్ట" అన్నాడు.

"ఇంటికేమండీ. బ్రహ్మాండంగా ఉంది. ఇరవై కాకపోయినా ఒకటో రెండో



చిత్రకారుడు : ఎగ్గోని శ్యామసుందర్ (గుత్తి)

తక్కువకిస్తాడేమో చూడండి" అన్నాడు వెంకట్రావు.

వెంకట్రావును ఇంటి దగ్గర దింపి దుర్గయ్య బుచ్చిరాజుగారింటికి బయలుదేరాడు. బుచ్చిరాజు కోర్టునించి వచ్చి కాఫీ అదీ పూర్తచేసుకొని ఆఫీసు గదిలో కూర్చుని తీరికగా పేపరు చదువుకుంటున్నారు. ఆయన దుర్గయ్యను చూడగానే పేపరు మడిచి టేబుల్ మీద పారేసి "రండి. దుర్గయ్యగారు. అసలు కన్పించటమే మానేశారు" అని ఆహ్వానించాడు.

దుర్గయ్య కుర్చీలో కూర్చుంటూ "మొన్నటి సరం రెండుసార్లు వచ్చానండి. మీరు లేరు." అన్నాడు.

"ఓహో! మరి మనవిషయం ఏమయింది."

"అదేనండి. ఆ సంగతి చెప్పటానికే వచ్చాను." అని దుర్గయ్య, జేబులోంచి రెండు జాతకాలూ తీశాడు.

"జాతకాలు అతికినయ్యంటారా?"

"అదే చెబుతుంటినికదండీ...నా ఉద్దేశ్యంప్రకారం" రవి కాంచనిచో కవి గాంచున్,' అని పెద్దలన్నారుగాని అసలు 'కవి కాంచనిదియు జోస్యుడుగాంచున్'అనికూడ అని వుండాల్సింది, ఏమంటారు?"

"బాగా చెప్పారు. నా నమ్మకమూ అదే సుమండి"

"అటువంటప్పుడు" తెలిసింది చెసు, అప్రీతికరమయినా సరే స్పష్టంగా చెప్పాలనే నామతం...అది మంచిదేనంటారా?"

"మంచిదేనండి. చెప్పండి"కొంచెం అనుమానంతో అన్నాడు బుచ్చిరాజు.

"చూడండీ, ఈ అమ్మాయిజాతకం అబ్బాయికి అతకలేదు. ఈ జాతకు లిద్దరూ కలిస్తే జీవితం ఇద్దరికి సుఖంగా వుండదేమో అనిపిస్తుంది. అదీకాక ఆ అమ్మాయి జాతకం బట్టిచూస్తే ఆమె జీవితంలో అంత వున్నత స్థానానికి పోయేటట్టు ఏమీ కనిపించటం లేదు...పోనీ ఎలాగో సర్దుకుపోదాం, నిజంగా అదృష్టమేవుంటే ఇవన్నీ అడ్డం వస్తాయా అనుకొంటే, ఆ తరువాత మీ ఇష్టం. ఏదో ఇంతో అంతో తెలుసును కనక, మీకు నామీదఉన్న నమ్మకాన్నిబట్టి, చెప్పాను. తరువాత మీ ఇష్టం"

బుచ్చిరాజు ఆలోచనలో పడ్డాడు...

పది నిముషాలయినతరువాత దుర్గయ్య "ఇంకోగమ్మత్తుందండోయ్. మీవాడి జాతకంలో ఇదివరకేరక్త సంబంధంఉన్న స్త్రీని-అంటే చుట్టాలమ్మాయిని-పెళ్ళాడే యోగంఉన్నట్టు అనిపిస్తోంది. అదీకాక పెళ్ళయినతరువాత స్త్రీజాతకంలో దుష్టశక్తులు అడ్డుపడకపోతే మీ వాడి జాతకం చాలాగొప్పది. ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లే సూచనలు కొట్టొచ్చినట్టు కనబడు

(54వ పేజీ చూడండి)



విమల ప్రేమిస్తుంది. సేవలు చేస్తుంది. శేఖరంతో చేయి కలిపి ఒంటరితనం వదలి జంటతనం కాంక్షిస్తుంది. శేఖరం ఆమెను పెళ్లాడాలని అక్క కాంతంతో ఆమె ఊసు ఎత్తుతాడు. అంత ప్రేమించిన విమల......

శేఖరానికి ఏమి చేయడానికీ తోచటం లేదు. సినిమాకి వెళ్ళదామంటే మంచి సినిమాలేమీ లేవు. రూములోనే కాలు కాలిన పిల్లిలా పచార్లు చేస్తున్నాడు. ఇంతల్లోకి పోస్టుమాన్ ఉత్తరం యిచ్చి వెళ్ళిపోయాడు. శేఖరం అక్క కాంతం దగ్గరనుంచి వచ్చింది. వారికి విశాఖపట్టణంలో మంచి యిల్లు దొరికిందిట; వచ్చి నాలుగు రోజులపాటు వుండమని వ్రాసింది.

శేఖరానికి అతని అక్క కాంతం తప్ప కావలసినవాళ్ళెవరు లేరు. శేఖరం అంటే కాంతంకు పంచప్రాణాలు. అప్పటి నుంచి శేఖరం బెజవాడలో ఉద్యోగం చేస్తున్నాడు; నెలకి రెండువందలు యిస్తారు. కాంతం శేఖరంతో ఎప్పుడు చెప్పినా "పెళ్ళి చేసుకోమని". అప్పుడే ఎందుకు లెద్దూ, సుఖంగా బ్రతకక అని జవాబు చెప్పడం శేఖరం వంతు. శేఖరం మూడు నాలుగు నెలలకొకసారి నాలుగయిదు రోజులు శెలవు పెట్టి అక్కగారింటి దగ్గర వుండివస్తుంటాడు. కాంతం వాళ్ళకి వైజాగ్ ట్రాన్సఫరయి మూడు నెలలయింది; శేఖరం యింతవరకు ఒక్కసారి కూడ వెళ్ళలేదు. శేఖరం వెంటనే ఆఫీసుకు నాల్గు రోజులు శెలవు పెట్టి, బావగారికి వైరు యిచ్చి వైజాగ్ బయలుదేరడు. శేఖరం బావ సుందరం స్టేషనుకు వచ్చి కలుసుకున్నాడు.

శేఖరానికి కాఫీయిస్తో "ఎంతగా చిక్కిపోయావురా! అయినా గాని ఎన్నాళ్ళి హోటలు తిండి. శుభ్రంగా ఎవత్తెనో ఒకామెను మూసి మూడుముళ్ళు వేసి వహాయింటి పట్టున హాయిగా వుండే వాడివి" కాంతం ఎంతో యిదై పోయింది.

"సరేలే, చూద్దాం అంత కంగారేమొచ్చింది" తాపీగా అన్నాడు అలవాటు ప్రకారం కాఫీ త్రాగుతో.

కంగారేమిటంటావేమిట్రా, అప్పటికే నీ యీడువాళ్ళు యిద్దరూ ముగ్గురూ పిల్లల్ని కంటేను" శేఖరం పెళ్ళి చేసుకోలేదనే బాధని వ్యక్తం చేస్తో అంది.

"అప్పుడే మొదలెట్టావ్. యింకా అతను యింట్లో దిగకుండానే, అతన్ని స్నానం చేయనిచ్చి యింత అన్నం పెడుతూ చెప్పదువుగానిలే" సుందరం సంభాషణ తెగగొట్టేశాడు. శేఖరం నవ్వుకుంటూ స్నానానికి లేచా. సుందరం పుచ్చుకున్న యిల్లు చిన్నదయినా అన్ని హంగులూ వున్నాయి. క్రిందగదులు కాక మేడమీద రెండు గదులు, వెనక బాల్కనీ, దూరంగా సముద్రం కనబడుతూ వుంది. యీ మేడని అనుకొని ప్రక్కనే రెండు మేడలున్నాయి. ఆ మేడకి యీ మేడకి మధ్య రెండు గజాలు దూరం వుంటుంది.

మధ్యాహ్నం ఆఫీసుకు వెళ్ళిన సుందరం గంట తిరక్కుండా యింటికి వచ్చేశాడు. కాంతాన్ని పిలచి "చూడు కాంతం, మా పిన్ని కూతురు సుమకి పెళ్ళిట. నాల్గు రోజులైనా ముందరగా రమ్మని మా పిన్ని ఉత్తరం వ్రాసింది. యీ వుత్తరం మూడు రోజులు లేటుగా అందింది. మనం యీ వేళే బయలుదేరాలి. లేకపోతే మా పిన్ని, నా జీవితమంతా దెప్పుతుంది. త్వరగా సామాను సర్దేయ్. పిల్లల్ని ముస్తాబు చేసి, గంటలో రెడీ కావాలి." తుక్క తిరక్కుండా చెప్పేశాడు నాలుగు ముక్కల్లో.

"అంటే మరి తమ్ముడెలాగ?" కాంతం సందేహం వెళ్ళబుచ్చింది.

"దానికేంలే, అతను కూడ, యీ నాలుగు రోజులు మనతోనే వుంటాడు" అంటూ సుందరం శేఖరాన్ని పిలచాడు. శేఖరం ససేమిరా రానన్నాడు.

"అవుతే నేనూ వెళ్ళడం మానివేస్తా" తమ్ముడిని బలవంతం పెట్టే ధోరణిలో అంది కాంతం.


"ఏదో నాలు రోజులు ప్రశాంతంగా గడుపుదామని వస్తే, మళ్ళీ ఆ గందరగోళంలోకి రమ్మంటావేమిటే. మీరు వెళ్ళి వచ్చేయండి, మీరు వచ్చినదాకా నేను ఇక్కడే వుంటాను" శేఖరం అక్కకి నచ్చచెప్పాడు.

"ఏడిసినట్టే వుంది. నువ్వు రాకపోతే ఎలాగ, కాంతాన్ని పిలలనీ తప్పక తీసుకు రమ్మని మరీ మరీ వుత్తరం వ్రాస్తే" సుందరం భర్తనన్న అధికార ధోరణిలో అన్నాడు కాంతంతో.

కాంతం యింక ఏమి చెప్పడానికి వీలు లేక, శేఖరాన్ని, తను మళ్లీ తిరిగి వచ్చేవరకు ఆగమని, చెప్పింది మరీ మరీ.

సాయంత్రం జనతాకి, కాంతాన్ని సుందరాన్ని పిల్లలనీ ట్రయిను ఎక్కించి, ఇంకా ప్రొద్దుపోకపోతే బీచికేసి నడిచాడు.

సముద్రం హోరుమని వీస్తోంది. ఆహోరుని ఘోషని లెక్క చేయకుండా యువతీ యువకులు జంటలు జంటలుగా కబుర్లు చెప్పుకుంటూ పోతున్నారు. దూరంగా కూర్చున్న **కాలేజీ అమ్మాయిల గుంపు, ఎవరో లేడీ**

కుర్రాళ్లు చేసే గోల భరించలేక లేచి వెళ్లిపోయారు. ప్రపంచం అంటే ఏమిటో ఎరగని చంటి కుర్రాడిని సముద్రపొడ్డున నిలబెట్టి, కెరటాల తుంపరలకి నవ్వుతున్న చంటివాణ్ణి చూస్తో ఆనందిస్తున్నారు భార్యాభర్తలు. దూరంగా యిద్దరు ముసలివాళ్లు కూర్చుని తమ సంసారాలని గురించి మాట్లాడుకుంటున్నారు, చుట్టూ వున్న ప్రకృతిని మరచిపోయి. శేఖరం తను ఒక్కడే అప్పుడు, ఆమాటకొస్తే ఎప్పుడూ వంటరితనం అనుభవిస్తున్నట్టు ఫీలయ్యాడు. ఇక అక్కడ కూర్చోలేక పోయాడు. చీకటికూడ పడింది. లేచి యింటిముఖం పట్టాడు. దారిలో పాడుపడ్డ సత్రంలో బిచ్చగాళ్లు కాపురాలు పెట్టారు. అందులో ఒహ బిచ్చగాడు, పంటికుర్రవాడిని గుండెల మీద పడుకోబెట్టుకొని, ప్రక్కనేవున్న ఆడమనిషితో, భార్య అయివుండవచ్చు, కబుర్లు ఉషారుగా చెప్పుకుపోతున్నాడు. వాడి మొహంలో, వాడు ముష్టివాడు, డబ్బు లేదన్న బాధ లేకుండా, ఆనందంగా వుంది. శేఖరానికి వాడిని చూస్తే, "పుష్కలంగా డబ్బు లేందే పెళ్లి చేసుకోవడం, నడిసముద్రంలో నావ యీదటం" అన్న తన సిద్ధాంతాన్ని వెక్కిరిస్తున్నట్లుగా ఫీలయ్యాడు.

కడుపులో బాగ ఆకలేస్తోంది. తిన్నగా హోటల్‌కు నడిచాడు. అయ్యరు విస్తరి వేసి వడ్డించాడు. "వెంకాయ పచ్చడేమిటి" అని అడుగుతున్నా వినిపించుకోకుండా. తిని, అదేల్యాగో, పోల్చుకొండి చూద్దాం. వందగాపాయలు ప్రెజెంట్ అనియూహోటల్లో బోర్డుకూడావుంది చూడలేదా?" ప్రక్కనే భోం చేస్తున్న కూడెంటు అన్నాడు, విస్తేస్తున్నట్టు మొహం పెట్టి.

"యీవూళ్లో అన్ని హోటల్సు కన్నా, యిదినయంసార్" అయ్యరుహోటలు గొప్పదనాన్ని నిలబెట్టడానికి ప్రయత్నించబోయాడు. శేఖరానికి ఏం రుచించలేదు. పెరుగూఅన్నంతిని యివతలకు వచ్చాడు. తనతో ప్రొద్దున్న కాంతం అన్నమాటలు జ్ఞాపకంవచ్చాయి. తినకే కష్టంగా నే వుంది. హోటలు మీల్సు తినడం. పెళ్లి చేసుకుంటే మంచిదే, వయస్సుకూడ ముదురుతోంది. కాని తినకి రెండువందలు మాత్రమే జీతం. తనజీతం సంగతి జ్ఞాపకంరాగానే, శేఖరానికి పెండ్లి ఆలోచన దారం తెగిన గాలిపటంలా ఎగిరి దక్కాపోయింది. శేఖరానికి తన జీవితాన్ని సినిమాల్లో చూపించే పిల్ల జమిందారులా నడపాలని వుంటుంది. తను తెచ్చే రెండువందల రూపాయలు తనకక్కడికి సరిపోవటంలేదు. శేఖరానికి నూరు నూట యాభైతో గంపెడు సంసారాన్ని నెట్టుకు వచ్చేవాళ్లని చూస్తే మహాచెడ్డభయం. దానికి శేఖరం మనసులోవుండే జవాబువక్కటే, పట్టకుండా వుండాలి. ఆఫీసుకు తిండికూడ తినకుండా పోతుంటే, మాసిన చిరుగు చీరకి, పొయ్యి మసిచేతులు రాసుకుంటో, గుంటలు పడిన కళ్ళతో, దైన్యంగా పిల్లవాడి పాలడబ్బా జ్ఞాపకంచేసే జీవితం, శేఖరం కళ్ళముందు ఒక్కసారి నిలబడింది. శేఖరం భయంతో ఒక్కసారి కళ్ళు మూసుకున్నాడు. చేతిలో చురుక్కుమన్న సిగరెట్టు శేఖరాన్ని ఆ ఆలోచనలోంచి తేరదీసింది. శేఖరం కంగారులో దారిలో వున్న

మని నీరసంగా మెరిగి పారిపోయింది. ప్రక్కనే వెళుతున్న కాలేజీ అమ్మాయిలు యిది చూసి ఫకాలుమని నవ్వారు. శేఖరం అదేమీ గమనించలేదు.

శేఖరం యింటికివచ్చి బట్టలు మార్చుకొని మేడపైకివచ్చాడు. టైము యింకా తొమ్మిది కాలేదు. ప్రక్కమీద పడుకొన్నాడు. నిద్దర రావటంలేదు. చదవడానికి పుస్తకాలు ఏమీ కనిపించలేదు. లేచి సిగరెట్టు వెలిగించాడు. కిటికీలోంచి సముద్ర కెరటాలు చంద్రుని మసక వెన్నెట్లో కనబడి మాయమవుతున్నాయి. తలుపులు తెరుచుకొని డాబా పైకి వచ్చాడు. విదియ చంద్రుడైనా, మబ్బులు క్రమేపీ చంద్రుడ్ని కనబడనీయటం లేదు. చంద్రుడు మబ్బుల్ని దాటుకు పోవాలని ఎంత ప్రయత్నించుతున్నా, క్రొత్త మబ్బులు వచ్చి మింగివేస్తున్నాయి. శేఖరం మనస్సుకూడ అచ్చు అలాగేవుంది. పిట్ట గోడమీద ఆ మసక వెన్నెల చీకట్లో కూర్చుని, సిగరెట్టు గట్టిగా పీల్చాడు. మబ్బుల్ని దాటి చంద్రుడు బయట పడ్డాడు, ఆ విజయగర్వంతో ఒక్కసారి వెన్నెలను విరబోస్తూ.

శేఖరం కూర్చున్నవాడు గబుక్కుమని లేచాడు, ప్రక్క డాబామీద కూర్చున్న అమ్మాయినిచూసి. ఆ అమ్మాయి శేఖరాన్ని చూచి అదిరిపడి లేచింది లోపలికి వెళ్ళిపోవడానికి. "మీరు వుండండి, నేను లోపలకు వెళ్లిపోతా" శేఖరం అప్రయత్నంగా అనేశాడు. ఎప్పుడూ ఆడవారితో మాట్లాడి ఎరుగని శేఖరానికి, తను అలా చెప్పినందుకు తనకే ఆశ్చర్యం వేసింది. మళ్ళీ ఆ అమ్మాయి కేసి చూడలేకపోయాడు. "అక్కరలేదు. మీరుండండి నే వెళ్ళిపోతా" అనుకొని ఆ అమ్మాయి జవాబుకు శేఖరం బితర పోయాడు. గుమ్మందాకా వెళ్లిన శేఖరం ఈమాటు ధైర్యంగానే చెప్పాడు, "మీరుండండి, నేనే లోనికిపోతా." వెళ్ళిపోతూ వున్న ఆ అమ్మాయి వెనక్కివచ్చి "పోనీ మీరూ వుండండి" అంది. శేఖరం ఆ మాటకే ఎదురు చూస్తూ వున్నట్లుగా వెనక్కు వచ్చి పిట్ట గోడపయిన కూర్చున్నాడు. శేఖరం యింతవరకు ఆ అమ్మాయిని చూడలేదు. క్రొద్దిగా ధైర్యంచేసి మెల్లగా తలెత్తి చూశాడు. తెల్లగా సన్నంగావుంది. కోల మొహం. తెల్లచీర, తెల్ల జాకట్టు వేసుకొని వదులుగా జడవేసుకొంది. గాలికి ముంగురులు ఎగిరి మొహాన్ని కప్పివేస్తున్నాయి. శేఖరానికి వెన్నెట్లో ఆ అమ్మాయి మెరుస్తున్న కెరటంలా కనపడింది. శేఖరం ఆ అమ్మాయిని అంతకంటే వర్ణించుకోలేదు.

"కాంతంగారు మీకు" ఆ అమ్మాయే మొదట మాట్లాడటం ప్రారంభించింది.

"అక్క" శేఖరం జవాబు చెప్పాడు.

"మీ పేరు" శేఖరం తనపేరు చెప్పి, ఆమెను అడిగాడు.

"విమల" శేఖరానికి ఎందుకోగాని, ఆ పేరు ఆమెకు తగినట్టు కనిపించలేదు.

"కాంతంగారు వూరిలో లేరా?"

"వూరికి వెళ్ళింది నాల్గురోజుల వరకు రాదు."

శేఖరం జవాబు చెప్పాడుగాని సంభాషణ పొడిగించలేక పోయాడు. ఇద్దరూ మౌనంగాకూర్చున్నారు. పావుగంటగడిచింది. విమల మెల్లగాలేచి "నేవస్తానండి, రేపు మళ్ళీ కలుసుకోవచ్చుగా యివాళ్ళికి గుడ్ నైట్" సన్నగా నవ్వి వెళ్ళిపోయింది యింట్లోకి. శేఖరం ఆమెను యింకా ఆగమని అడుగుదామని అనుకొన్నాడుగాని, సాహసించలేకపోయాడు. శేఖరం అలాగే సముద్రం కేసిచూస్తూ రెండు సిగరెట్లు బూడిదచేశాడు. సముద్రంపై ఆ వెన్నెల మెరుపులని చూస్తే, శేఖరానికి ఏదో వెలితిగా తోచింది. లోపలకివచ్చి పరుపుపై పడుకున్నాడు. రాత్రి గడియారం మూడు గంటలు కొట్టిన తర్వాతగాని శేఖరం కళ్ళు మూతలు పడలేదు.

ఉపాధ్యాయుడు పిల్లలందరినీ బడికి వచ్చేటప్పుడు తలదువ్వుకొని రమ్మనమనిచెప్పి మరుసటి రోజున తలదువ్వుకొని రాని వాళ్ళందరినీ బయట నిలబడమన్నాడు. అప్పుడు ఒకవిద్యార్థి మాత్రమే బయటికివెళ్ళి నిలబడ్డాడు.

ఉపా: నీవు తలదువ్వుకున్నావుకదా? బయట ఎందుకు నిలబడ్డావు?

విద్యార్థి: నేను తలదువ్వుకోలేదండి. మా అమ్మగారిచేత దువ్వించుకొని వచ్చానండీ!

నిడుమోలు వెంకటేశ్వరప్రసాద్
(గోపన్నపాలెం)

ఉదయం ఎనిమిది గంటలయింది. శేఖరానికి మెలుకువ వచ్చింది. కళ్ళు బాగా మండుతున్నాయి. వళ్ళు వేడిగావున్నట్లు ఫీలయ్యాడు. లేచికాఫీ కాచుకొని త్రాగి, స్నానం వగైరాలు ముగించుకొన్నాడు. పనిచేసే మనిషివచ్చి, యిల్లుతుడిచి, నీళ్లుపెట్టి శేఖరం యిచ్చిన డబ్బులు తీసుకొని కేరియర్ తెచ్చి యిచ్చి వెళ్ళిపోయింది. శేఖరం స్నానంచేసి పడుకున్నవాడు, తిరిగి మధ్యాహ్నం వంటిగంటకుగాని లేవలేదు. వళ్లు బాగా వేడిగావుంది. తలనొప్పి చాల ఎక్కువగా వుంది. అన్నంతినబుద్ధి వేయలేదు. లేచి కాఫీ కలుపుకొని వకకప్పు త్రాగి తక్కినది ఫ్లాస్కులో పోసుకొని మేడపైకి వచ్చి పడుకొన్నాడు. అంత బాధలోను మళ్ళీ నిద్రపట్టింది. అలా ఎంతసేపు పడుకున్నదీ అతనికి తెలియదు. అతనికి నుదిటిమీద చల్లని చేతి స్పర్శకు మెలుకువ వచ్చింది. కళ్లు తెరచాడు. తనకళ్లని తానే నమ్మలేక పోయాడు. "విమల" నోటివెంట అప్రయత్నంగానే అన్నాడు.

"ఊఁ" నవ్వింది. అంత బాధలోను విమల నవ్వుతున్నప్పుడు ఆమె బుగ్గలమీద పడ్డ సొట్టల్లోని అందాన్ని చూడకుండా వుండలేకపోయాడు.

"ఎలావుంది" రెండు జడల్లోను ఒకజడ తన మొహంమీదపడేటట్టుగా అతనిమీదవాలి ప్రశ్నించింది. ఎర్రటి జార్జెట్ చీర, ఎర్రటి జాకెట్టు, రెండుజడలు, వకజడలో ఎర్ర గులాబీ, చేతికివాచీ; వీటన్నిటి రంగును మించిన ఎర్రటి పెదాలు చూస్తున్న శేఖరం విమల అడిగినప్రశ్నకు జవాబు చెప్పలేదు. "మిమ్మల్నే, వంట్లో ఎలావుంది" మళ్ళీ అడిగింది కళ్ళల్లోకి చూస్తూ. "ప్రస్తుతం బాగానేవుంది" నవ్వుతూ జవాబుయిచ్చాడు. శేఖరానికి ఏమి మాట్లాడడానికి తోచింది గాదు.

"మీ రెలా వచ్చారు" శేఖరం సంభాషణ ప్రారంభించాడు.

"గదిలోంచి గట్టిగా మూలుగు వినబడుతోంది. ఇంట్లో మీరు తప్ప మరెవ్వరూ లేరని నిన్న మీరే చెప్పారు. మూల్గుతుంది ఎవరో చూదామనివచ్చా. మీరు జ్వరంతో వున్నారు". శేఖరానికి జవాబు చెప్పింది. శేఖరం యింకేమీ మాట్లాడలేక పోయాడు. వంట్లో ప్రొద్దుటంతగాలేదు. లేచి కూర్చున్నాడు ప్రక్కమీద. "చూడండి, కాస్త ఆ ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులో పోసి యిస్తారా?" శేఖరం విమలని అడిగాడు. "చూడండీ, బాగా ఆకలేస్తోందా, యీ పూటకూడ లంఖణంచేస్తే మంచిది, జ్వరం తగ్గినప్పటికిన్నీ. కావలిస్తే బ్రెడ్ పట్టుకువస్తా" కాఫీ అందిస్తూ అంది.

"డాక్టరులా చెప్పుతున్నారు. ఎలా

కాదంటాను, మీ యిష్టం" శేఖరం ఆమె మాటకు ఎదురుచెప్పడానికి యిష్టపడలేదు.

ఎం. బి. ఫైనలియరు చదువుతున్నప్పుడు ఆ మాత్రం చెప్పలేనా? అది సరేగాని, మీరు యికముందునుంచి, నన్ను అండీ అని పిలవడానికి వీలులేదు."


శేఖరానికి ఎక్కడలేని ఆశ్చర్యం ఒక్క క్షణంలో కలిగింది; విమల యం. బి. ఫైనలియరు చదువుతున్నందుకు, రెండవది ఆమెను 'మీరని' పిలవవద్దన్నందుకున్నూ. శేఖరం ఏదో జవాబు చెప్పడానికి ఆమె వైపు తిరిగాడు. విమల అక్కడలేదు. శేఖరానికి యిదంతా ఒక సినిమాకథలా తోచింది. తన్ని తానే నమ్మలేకపోయాడు. నిజమో, కలో అనుమానంవచ్చి తన్ను తాను గిల్లి చూసుకున్నాడు. చురుక్కుమంది. ఈ కల అనుకున్నదంతా నిజమయిన సంతోషంలో ఆ బాధ కనుపించలేదు.

అరగంటలో విమల బ్రెడ్డు కాఫీ పట్టుకొని వచ్చింది. క్రిందకువెళ్ళి మంచి నీళ్లు పట్టుకొనివచ్చి, టేబిలు మంచానికి ఎదురుగా లాగి, అందుపయిన అవి పెట్టి, తను ఎదురుగా కుర్చీ లాగుకుని కూర్చుంది. శేఖరానికి బ్రెడ్డు తిని కాఫీ త్రాగుతుంటే, అతనిలో లేనిహుషారు వచ్చి తను ఇన్నాళ్ళు హోటలుతిండివల్ల పడ్డబాధ అంతా యీఒక్కపూటతో మర్చిపోయాడు. తొమ్మిదిగంట లయ్యేటప్పటికి, శేఖరానికి బలవంతంగానైనా, నిద్రపొమ్మని మరీ మరీ చెప్పి వెళ్లిపోయింది. శేఖరం ఎక్కడలేని ఆనందంలో మునిగిపోయాడు.

మర్నాడుప్రొద్దు నే ఏడింటికల్లా విమల కాఫీతోవచ్చి శేఖరాన్ని లేపింది. శేఖరం లేచి మొహం కడుక్కొని కాఫీ తాగాడు. "మీరు ఈపూట హోటలులో భోజనంవద్దు నేను పట్టుకువస్తా" అని చెప్పి వెళ్ళిపోయింది. శేఖరం ఆమెతో అవును, కాదు అని చెప్పే సంగతి కోల్పోయాడు. ఆమె వెళ్ళినవైపే చూస్తూ ఊరుకున్నాడు. అన్నట్టుగానే పది గంటలకల్లా విమల శేఖరానికి పథ్యంగా అన్నం పట్టుకొనివచ్చింది. శేఖరం, విమల కనపరచిన ఆప్యాయత తన అక్క కాంతం దగ్గరకూడ చూడలేదు. ఆ లాలన, బుజ్జగింపు తల్లి ఆమెముందు చంటివాడుగా చేసినయ్. అన్నం తినడం అయింది. "చూడండిసార్ రాత్రికికూడ నేనే అన్నం తీసుకువస్తాను, మీరు యీ నీరసంతో హోటల్లో మాత్రం ఎంగిలిపడకండి. అసలే యివి వైజాగ్ హోటల్సు" విమల కొంత అధికారం చూపించే ధోరణిలో అంది. శేఖరం ఇంక ఆమెను యిబ్బంది పెట్టడానికి ఇష్టపడలేదు. అయినా గాని, ఆమె పరాయింటి పెళ్ళికానిపిల్ల. ఇవ్వన్నీ ఎవ్వరైనా చూస్తే, తనకంత కోక పోయినా ఆమెకు మాత్రం మంచిది గాదు. "చూడు విమలా, నాకు జ్వరం అంటూ వచ్చిందిగాని, నీచేతిచలవవల్ల త్వరగా పోయింది. ఇంక హోటల్లో తినొచ్చు. ఈపాటిదానికి ఇంకా పథ్యందేనికి" శేఖరం నెమ్మదిగా అన్నాడు. విమలకి కోపం వచ్చింది. శేఖరం నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు. కాని విమల వినకుండా వెళ్ళిపోయింది.

శేఖరం నిద్రరాకుండా రేడియో పెట్టుకొని కూర్చున్నాడు. ఏమీ తోచటంలేదు. సాయంత్రం అయింది. బద్ధకంగా లేచాడు. విమల రాత్రికిగాని రాదు. ఈలోపున అలా తిరిగిరావచ్చుగా. లేచి డ్రస్సు వేసుకొని అలా ఊళ్లోకి వెళ్ళాడు. ఎక్కడకీ తిరగ బుద్ధి వేసిందిగాదు. హోటల్లో భోజనంఅయిందనిపించుకొని తిన్నగా వచ్చేశాడు. ఏడింటికి ఇంటికి వచ్చినవాడు అలా విమలకోసం ఎదురుచూస్తో కూర్చున్నాడు. రాత్రి తొమ్మిది-పది-పదకొండు, గడియారం గంటలుకొట్టి, విసిగి, గంటలు ఎక్కువ కొట్టడం తగ్గించింది. రెండుగంటలు గడియారం కొట్టడం విని శేఖరం బలవంతంగా కళ్లు మూసుకున్నాడు.

తెల్లవారిలేచి కాలకృత్యాలు తీరు



చిత్రకారుడు : జె. రాముడు (మద్రాసు)

స్తుంటూకూడ, అతనికి ఆమెను గురించే ఆలోచన. మధ్యాహ్నంవరకు చూసినా ఆమె రాలేదు. శేఖరం, ఆమెమనస్సుఅనవసరంగా నొప్పించానని బాధపడ్డాడు. ఆమె చెప్పినట్లుగా, తను హోటల్లో అన్నంమానేస్తే, ఆమెకు యీ కోపం వచ్చివుండేదిగాదు. శేఖరం ఆమెరాకపోతే పిచ్చిఎక్కినట్లు ఫీలయ్యాడు. రాత్రికూడ చూసి, ఆమె రాకపోతే ప్రొద్దున్నే వాళ్లింటికి వెడదామని నిశ్చయించుకున్నాడు. సాయంత్రం ఎక్కడికీ కదలలేదు. ఒకవేళ తను ఎక్కడికేనా వెళ్లితే ఆమెవచ్చి, తను లేడని వెళ్ళిపోతుందని.

శేఖరం డాబామీద కూర్చుని సముద్రం కేసి చూస్తున్నాడు. సముద్రం తన మనస్సులోని బాధనే ఘోషిస్తున్నట్లుగావుంది. శేఖరానికి ఆకలివేస్తోంది. లేచిలోపలకువెళ్లాడు. శేఖరం మొహంలో ఒక్కసారి వెయ్యి జ్యోతులు వెలిగాయి. విమల కుర్చీలో కూర్చుని కాఫీ, టిఫిను సర్దుతోంది, టేబిలుమీద. శేఖరం చూడనట్లు డాబామీదకు పోబోయాడు. ఆమెవచ్చి మెల్లగా చెయ్యి పట్టుకుంది. "కోపంవచ్చిందా? నిన్న మళ్ళీ కనబడలేదని." జాలిగా కళ్ళల్లోకి చూస్తూ అడిగింది.

"చూడు విమలా, నేను నిన్నో ఆ ప్రశ్న అడగాలనుకుంటున్నా. నిన్న నేను, నీమనస్సుని చాల నొప్పించాననుకుంటా." ఆమె రెండో చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు.

"అవన్నీ తర్వాతగాని, ముందు టిఫిన్ తినండి."

శేఖరానికి ఒక్కసారిగా ఆవేశంవచ్చింది. ఆమె రెండుజబ్బలు పట్టుకుని "విమలా, ఒక్కసంగతి. నీవు పెళ్లికానిదానివి. నేను ఎటువంటివాడనో నీకు తెలియదు. నీవు ఇలా ఒంటరిగావస్తే, నేను బలవంతంగా నిన్ను ...నిన్ను" ఏంమాట్లాడుతున్నాడో గ్రహింపులేకుండా, ఆమె కళ్ళల్లోకి ఆవేశంగా చూస్తూ అన్నాడు.

"బలవంతంగా...ఊఁ—చెప్పండీ...? అయినా బలవంతం ఎందుకు. నేను ఒప్పుకున్నప్పుడు" నవ్వుతూ అంది.

ఆమె నవ్వినప్పుడు ఆమెబుగ్గలమీద అవే సొట్టలు, అదేఅందం. శేఖరానికి పిచ్చిఎక్కిస్తాయి. శేఖరాన్ని రెచ్చగొడతాయి. శేఖరం తన్ని తాను సంబాళించుకునే శక్తి కోల్పోయాడు. తను ఏంచేస్తున్నదీ అర్థంచేసుకునే శక్తి పోయింది. ఆమెనదుంచుట్టూ తనచేతిని పోనిచ్చాడు. రెండవచేతిని ఆమె మెడపై వేసి ఒక్కసారి దగ్గరకు లాగి ఒత్తిపెట్టి వెనక్కి వంచాడు. అంతే అతని పెదాలు ఆమె పెదాలుతో కలిసిపోయాయి. ఆమె ఒక్కసారిగా కళ్ళుమూసుకుంది. ఆమె వెచ్చని

విమల

వూపిరి శేఖరం మొహం మీదికి కొడుతోంది. అలా ఎంతసేపున్నదీ యిద్దరికీ తెలిసిందిగాదు.

శేఖరం గబుక్కుమని చేతులు లాగేసుకున్నాడు. తిన్నగా డాబామీదకు వెళ్లిపోయాడు. విమల వెనకాలే వెళ్లింది. శేఖరం ఏదో తప్పు చేసినట్లుగా బాధపడ్డాడు.

"విమలా... నేను చాల పొరపాటు చేశా. నన్ను క్షమించు, నన్ను క్షమించు" సీరియస్ గా మొహం పెట్టి అన్నాడు.

"మరేం ఫర్వాలేదు; వచ్చి టిఫిను తినండి" అదే నవ్వు. బుగ్గల పైన అవే సొట్టలు. శేఖరానికి వాటిని చూస్తుంటే, మనస్సు మనస్సులో వుండదు. ఇంకేమీ మాట్లాడలేక పోయాడు శేఖరం. చంటిపిల్లవాడిలా, ఆమె వెనకాలే లోపలికి వచ్చి, కుర్చీ లాగుకొని కూర్చున్నాడు. విమల టిఫిను ప్లేటు ముందుకు త్రోసింది.

"నువ్వు తిన్నావా? నువ్వో రెండూ, నేనో రెండూ" ఇడ్లీ విరచి కొరప్పొడిలో ముంచుతూ అన్నాడు.

"నేను తిన్నా. మీరు తినండి."

శేఖరం ఇడ్లీ ముక్క నోట్లో వేసుకొని "ఛా ఛా, ఏం బాగాలేదు, ఉప్పగావుంది" విసుగ్గా మొహం పెట్టి అన్నాడు. విమల తెల్లబోయింది. "కావలిస్తే మాడు" ముక్క విరచి అందించాడు. "బాగా నేవుందే" అని అంది.

"ఉట్టిది కాదు. కొరప్పొడితో" అంటూ మళ్ళీ తక్కిన ముక్క యిచ్చాడు. "నిక్షేపంలా వుంది" ఆమె అర్థంగాక సమాధాన మిచ్చింది.

"వకటి తిన్నావు, యీ వకటి గూడా నీ పేరు లోదే, కానియ్" శేఖరం నవ్వుతూ యింకొక ముక్క విరచి ఆమె నోట్లో కుక్కాడు. ఆమె నవ్వడానికి నోరు తెరిచిందిగాని, నోట్లో యిడ్లీ ముక్క అడ్డుపడింది.

కాఫీ జారో గ్లాసులో పోసుకొని త్రాగుతూ "విమలా, ఇందాక చాల అసభ్యంగా ప్రవర్తించాను గదూ?" చిన్నపిల్లవాడిలా అడిగాడు. "ఏమో నేను చూడలేదు; కళ్ళుమూసుకొన్నానుగా" కాఫీ గుటక వేస్తూ అంది.

"విమలా నన్ను పిచ్చివాణ్ణి చేశావ్. మళ్లీ నువ్వు కనక కనబడకపోతే, మీ యింటికే వచ్చేస్తా తెలిసిందా? తర్వాత మీ వాళ్లు ఏమనుకున్నా సరే."

విమల నవ్వింది. "నేను రేపటినుంచి రాను. నేను మా వాళ్లతో కలసి వూరికి వెళుతున్నా. వారం రోజులు పట్టవచ్చు తిరిగి రావడానికి. మీరు కనక యీ లోపున వస్తే యింటికి తాళాలు వుంటాయి."

శేఖరం నిజంగా మతిపోతున్నట్లుగా బాధపడ్డాడు. రెండు నిముషాలు ఏమీ మాట్లాడలేదు. "విమలా యివాళ రాత్రికిగాని, రేపు ప్రొద్దుటికిగాని, కాంతం అక్క రావచ్చు, అక్కతో చెప్పేస్తా. అక్క కూడ మన పెళ్ళికి ఎటువంటి అభ్యంతరం చెప్పదనుకుంటా. ఏమంటావ్. నీ కిష్టమేనా చెప్పు... సిగ్గు పడకుండా చెప్పేయ్" శేఖరం విమల చేతిని చేతుల్లోకి తీసుకుంటూ అడిగాడు.

"మీ యిష్టం" విమల బుర్ర వంచుకునే సమాధానం ఇచ్చింది. కాని ఆమె కళ్లనుంచి రెండు కన్నీటి బొట్లు జారి పడటం శేఖరం చూడలేదు. శేఖరం విమలతో రాత్రి తొమ్మిది వరకు పెళ్ళిని గురించి మాట్లాడుతోనే వున్నాడు. విమల శేఖరం చెప్పిందవిందిగాని, సమాధానం మాత్రం చెప్పకుండా నిర్లిప్తంగా వుంది. శేఖరం మనస్సు ఆనందంతో తొణికిసలాడుతోంది. విమల వెళ్ళిపోవడానికి లేచింది. శేఖరం గుమ్మం వరకు సాగనంపాడు. ఇద్దరి మధ్య మౌనం తప్ప యింకేమీ లేదు. శేఖరం, తనకి ఆమెకు మధ్య ఏదో అగాధం వున్నట్లుగా ఫీలయ్యాడు. ఆమె వెళ్ళినవైపే అలా చూస్తూ వుండిపోయాడు.

శేఖరానికి వాళ్ళక్కతో విమల విషయం ఎలా కదపాల్సిందీ అర్థం కాలేదు. కాంతం వంటింటిలో కూర తరుగుతోంది. ప్రక్కనే పీట వేసుకొని కూర్చున్నాడు. "అక్కోయ్, అన్నట్టు మన ప్రక్క మేడలో ఎవరే ఉంటూంట". కాంతంకి శేఖరం ఎందుకు ఆ ప్రశ్న అడిగింది తెల్సింది గాదు.

"వినాయకరావుగారని వక రిటైర్డు కలెక్టరు మనకి దూరపు బంధువులే" కాంతం కూర తరుగుతో సమాధాన మిచ్చింది.

"వాళ్లమ్మాయి విమలట. మా ఫ్రెండు చెల్లెలుకి క్లాసుమేటు. చూసి రమ్మంది" శేఖరం యింతవరకు కాంతంతో అబద్ధం అడి ఎరుగడు.

"విమలా? చూడడానికి ఇంకెక్కడుంది" శేఖరానికి కాంతం జవాబు అర్థంకాలేదు.

"అంటే" ఆత్రుతగా అడిగాడు.

"మున్నా రెండు నెలల్రకితం, ఆ అమ్మాయికి పెళ్లి చేయడానికి సంబంధం కుదిరిస్తే, ఆ అమ్మాయి అతనంటే యిష్టం లేదనుకుంటూ, చేసుకోనంది. ఇంట్లో వాళ్లు మూర్ఖంగా పట్టుపట్టారు. ఆమె విషం త్రాగి చచ్చిపోయింది. అప్పటినుంచి వాళ్లు వాళ్ల వూరికి వెళ్లి యింకా తిరిగిరాలేదు." కాంతం కూర తరుగుతూ తాపీగా జవాబిచ్చింది. ★



-దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

4-1-61 బుధవారం మొదలు

10-1-61 మంగళవారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం మానసికమైన ఆందోళన అధికమవుతుంది. ఏపని తలపెట్టినా మరొకరి సలహా నిమిత్తం, అనుమతి నిమిత్తం ఎదురు చూడవలసిన సమయం. ఆదాయం బాగానే ఉన్నా విపరీతమైన ఖర్చులవల్ల వృత్తి ఉద్యోగాలలో చురుకుదనంతో వ్యవహరించలేకపోతారు. రాజకీయాలలో కొంతవరకు అనుకూలమైనకాలం. క్రొత్త మార్గాలలో ధనసంపాదన ప్రయత్నాలు తాత్కాలికంగా నిలుపుకోవలసివస్తుంది. ముందు ఎప్పుడో లాభించగల పనులనిమిత్తం ఈ సమయంలో డబ్బు పెట్టుబడి పెట్టవలసివస్తుంది. శుభపుణ్యకార్య ప్రయత్నాలు మొదట చురుకుగా జరుగుతవి. కాని, ప్రస్తుతం ఉపయోగించవు. పెద్దమనుష్యుల సహాయంతో వ్యవహారజయం కలుగుతుంది. 4, 5 లలో శుభవార్తలు. బంధుమిత్రులవల్ల గౌరవం, సుఖప్రయాణాలు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

వృత్తి వ్యాపారాలలో పోటీ ఎక్కువ అవుతున్నకొద్దీ పట్టుదలకూడా పెరుగుతుంది. ధన సంబంధమైన ఫలితం ఎలాఉన్నా జయం పొందగలుగుతారు. వారంమధ్యలో నరముల బలహీనత, పైత్య ప్రకోపములవల్ల అనారోగ్యం చేస్తుంది. దూరమందున్న బంధువుల వద్ద నుంచి రావలసిన వార్తలు సకాలంలో అందవు. విలువగల వస్తువులు, విలాస వస్తువులు కొనే ప్రయత్నాలు అనుకూలించవు. తలవనితలంపుగా ఇతరులకు సహాయం చేయవలసివస్తుంది. కాని చివరకు నిష్ఠూరాలు వస్తవి. సంఘంలో గౌరవము, పలుకుబడి బాగుంటుంది. అనుకూలించబోతున్నట్లు కనిపించిన వ్యవహారాలు మళ్లీ మొదటికి రాగల అవకాశాలున్నవి. 8, 9 లలో కార్యసిద్ధి, సంతోషవార్తలు, ధనలాభం.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మొదట సందేహాలు మిమ్ములను వేధించినా సకాలంలో కార్యరంగంలో ప్రవేశించ గలుతారు. ఈ సమయంలో ప్రతిబంధకాలుకలిగించేవారుంటారు. ఓర్పుతో ముందుకుపోగలుగుతారు. ఖర్చులు తగ్గించుకోనటం అవసరం. లోగడ మీరుచేస్తున్న ధనాదాయ ప్రయత్నాలు దైవబలంతో అనుకూలిస్తవి. కుటుంబంలో చాలావరకు ప్రశాంత వాతావరణంకనుపిస్తుంది. మీమాటకు విలువ లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో కార్యభారం వల్ల వినోద కార్యక్రమాలయందు ఆసక్తి లోపిస్తుంది. బంధుమిత్రుల సహాయం లభిస్తుందని ఎదురుచూస్తూ కూర్చోవ తగినసమయం కాదు. అప్పుచేసే ప్రయత్నాలు పెట్టుకోవద్దు. 6, 7 లలో వృథాఖర్చులు, అపవాదులు.

* * *

గ్రహస్థితి

మిథునంలో అంగారకుడు, సింహంలో రాహువు, ధనుస్సులో సూర్య బుధ గురు శనులు, కుంభంలో శుక్ర, కేతువులు, కటక సింహ కన్య తులలలో చంద్రుడు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

జాగ్రత్తతో మీ ధర్మాన్ని నెంవేర్చుకోగలుగుతారు. భాగస్థులతో కలహాలు రాగల సూచనలున్నవి. బంధుమిత్రులు మీయందు కొంత అనాదరణను చూపించగల సమయం. అయితే బుద్ధిబలంతో ఆటంకాలను తప్పించుకొంటూ కార్యసాధనకు పూనుకోగలుగుతారు. లాటరీవంటి పనులలో అనుకూలత తక్కువ. సమయానుకూలంగా అల్పులతో మైత్రిచేయవలసి రావచ్చు. అకస్మాత్తుగా ఖర్చులు పెరుగుతవి. వారం రెండవభాగంలో కారణం లేని కలహాలువచ్చి మీ మనస్సును చికాకుపరుస్తవి. ఎంత అవసరంవచ్చినా ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించవద్దు. ఆదాయాన్ని చూచుకుని ఖర్చుచేయడం అవసరం. 6, 7 లలో చిక్కుపనులు, శుభవార్తలు.

* *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఏ యెండకు ఆగొడుగు పట్టవలసిన సమయం. మీకు సహాయం చేయవలసినవారు చిక్కులలో ఉంటారు. వ్యవహారరంగంలో మీమాట చలామణి అవుతుంది. స్నేహితుల మనోభావాలను గ్రహించటం శ్రమగా తోస్తుంది. పిల్లల ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండవలసిన సమయం, ధర్మకార్యాలలో పాల్గొంటారు. అధికారులవల్ల అనుకూలత ఉంటుంది. కాని, విపరీతమైనఖర్చు, ఆలస్యము కనుపిస్తవి. వారం రెండవభాగంలో విలువగల వస్తువులుకాని, డబ్బుకాని పోయే అవకాశాలున్నవి. అత్యుష్ణ దోషం వల్ల సౌఖ్యం లోపించగలదు. ఇతరుల ప్రోత్సాహంవల్ల సాహసకార్యాలలో ప్రవేశించి జయం సాధించ గలుగుతారు. ఫలితంకూడా బాగానే యుంటుంది. 8, 9 లలో నౌకరులవల్ల కార్యసిద్ధి, బంధువిరోధం లాభవార్తలు.

* * *


కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

కొంతవరకు కఠినంగా ప్రవర్తిస్తే ఏపనీ జరుగదు. ధైర్యంతో మీ కృషిని కొనసాగించ గలుగుతారు. క్రమంగా వృత్తిలో పోటీ తగ్గిపోయి ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు స్వల్ప ఫలితంతో అనుకూలిస్తవి. ఈ సమయంలో పెద్ద మనుష్యులతో కలహ ప్రసంగాలు రావచ్చు. ఇంతకు ముందుకన్నా గౌరవం పెరుగుతుంది. ఖర్చులు పెరిగినంతగా ఆదాయం పెరుగదు. అందువల్ల మీ ఉత్సాహానికి భంగం కనుపిస్తుంది. కోర్టు కచేరీలలో

1961 జనాభా లెక్కలు

10 ఫిబ్రవరి - 5 మార్చి



మనదేశములో లోగడ యెన్నడు తీసికొనని విధముగా విస్తారమైన జనాభా లెక్కలు తీయుటకై పది లక్షల మంది కలిసి పనిచేస్తున్నారు.

వారి కందరికి, ఎవరెవరు యే యే పనులు యెట్లు చేయవలెనో, చక్కగా బోధింపబడుచున్నవి. ఇంతేగాక, వీరికి విస్తృతమైన, అధికతరమైన అనుభవము నిచ్చుటకై శిక్షణ యివ్వబడుచున్నది.

మనము ప్రతిఒక్కరు యీ జనాభాలెక్కల విషయములో ప్రధానమైనవారము గాన, వీరు ప్రతిఒక్కరివద్దకు రాగలరు.

శక్తివంచనలేక వీరికి మనము సహాయపడవలెను.

వీరికి యివ్వబడు సంజాయిషీ అంతయు అతి గోప్యముగా వుంచబడును మరియు పూర్తిగా భద్రపర్చబడును.

భారత ప్రభుత్వమువారు జారీ చేసినది

DA-60/565

అనుకూలమైన సమయం కాదు. వృత్తికి సంబంధించిన లాభవార్తలు తెలుస్తవి. స్థిరాస్తులు, వాహనాలు మొదలయినవి కొనే ఆలోచనలు అనుకూలమార్గంలో జరుగుతవి, 4.5 లలో ప్రయాణ సూచనలు, అధికారులతో మైత్రి వస్తునష్టము.

*　　*　　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఇతరుల దృష్టిలో హాస్యంగా కనుపించినా మీ ప్రయత్నాలను కొనసాగించి సంతృప్తికరమైన ఫలితాన్ని పొందగలుగుతారు. కుటుంబంలో శుభపుణ్యకార్యాలు జరుగుతవి. బంధువుల ఆదరాభిమానాలు కొంతవరకు లభిస్తవి. వ్యవహార రంగంలో శ్రమకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో క్రమంగా మనోధయిర్యము, నిలకడ లభిస్తవి. పాటివారి మెప్పు పొందగలుగుతారు. ఆదరంతో మీకు ఉత్సాహాన్ని కలిగించి సహాయపడగల స్నేహితులు లభిస్తారు. ధనాదాయం మామూలుగానే ఉంటుంది. రాజకీయాలలో నిరుత్సాహం తోచగల సమయం. వారాంతంలో అకస్మాత్తుగా ధన ప్రాప్తి సూచనలున్నవి. 6, 7 తేదులలో ఆలోచనలకు అంతరాయము, సంఘకార్యములు.

*　　*　　*

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అన్ని హంగులు ఎదట పెట్టుకుని ఉపయోగించుకొనటానికి వీలులేని స్థితిలో పడతారు. లోగడ ఇతరులకు చెప్పిన మాట చెల్లించుకొనలేకపోతున్నామనే బాధ కలుగుతుంది. ధనాదాయంలో లోపం ఉండదు. కాని, బాధ్యతలు మాత్రం మిమ్ములను క్రుంగదీయగల సమయం. అధికారులతో పోటీ పెట్టుకుని శ్రమపడకుండా చూచుకొనండి. మీ ఆరోగ్యం సంపూర్ణంగా బాగుం[illegible]యినా మీ వృత్తి కార్యకలా[illegible] అంతరాయం కలుగదు. దైవా[illegible] [illegible]వల్ల మీ నిర్వహణలో జరిగిన పొరపాట్లను చల్లగా సమర్థించుకోగలుగుతారు. బుద్ధిబలంతో నిరుత్సాహానికి లోబడకుండా నిలబడ కలుగుతారు. 4, 5 తేదులలో బంధుమిత్రుల రాకపోకలు, స్వశక్తితో కార్యసిద్ధి శుభవార్త.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ప్రథమ పాదం)

గౌరవప్రదమైన కాలం, పట్టుదలలు తగ్గించుకొని కార్యసాధనకు ప్రయత్నించటం అవసరం. శక్తికి మించిన పనులవల్ల చికాకు కనుపించినా నిదానంగా, చివరకు సవ్యంగా జరుగుతవి. ఈ సమయంలో ఖర్చులు అధికంగా కనుపిస్తవి. సంఘంలో మంచితనాన్ని కాపాడుకో కలుగుతారు. ధనసంబంధమైన చిక్కులు క్రమంగా తీరిపోయి మనశ్శాంతి లభిస్తుంది. వ్యవహార రంగంలో మీ ఆలోచనలు సంపూర్ణంగా ఫలిస్తవి. నీచులతో కలహప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. సాధ్యమైనంతవరకు తప్పుకొని ఉండటం మంచిది. స్నేహితుల ఆలోచనలను నమ్ముకుని సాహస కార్యాలకు దిగవద్దు. 8, 9 లలో వృత్తిలో అభివృద్ధి, అధికారుల మైత్రి.

*　　*　　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

*　　*　　*

స్వశక్తి మీద ఆధారపడి క్రమంగా విజయం సాధించుకో గలుగుతారు. ధన విషయంలో పెద్ద ఆశలు పెట్టుకొనటంవల్ల చిక్కులలో పడవలసి వస్తుంది. అధికారులవల్ల రావచ్చుననుకున్న ఇబ్బందులు తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. ఎప్పటికప్పుడు అవకాశాలు కనుపిస్తు ఉండటంవల్ల ప్రయత్నాలు విరమించుకోలేకపోతారు. బంధువర్గంలో మంచి పేరు లభిస్తుంది. మాటల సందర్భంలో పొరపాట్లు దొల్లటంవల్ల అభిప్రాయభేదాలు వస్తవి. మీ కృషికి తగినంత ఫలితం లభించేటట్లు కనుపించినా, చివరకు అసంతృప్తి కనుపిస్తుంది. ప్రయాణకార్యక్రమాలు శ్రమతో ఫలిస్తవి. 6, 7 లలో మనోవేదన, కానిపనుల యందు ఆసక్తి, సంచారము.

*　　*　　*

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

చాకచక్యంతో అన్ని రకాల మనుష్యులను ఒక మార్గంలో నడపగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో [illegible]ందులు ఉంటున్నా అందువల్ల మీకుగాని, ఎదటివారికి గాని ఇబ్బంది కాకుండా చూచుకొంటారు. ధర్మకార్యాలు అనుకూలిస్తవి. మిత్రులకు సలహా చెప్పడంవంటి పనులలో సమయానుకూలత అవసరం. ధనాదాయం వృద్ధి అవుతుంది. కాని సాహసంతో వ్యవహరించవలసి ఉంటుంది. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. పడమరదిక్కునుంచి శుభ లాభ వార్తలు తెలుస్తవి. విలాస వస్తువులు కొంటారు. 8, 9 తేదులలో కార్యభారం, శుభవార్తలు, మిత్రుల నిమిత్తం ధనవ్యయం, చోరభయం.

*　　*　　*

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

నమ్మినవారివల్ల కష్టనష్టాలు రాగల అవకాశాలున్నవి. దృఢసంకల్పంతో మీ మార్గాన్ని అనుసరించగలుగుతారు. ఎదురుగా స్తోత్రంచేస్తు చాటున దూషించే మనుష్యులు ఉంటారు. గతవారంకన్నా ఆరోగ్యం బాగుంటుంది. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతవి. ఈ సమయంలో మీరు తలపెట్టిన పనులు కొన్ని సుఖంగా జరిగినా ముఖ్యమైన పనులలో ఆటంకాలు వస్తు ఉంటవి. కుటుంబంలో మీ మాటకు ప్రాధాన్యత లభిస్తుంది. క్రమక్రమంగా ఇంతకు ముందున్నటువంటి భయాందోళనలు తగ్గి వృత్తిలో మీ ధర్మాన్ని నిర్వర్తించుకో గలుగుతారు. 4, 5 తేదులలో పాటివారిలో గౌరవం, ప్రయాణ సూచనలు, చిన్నచిన్న కలహాలు. ★

ఈ వారపు ధరలు

బంగారు ధర వారాంతంలో పెరగగల అవకాశాలున్నవి. వెండి ధరలో ముందు మందీ కనుపించి 6 నుంచి క్రమంగా పెరుగుతుంది.

వస్త్రాలు, నూలు ధరలు తేజీలో నిలకడగా వుంటవి. ధాన్యం ధరలో స్వల్పంగా మందీకనుపిస్తుంది. కంగులకు తేజీవచ్చి, 8, 9 తేదీలలో బాగా రేగవచ్చు.

మినుములు ధర 6, 7లలో తేజీ వస్తుంది. వేరుశెనగపప్పు ధర తేజీలోనే నిలకడిగా ఉంటుంది. నూనె ధర కొద్దిగా పెరుగుతుంది. నూవులనూనె ధర మందీవచ్చి 7 నుంచి కొద్దిగా పెరుగుతుంది.



ప్రేమలేఖ అందజేయటం ఎలా? ఈ కథ
మైన అబ్బాయి ఉన్నాడు. ఓసారి ప
డానే మీకు చె

మధ్యాహ్నం ఒంటిగంటయింది. ఆంధ్రా యూనివర్శిటీ టవర్ క్లాక్ ఠంగున మ్రోగింది. గ్రంథాలయం రంగురంగుల చీరలతోను, నీటుగ టాయిలెట్టై వచ్చిన విద్యార్థులతోనూ కళకళలాడుతోంది. కొందరు ఆ రోజే క్రొత్తగ చేరిన విద్యార్థులు వరండాలో చేరి సన్‌డయల్ (సూర్యుని గమనాన్ని బట్టి కాలాన్ని తెలియజేసేది) వేపు వింతగ చూస్తున్నారు. లోపల హాలులో అమ్మాయిలు కూర్చున్న బెంచీలమట్టూ రాను రాను జనసాంద్రత పెరుగుతోంది. అప్పటికి లైబ్రరీ కౌంటరు దగ్గరమాత్రం యింకా ఎవ్వరూ చేరలేదు.

అల్లంతదూరాన పద్మినీపూరి మహల్ (విద్యార్థినుల విశ్రాంతి భవనం) మెట్లపై

ఉత్తరం

నుండి వస్తున్న విజయలక్ష్మిని చూసి రెండంగలలో కౌంటరు దగరకు చేరాడు సుబ్బారావు. తనవెంట తెచ్చిన పుస్తకాన్ని ఇచ్చేసి హాలులో ఏదో పుస్తకం ముందేసుకుని తిరుగవేస్తున్నాడు. అప్పుడే లైబ్రరీలోకి వచ్చిన విజయలక్ష్మి దృష్టి కౌంటరుదగ్గర బల్లపై వున్న పుస్తకంమీద పడింది. "ఎలిజబెత్ అండ్ ఎస్సెక్స్" అనే పుస్తకం తనకు చాల అవసరమైనదవటంవలన వెంటనే అందుకుంది. త్వరత్వరగా హాలులోనికి నడిచి ఒక బెంచీముందు కూర్చుని తిరుగవేస్తోంది.

"ఒరేయి, పుస్తకం వెనక్కి తిప్పి చదువుతున్నావేమిట్రా" అన్నాడు సుబ్బారావు ప్రక్కన చేరిన భాస్కర్.

"ఛా, వెధవగోల. నేనెలాయేడిస్తే నీకేమిట్రా" అని విసుక్కున్నాడు సుబ్బారావు. చల్లని గాలి వీస్తున్నా గాని అతని వళ్లు తడిసిపోతూంది. గుండెలు బిగపట్టుకుని రెండు

ో సుబ్బారావు అని ఓ అంద
రిస్తే ఆ సంగతి అవశ్యం
తాడు.

ిలవతల కూర్చున్న విజయలక్ష్మి కేసి
ర్వకుండా చూస్తున్నాడు.
హాత్తుగ పుస్తకంలోనుండి క్రిందపడిన
కాగితాన్ని చేతిలోకితీసుకొని చూటూ
్క సారి చూసిందివిజయలక్ష్మి. వెంటనే
ాగితాన్ని పుస్తకం మధ్యలో పెట్టి
ంది.

క్ష్మి,

ొక్క సారిగఉలిక్కిపడింది విజయలక్ష్మి.
ినా వద్దా అనుకుని చుట్టూరా మరొక
పరికించింది. ఇంతలో ఆపుస్తకంలోని
ానమాసి తిరిగి చదవటం మొదలు
ంది.

క్ష్మీ,

వా శ్రేయు
ానవారం.

లేను. కావున ఆదివారం సాయంకాలం అయిదుగంటలకు రామకృష్ణామిషన్ దగ్గరకు వస్తావని ఆశిస్తున్నాను. నీ మాట కాదన్నందుకు నన్ను క్షమించాలి.

నీ సుబ్బారావు.

విజయలక్ష్మి దిగ్భ్రమ చెందింది "ఎవరీ లక్ష్మి? ఎవరీసుబ్బారావు? ఈ ప్రేమ వ్యవహారం ఎప్పట్నుండీ సాగుతోంది?" అనుకుంది విజయలక్ష్మి. వెంటనే అక్కడినుంచి లేచి కౌంటరుదగ్గర ఆ పుస్తకం తన పేరున తీసికొని విశ్రాంతిభవనం వేపు బయల్దేరింది ఇదంతా అయిదునిముషాల్లో జరిగిపోయింది.

సుబ్బారావు ఆమె ఉత్తరం చదువటం మొదలిడిన దగ్గర్నుంచి ఆమె మొహంలో జరుగుతూన్న రంగుల మార్పును, ఆశ్చర్యము కోపము, ఈర్ష్యలతో మిళితమైన ఆమె ముఖ చిహ్నాలను వింతగా గమనిస్తున్నాడు. ఆమె బయలేరగానే వెంట తను కూడా బయల్దేరాడు హడావుడిగా.

"ఏమిట్రా ఏడివాలకం ఈరోజిలావుంది?" అని ఆశ్చర్యపోతున్నాడు సుబ్బారావు

పి.వి.ఎస్.రావు

వ్రాసిన ఉత్తరమందినది. మనంకలసి
ాలా రోజులయినదన్నావు గదూ?
నేనుకూడా చాలావిచారిస్తున్నాను.
విషయం. దానిలో నీవు వ్రాసిన
స్తే నీకు నాపై విశ్వాసంపోతు
లుస్తూంది. లేకపోతే, నేను నిన్ను
ర్తిగాప్రేమించటంలేదని వ్రాయ
వేనా? అలా నీవు నీ హృదయానికి
మాధానం చెప్పుకోగలవా? నిన్ను
మొదటిసారిగా చూసినప్పటినుండి నా హృద
యం నీకోసం పరితపిస్తోంది. యూని
వర్సిటీలో నిన్ను రోజూ చూస్తూ నే
ను. కాని నిన్ను కలసికొనుటకు వీలు
ు. నీ ప్రతికదలికా నా మనస్సులో
క్క రాగాన్నాలాపిస్తూంటుంది.
సికొనుటకై నేను కూడ ఎదురు
్నాను. కాని నీవు వ్రాసినట్లు శని
ుపాకి సరస్వతీహాలులో కలసికొన

స్నేహితుడూ, క్లాస్ మేట్ అయినభాస్కర్.

"ఏమండీ" విజయలక్ష్మి తన్ను కాదనుకొని వెళ్ళిపోతూంది.

"ఏమండోయ్, మిస్ లక్ష్మి" అని బిగ్గరగా కేక వేశాడు సుబ్బారావు.

విజయలక్ష్మి ఆగిపోయింది. "ఏమి రగోల" అని మనస్సులో అనుకుని, వెనక్కి తిరిగి విసుగ్గా చూసింది తనవైపు వస్తూన్న సుబ్బారావు మొహంలోకి.

"మిస్ లక్ష్మి నండి. మీతో కొద్ది గాపనుంది" అన్నాడు. చుట్టుప్రక్కల ఎవరైనా వున్నారేమోనని చూస్తూ "నాతోనా" అని ఆశ్చర్యం ప్రకటించింది.

"ఔను, మీతోనే" అంటూ దగ్గరకు వచ్చాడు సుబ్బారావు.

"నేనిప్పుడే కౌంటరుతో మాట్లాడి వస్తున్నాను. 'ఎలిజబెత్ అండ్ ఎస్సెక్స్' మీరు తీసుకున్నారని చెప్పాడు." అని కంగారు



కంగారుగా మాట్లాడుతున్నాడు.

"ఔను. మీ పేరేమిటి?"

"సుబ్బారావు. హఠాత్తుగా గుర్తుకొచ్చి లాబొరేటరీనుండి పరుగెత్తుకొచ్చాను. ఇంకో నయం. మీరు దాన్ని ప్రిన్సిపాల్ గారికి ఇచ్చేశారేమోననుకున్నాను" అని అవకతవకగా చెప్పి ఇకిలించాడు

"ప్రిన్సిపల్ గారికిచ్చే దేమిటండీ?" అని, "ఓహో, అదా సంగతి" నవ్వింది విజయలక్ష్మి.

"మీరు, చదివారా దాన్ని?" అన్నాడు తలవంచుకుని మొహం తుడుచుకుంటూ.

"క్షమించండి. చదివాను" అంది విజయలక్ష్మి.

ఈమెకు నాపై ఎలాంటి అభిప్రాయం యేర్పడిందో అని ఆలోచిస్తున్నవానివలె పోజు పెట్టాడు సుబ్బారావు.

అప్పటికి ఆనర్సులో తన స్నేహితురాలొక లక్ష్మి వుందని గుర్తుకొచ్చింది విజయలక్ష్మికి. "మీ లక్ష్మికి నే నందజేస్తాలెండి. ఆమె నా స్నేహితురాలే" అంది నవ్వుతూ.

ఇప్పటికి త్రోవలోకి వచ్చిందని లోపలలోపల నవ్వుకున్నాడు సుబ్బారావు. పైకి మాత్రం "మీరు పొరపడ్తున్నారండీ. నేనే విధమైన దురభిప్రాయంతోనూ ఆ ఉత్తరం వ్రాయలేదు. నాకు లక్ష్మి అనే అమ్మాయి ఎవరూ తెలియదు. ఇదంతా నేను వ్రాస్తున్న కథలోని భాగం. ప్రొద్దున అది వ్రాసేటప్పటికి కాలేజి టైమయింది. అందువలన అక్కడ ఆపేయాల్సొచ్చింది." అన్నాడు.

"పచ్చి అబద్ధం ఇదంతా నాటకం" అని మనసులో అనుకుని, పైకి మాత్రం "క్షమించండి, పొరపడ్డాను" అని ఆ ఉత్తరం యిచ్చేసింది విజయలక్ష్మి.

"థాంక్స్ మళ్ళీ ఎప్పుడన్నా కలుద్దాం" అని లాబొరేటరీ వేపు వెళ్ళిపోయాడు సుబ్బారావు.

అనేకమైన ఆలోచనలతో పష్టి పూర్తి మహాల్ కు వచ్చిపడింది విజయలక్ష్మి. తన క్లాస్ మేట్సుతో శిరోభారంగా వుందని చెప్పి హాస్టలుకు వెళ్ళిపోయింది.

రూమ్‌లోనికి రాగానే మంచం మీదపడి కళ్ళు మూసుకుంది. ఆలోచనలన్నీ సుబ్బారావు చుట్టూ గిర్రున తిరుగుతున్నాయి. ఆమె కళ్ళ ముందు సుబ్బారావు తారట్లాడ సాగాడు. కోలైనాగాని కొంచెం వెడల్పాటి మొహం. తిన్నని నాశిక. ఎప్పుడూ హాస్యమాడుతున్నట్లుండే నోరు. గంభీరమైన కళ్ళు. ఎంతసేపైనా కళ్ళలోనికి చూడాలనిపిస్తుంది. ఉంగారంగు షాంటుమీద తెల్లటి షర్టు. జుట్టు పైకి దువ్వాడు. అచ్చం దేవానంద్‌లా వుంటాడనిపించింది విజయలక్ష్మి. లక్ష్మి ప్రేమించటంలో ఆశ్చర్యమేమీ లేదు, చాలా అందంగా వుంటాడనుకుంది.

ఉన్నట్లుండి "ఛా! యేమిటి, ఈ పాడు ఆలోచనలు" అనుకుని వొక్కసారి కళ్ళు విరమకుంది. వెంటనే మంచంమీదనుండి లేచి అద్దంలో తనను తాను చూసుకుని నవ్వుకుంది విజయలక్ష్మి.

తిరిగి మంచంపై వాలింది. అతను చెప్పింది నిజమేనేమోననుకుంది. కాని మళ్ళీ నమ్మలేకపోయింది. కథ రాసేవాడైతే ఆ ఉత్తరం దగ్గరే మొదలుపెట్టి అక్కడే ఆపేస్తాడా అనుకుంది. ఆలోచించినకొద్దీ అనుమానం ధృవపడ్తోందే కాని పిసమంతైనా తగ్గుటలేదు.

అంతలో విజయలక్ష్మి క్లాస్ మేట్సంతా వచ్చేశారు. విజయలక్ష్మిని కూడా సినిమాకు బలవంతాన లాక్కునిపోయారు.

*   *   *

మర్నాడు గురువారం. రెండవ సంవత్సరము ఇంగ్లీషు ఆనర్సు వాళ్ళకు ఉదయాన క్లాసుల్లేవు. అందువలన విజయలక్ష్మి రెండు రూములవతలవున్న లక్ష్మి రూముకు బయలేరింది. అప్పుడే లక్ష్మి స్నానానికి బయలేరింది. వెళ్తున్నదల్లా ఆగి విజయలక్ష్మిని రూములోని కాహ్వానించి, ఆమె ముందొక వారపత్రిక పడవేసి స్నానానికి వెళ్ళింది.

విజయలక్ష్మి వారపత్రిక తిరగవేస్తోందన్నమాటేగాని మనస్సంతా వికలమైపోయింది. తనను లక్ష్మిని మనస్సులోకం పేరు చేసుకోసాగింది.

లక్ష్మి భాగ్యవంతులింట్లో పుట్టింది. సుందరి కాదని ఎవ్వరూ అనలేరు. ఆమెలో అందంకన్న ఆకర్షణ ఎక్కువ. గుండ్రని మొహం అందమైన శరీరచ్ఛాయ. వీటన్నిటికంటె ముఖ్యమైనది ఆమె వస్త్రధారణలోని ప్రత్యేకత. ఎప్పుడూ పల్చని షిఫాన్ చీరలతోను, మోచేతులనుకూడ దాటిన బిగువైన క్రేప్ సిల్కు జాకెట్లతోను ఉంటుంది. ఇహ నడకలో ఎప్పుడూ హిందీ సినిమాతారల ననుకరిస్తూంటుంది.

విజయలక్ష్మి చాలా అందమైనదని చెప్పవచ్చు. బాహ్యాకర్షణ అంతగా లేకపోయినా గాని సహజసౌందర్య ముట్టిపడుతూంటుంది. శరీరచ్ఛాయ తెల్లని తెలుపు. మెఱపుతీగవంటి శరీరం కోలమొహం. పద్మాల్లాంటికళ్ళు. చిన్ననోరు. నవ్వినప్పుడల్లా మెఱపు మెరసినట్లు చేసేదంతాలు. విజయలక్ష్మి తండ్రికూడ తిని తిరగటానికి బాగా వున్నవాడే.

సుబ్బారావు లక్ష్మిని ప్రేమించాడా! ఏం ఎందుకు ప్రేమించకూడదు. అతను లక్ష్మిని ప్రేమిస్తే తనకేం. తనుకూడా అతన్ని ప్రేమిస్తోందా? కాదు.

అవును. కాదు. అవును. "ఛీ ఎందుకే అనవసరపు ఆలోచనలు. లక్ష్మిని అడిగితే తేలిపోతుందికదా. ఏమో యిప్పటిదాకా చెప్పనిది, యిప్పుడు మాత్రం చెబుతుందా. పోనీ, ఆదివారం తను లక్ష్మికంటె ముందు అక్కడకు వెళ్తే? ఛ లక్ష్మి చూస్తే? చూస్తే యేం. దానికున్న హక్కు నాకు మాత్రంలేదా? వెళ్తాను. ఏమయినాసరే వెళ్తాను. ఇలా సాగిపోతున్నాయి విజయలక్ష్మి ఆలోచనలు.

ఇంతలో లక్ష్మి స్నానంచేసి వచ్చింది. అద్దంముందు కూర్చుని తల దువ్వుకుంటూంది.

"సుబ్బారావు తెలుసా నీకు?"

"ఏ సుబ్బారావు" అంది లక్ష్మి అద్దంలోకి చూస్తూనే.

"నీ ప్రియుడు. నీ వ్యవహారమంతా నాకు తెలిసిందిలే. ఏమీ తెలియనిదానిలా మాట్లాడుతున్నావే!" విజయలక్ష్మి ఎటో చూస్తూ వెకిలిగా నవ్వింది.

"ఛా, పోవే. తెలిస్తే తెలిసిందిలే" అని నవ్వుకుంది లక్ష్మి.

ఇంక ఆ విషయాన్ని గూర్చి మాట్లాడితే బాగుండదని వూరుకుంది విజయలక్ష్మి. తరువాత ఇద్దరూ కొద్దిసేపు ఏవో విషయాలు మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

*   *   "

సాయంకాలం నాలుగున్నర గంటలవుతూంది. సముద్రంమీదనుండి గాలి హోరున కొడ్తూంది. రామకృష్ణా మిషన్‌లో యింకా ప్రార్థనలు మొదలు పెట్టలేదు. ఆరోజు ఆది

ఆపొన్న నీడలో....

చెరువు ఆంజనేయశాస్త్రి

ఏటి పైయేడు నాకొత్తుండదీ కొత్త
గూటికే పయనమై
పొమ్మంటదీ...
సిన్నప్పటాలల్లె లేను మామా—
నేను
కన్నెనై పోయాను!.........
కలువపూవై నాను
ఆనాటివలె నీకు, ఆపొన్న
నీడలో
సిరితిండికే ముద్దులివ్వనోయీ
బంతిపూవుకు బదులు పలుక
నోయీ...
ఎన్నెల్లో నీ కతలు—యిన
నీయదు—సిగ్గు
కన్నెత్తి నీవంక గననీయదు...
పరులతో నీకేమి పనియంటదీ—
వయసు—
తాళిగట్టిననాడె తగునంటదీ...

కారమవటంచేత జనమంతా అక్కడే గుమి గూడి రణగొణధ్వని చేస్తున్నారు. కొందరు అక్కడున్న మసాలాదుకాణందగ్గర చేరి గోల చేస్తున్నారు. టౌనులోనుండివచ్చినదంపతులు అచ్చటచ్చట యిసుకలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. పాలకోసం తల్లిదగ్గరకు ప్రాకుతున్న పసివానివలె ఆకాశమిమీద సూర్యుడు పశ్చిమ దిశకు జరా జరా జారిపోతున్నాడు. రామకృష్ణామిషన్ ముందు బీచిరోడ్డుకు ప్రక్కగానున్న గట్టుమీద కూర్చుని వీటన్నిటినీ ఉత్సాహంగా చూస్తున్నాడు సుబ్బారావు.

"హల్లో, సుబ్బారావుగారూ" అంది అప్పుడే అక్కడకు చేరిన విజయలక్ష్మి.

"హల్లో, మీరా" అన్నాడు ఉలిక్కిపడి వెనక్కి తిరిగిన సుబ్బారావు.

"ఏం నేను రాకూడదా" మొహంముడుచుకుంది విజయలక్ష్మి.

"మీరు రాకూడదని కాదు నా వుద్దేశ్యం. కాని మీరిక్కడ తారసిల్లుతారని అనుకోలేదు. అంతే" అని ఆమెవైపు చూసిన సుబ్బారావు అలాగే చూస్తూ ఉండిపోయాడొక నిముషం.

"ఏమిటలా చూస్తున్నారు, పెద్దపులిని చూస్తున్నట్లు" కంటిచివర్లనుండి వోక్కసారతనివేపుచూసి తల దించేసుకుంది విజయలక్ష్మి.

"అది కాదండీ. మీరు ఆకుపచ్చరంగు సిల్కుచీర, తెల్లటి క్రేప్ సిల్కుజాకెట్టుతో ఎలా వున్నారనుకున్నారు. అబ్బ. ఆ జయంతునికైనా మిమ్మల్ని ఉన్నపళాన మింగేయాలనిపిస్తుంది!" నెమ్మదిగా దృష్టి మరల్చుకుంటూ అన్నాడు సుబ్బారావు.

"మగవాళ్ళు స్త్రీలను తేలిగ్గా వోడించేస్తారు మాటలతో" అనుకుంది మనస్సులో. పైకిమాత్రం "మీరుమాత్రం అంతపని చేయకండి" అని భయం నటిస్తూ అతనివేపోక్కసారి చూసి సిగ్గుతో తల వాల్చేసుకుంది విజయలక్ష్మి. ఆమె మొహం అస్తమిస్తున్న సూర్యునిరంగులో కలసిపోయింది.

కొద్దిసేపట్లో తేరుకుని "నేను వచ్చేటప్పటికి మీరు ఎవరికోసమో ఎదురు చూస్తున్నారు" అంది తల వేరొకవేపు తిప్పుకుంటూ.

"లక్ష్మికోసం"

"ఎవరా లక్ష్మి" ఆతృతతో అడిగింది విజయలక్ష్మి.

"మీ కే" చిలిపిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు సుబ్బారావు.

మళ్ళీ వోడిపోవటమామెవంతే అయింది. "కొంచెం మాట్లాడుతే చాలు, మగవాళ్ళు ఎంతి చనువు తీసుకుంటారు!" అనుకుని మనస్సులో ఆశ్చర్యపోయింది విజయలక్ష్మి. పైకిమాత్రం మౌనంగా వూరుకుంది. అతను కూడ ఆమె మాటలకోసం ఎదురు చూస్తున్నానికకే మాట్లాడకుండా కూర్చున్నాడు.

నిముషాలు గడిచిపోతున్నాయి. వచ్చిన దగ్గర్నుండి ఆమె నుంచునే సాగిస్తోంది సంభాషణంతా.

ఇక మౌనం భరించలేక "ఎంతసేపని అలా నుంచుంటారు. అలా పోయి యిసుకలో కూర్చుందాం రండి" అన్నాడు సుబ్బారావు లేచి నుంచుంటూ.

ఆమె అతన్ని అనుసరించింది. ఇద్దరూ నడుస్తూ కొంతదూరంపోయి యిసుకలో కూర్చున్నారు. త్రోవలోకూడా ఎవరూ మాట్లాడలేదు.

"ఏమండీ!"

"ఆ"

"బోటనీ ఆనర్సులో వున్న లక్ష్మి తెలుసా మీకు?"

"ఏ లక్ష్మి" అన్నాడు సుబ్బారావు పరాకుగ.

"ఇంకా యే లక్ష్మివుంది. మొన్న బుధవారం మీరు ఎవరికైతే ఉత్తరం వ్రాసారో ఆ లక్ష్మి. ఇంకా నంగనాచిలాగ మాట్లాడుతున్నారే, యిందాక ఆ లక్ష్మి తనే స్వయంగ చెప్పిందిలెండి మీ ప్రేమాయణమంతా! ఇప్పుడు మీ మొహమే చెప్తోంది" అంది మూతి ముడుచుకుంటూ.

ఇప్పటికిగాని యీ లోకంలోకి రాలేదు సుబ్బారావు. ఇప్పుడామె చెప్పిందంతా అర్థమైంది. ఆమె ముఖకవళికల్ని చూసి "ఇంకా యేం చెప్పిందో చెప్పండి" అన్నాడు విరగబడినవ్వుతూ.

విజయలక్ష్మి చిన్నబుచ్చుకుని "నవ్వండి. ఇంకా నవ్వండి. మీకు నవ్వులాటగానే ఉంటుంది. అదంతా నిజమే నన్నమాట. ఛీ ఛీ మోసపోయాను" అంటూండగానే ఆమెకంఠం బొంగురుబోయింది. తల క్రిందకు దించేసుకుని గుటకలు మింగుతోంది. ఆమె కనులలో నీరు సుళ్ళు తిరిగింది.

"క్షమించండి. మీరు పొరపడుతున్నారు. లక్ష్మి ఎవరనుకున్నారు. నాకు దూరపు బంధువు. వరుసకు చెల్లెలవుతుంది. మీరింకా ఆ ఉత్తరం కథ యేమిటని నమ్మటం లేదన్నమాట" అన్నాడు నొచ్చుకుంటూ.

విజయలక్ష్మి తల పైకెత్తి "నిజంగానే?" అని సంతోషంతో అతనికళ్ళలోకి చూసింది. ఆమె చెక్కిళ్ళమీదుగ రెండు కన్నీటిబిందువులు జారిపడినై.

"అరెరె. మీరు యేడుస్తున్నారెందుకు. ఇలా అవుతుందనుకుంటే నేనలా ప్రవర్తించేవాడ్నే కాదు." అని గభాల్ను కన్నీటిని తన చేతితో తుడిచేశాడు.

విజయలక్ష్మి ఉలిక్కిపడి వెనక్కు తగ్గింది. "నేను బయటపడిపోయాను. అతనికి చనువు యేర్పడేటట్లు చేశాను" అని గొణుక్కుంది. కాని అవి పెదాలు దాటలేకపోయినై. అయిదు నిముషాలు, పది నిముషాలవుతున్నాయి. కాని ఎవ్వరూ మాట్లాడటం లేదు.


విజయలక్ష్మి హఠాత్తుగ లేచి "వెళ్దాం పదండి. చీకటిపడింది" అంది యిసుక దులుపుకుంటూ.

"ఊహూ, అలాకాదు. మీరు క్షమించానంటేగాని కదల్టానికి వీల్లేదు" అన్నాడు, తలవంచుకుని.

"అదేమిటండీ, మీరేం చేశారు. నేనే పొరబడ్డాను. మీరే నన్ను క్షమించాలి."

"అది లాభంలేదు, కూర్చోండి. మీరలా అంటే వెళ్ళటానికి వీల్లేదు" అని గబాల్ను ఆమె చెయ్యిపట్టుకు లాగాడు. ఆమె దానికి సిద్ధంగా లేకపోవటంవలన యిసుకలో అతనికి దగ్గరగా పడిపోయింది. సుబ్బారావు తను చేసినపనికి సిగ్గుపడ్డాడు. కొద్దిసేపు యిద్దరూ మాట్లాడలేకపోయారు.

సుబ్బారావు యిసుక దులుపుకుంటూ లేచి



చిత్రకారుడు: ఆర్. సత్యనారాయణ (కడప)

ఉత్తరం

నుల్నుని "సరే వెళ్దాం పదండి" అన్నాడు.

"పదండి"

అప్పటికే రోడ్డుమీద జనసంచారం తగ్గిపోయింది. ఇద్దరూ నిశ్శబ్దంగా రోడ్డు చేరుకున్నారు. కొద్దిసేపు రోడ్డుమీద ఒకళ్ళనొకళ్ళు చూసుకుంటూ నిల్చుండి పోయారిద్దరూ.

"గుడ్ నైట్" అంది విజయలక్ష్మి హఠాత్తుగా.

"గుడ్ నైట్!" అప్పుడే అక్కడకు చేరినబస్సు దగ్గరకు పరుగెత్తుతూ అన్నాడు సుబ్బారావు.

* * *

ఆరోజు భాస్కరు, సుబ్బారావు సినిమాకనే వచ్చారుగాని బజార్లో పనుండటంచేత ఆలస్యంగా చేరుకున్నారు. హడావుడిగా దగ్గరకు వెళ్ళారు. రెండు టిక్కెట్లు తీసికొని మెట్లమీదకు పరుగెత్తారు. అప్పటికింకా పిక్చరు మొదలుపెట్టలేదు.

"అతనేనే" అని కమలతో చెప్పినవ్వింది విజయలక్ష్మి. అప్పుడే సీట్లో కూర్చోబోతున్న సుబ్బారావు "ఎక్కడ్నుంచి రా భాస్కర ఈ ఫ్లాష్!" అని వెనక్కు తిరిగి "ఓహో మీరా" అన్నాడు విజయలక్ష్మిని చూసి.

అదే సమయంలో వెనక్కు తిరిగిన భాస్కర్ "అక్కాయ్ నువ్వా" అన్నాడు కమలను చూసి.

సుబ్బారావు, విజయలక్ష్మి ఆశ్చర్యంగా చూశారు భాస్కర్‌ను, కమలను.

"అవునేవిజయా. ఇతనే మా బాబాయిగారబ్బాయి భాస్కర్" అంది కమలనవ్వుతూ.

"ఈ మేనండి మారూమ్‌మేటు కమల" అని పరిచయం చేసింది విజయలక్ష్మి సుబ్బారావు ముహంలోకి చూస్తూ.

భాస్కర్, సుబ్బారావుల సీట్లవనకాలే ఆడవాళ్ళిద్దరిసీట్లూను. సినిమా మొదలైంది. సుబ్బారావు తలవెనక్కు తిప్పి విజయలక్ష్మి వంక చూస్తున్నాడు. వారిద్దకళ్ళు చీకట్లో కూడ ఏదో అర్థంకానిభాషలో మాట్లాడుకుంటున్నాయి.

"ఒరేయి సుబ్బారావు సినిమాచూస్తున్నావట్రా" అన్నాడు భాస్కర్.

"ఊ" అన్నాడు సుబ్బారావు తల తిప్పకుండానే.

"మరిందాకట్నుంచీ వెనక్కు తిరిగేవున్నావ్."

"ఊ"

"ఊ, యేమిట్రా నీమొహం" అన్నాడు భాస్కర్ విసుక్కుంటూ.

"ఊ"

చుటుపక్కల వున్నవారంతా పక్కుమన్నారు. విజయలక్ష్మి తలవంచుకుని ముసిముసినవ్వులు నవ్వుకుంటూంది. వెంటనే తనపరిస్థితి నర్థంచేసుకున్న సుబ్బారావు సినిమా చూడటంలో నిమగ్నుడయ్యాడు.

సినిమా అయిపోయింది. సినిమా హాల్ ఆవరణంతా రణగొణధ్వనితో నిండిపోయింది. రిక్షావాళ్ల కేకలు మారుమ్రోగుతున్నాయి.

నలుగురూ బయటకొచ్చి ఆవరణలో నుంచున్నారు. భాస్కర్ రిక్షాతీసుకొస్తానని వెళ్లాడు. సుబ్బారావుకమలతో ఏవో కబుర్లుచెప్తూ, అప్పుడప్పుడూ విజయలక్ష్మివంక చూస్తున్నాడు. కొద్దిసేపాగి భాస్కర్ ఇంకా రాలేదేమోఅని అతను వెళ్లినవైపెళ్ళాడు.

"ఏిం భాస్కర్ను శనివారం సాయంత్రం హాస్టలుకు రమ్మనవే కమలా" తనమొహం కనపడకుండా ఎటో చూస్తూ అంది విజయలక్ష్మి.

"భాస్కరొక్కడేనా" అంది కమల నవ్వుతూ.

"ఛా, పోవే. నీ పరిహాసానికి వేళాపాళా లేదు." కోపాన్ని నటించించి విజయలక్ష్మి.

అప్పటికే మగవాళ్ళిద్దరూ రిక్షాతో అక్కడకు చేరారు.

వాళ్లనుచూసి విజయలక్ష్మి రిక్షాలో ఎక్కేసింది.

"సుబ్బారావుగారూ, శనివారం సాయంకాలం భాస్కర్‌తో మీరుకూడా మాహాస్టలుకురండి" అంది కమల రిక్షా నెక్కుతూ.

"ఎందుకూ" అన్నాడు సుబ్బారావు విజయలక్ష్మిని చూస్తూ.

"విజయాదేవి గార్నడగండి."

"సరేవస్తాలెండి" సుబ్బారావు నవ్వుతూ అన్నాడు.

"ఏరా, ఎప్పట్నుండి సాగుతోంది ఈ వ్యవహారం? ఆరోజు లైబ్రరీనుండి వెంబడించావు అప్పట్నుండేనా? ఏమ్మందు పెట్టావురా ఆ అమ్మాయికి నీవల్లో పడింది." భాస్కర్ త్రోవలో అడిగాడు.

సుబ్బారావు ఆ ప్రశ్నకు సమాధానమివ్వకుండానే "బస్సువస్తోంది త్వరగా నడవరా" అన్నాడు.

* * *

శనివారం సాయంకాలం నాలుగున్నర గంటలవుతోంది. భాస్కర్ సుబ్బారావులు చేరుకునేటప్పటికి హాస్టలంతా గోలగోలగా వుంది. కొందరు విద్యార్థినులు అప్పుడే యూనివర్సిటీనుండి వస్తున్నారు. నీటుగ అప్పటికే విజిటర్సురూములో చాలామంది విద్యార్థులు చేరారు. కొందరు విద్యార్థినులు వారితో మాట్లాడుతూ కూర్చున్నారు.

భాస్కర్, సుబ్బారావులు విజయలక్ష్మికి కబురుపంపారు. అప్పటికే వీళ్ళకోసం ఎదురుచూస్తున్నారేమో వాళ్లు వెంటనే వచ్చారు.

"గుడ్ ఈవెనింగ్ సుబ్బారావు గారూ" గదిలోకి వస్తూనే అంది కమల.

"హల్లో వెరీ గుడ్ ఈవెనింగ్"

"ఇక్కడ చాలా గోలగా వుంది. అలా

బీచ్‌కి పోదాంరండి." అన్నాడు భాస్కర్. నలుగురూ నెమ్మదిగా బీచ్ వైపు నడిచారు. త్రోవలో భాస్కరొక్కడే అప్పుడప్పుడు మాట్లాడుతున్నాడు. మిగిలిన ముగ్గురూ ఎవరి ఆలోచనల్లో వాళ్లుండిపోయారు. నలుగురూ బీచ్ రోడ్డు చేరుకున్నారు. ఆరోజు బీచ్‌లో అక్కడక్కడ ఒకళ్లిద్దరు తప్ప పెద్ద జన సంచార మేమీ లేదు. వాతావరణం చాలా హాయిగావుంది. ఆకాశంలో మేఘాలు గుంపులు గుంపులుగా జేరినాయి. సముద్రం మీదినుండి చల్లటిగాలి వీస్తూంది.

"అలా పాంబీచ్ వరకు నడుద్దామా?" అంది కమల. విజయలక్ష్మి సుబ్బారావు అక్కడే కొద్దిసేపు కూర్చుంటామన్నారు. అందుచేత కమల పాంబీచ్ వైపు నడిచింది. భాస్కరామె ననుసరించాడు.

"విజయలక్ష్మిగారూ" నెమ్మదిగ పిలిచాడు సుబ్బారావు.

"ఊఁ"

"అలాపోయి బీచ్‌లో కూర్చుందాంరండి" అన్నాడు సుబ్బారావు దారితీస్తూ.

"పదండి. కాని వొకషరతు. ఇకమీదట మీరు నన్ను పేరుపెట్టి పిలవండి. మీకంటె నేను చిన్నదాన్ని మీరునన్ను అండీ, గిండీ అని పిలువకూడదు" అంది అతన్ననుసరిస్తూ.

"సర్లెండి"

"అరె. మళ్లీ అలాగే పిలుస్తున్నారు. మీరలా పిలుస్తూంటే నాకు చాల చిన్నతనమేస్తుంది" నవ్వుతూ అంది విజయలక్ష్మి. అతను కూడ ఆమెతో శ్రుతి కలిపాడు.

కొంచెం శుభ్రమైనచోటు చూసి ఒకరి ప్రక్కనొకరు కూర్చున్నారు. సుబ్బారావు సముద్రం వేపు చూస్తూ యేదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. ఆమె తలవంచుకుని ఇసుకలో యేవో పిచ్చిగీతలు గీస్తోంది. ఇద్దర్నీ ఒకటే సమస్య పీడిస్తోంది. ఇద్దరూ తమ మనస్సుల్లో వున్న భావాలను ఎలా బహిర్గతం చేయడమా అని బాధపడుతున్నారు.

"విజయా" సుబ్బారావు మృదువుగ పిలిచాడు. ఆమెవైపుకు చూపులను మళ్లిస్తూ.

"ఊఁ" అంది విజయలక్ష్మి తలెత్తకుండానే.

"సంక్రాంతి సెలవులు దగ్గర కొస్తున్నాయి."

"అవును"

"మీ ఊరు వెళ్తావా"

"ఆ"

"ఛ! ఏమిటా సమాధానాలు. ఆ, ఊఁ అని. నీకు అంతకంటె మాటాడటం రాదా? లేక మాట్లాడట మిష్టంలేదా నీకు? ఇష్టంలేనిదాని వింతదూర మెందుకు పిలిపించావు?" అన్నాడు సుబ్బారావు విసుగు ధ్వనించేస్వరంతో.

"ఏమిటండీ ఆమాటలు. మీరంటే నాకు యిష్టంలేదన్నానా నేను. ఇష్టం లేకపోతే నేనిక్కడ మీతో వంటరిగా కూర్చొనేదాన్నేనా" అంది విజయలక్ష్మి రుద్ధ కంఠంతో.

"ఛా, అదేమిటి విజయా. నీకు కొంచెం రోషం తెప్పించి మాట్లాడిద్దామనుకున్నాను. అంతే" అని ఆమె మొహంలోకి చూడ్డానికి ప్రయత్నించేడు.

ఇప్పటివరకు తలవంచుకునే సంభాషణ సాగించింది విజయలక్ష్మి.

"ఇందాకట్నుంచీ ఆయనే మాట్లాడుతున్నాడు. ఇంతవరకు నేను సరిగ్గా మాట్లాడనే లేదు. ఇంకా మాట్లాడకపోతే ఆయనేమనుకుంటాడు" అని మనస్సులో అనుకుని తలపైకెత్తి "మీరు విజయా అని పిలుస్తూంటే నా శరీరంలోని ప్రతిరక్తబిందువూ పరవళ్లు తొక్కుతోందండీ" అని అతనికళ్ళలో కొకసారి చూసి తల దించేసుకుంది విజయలక్ష్మి.

సుబ్బారావు నవ్వుతూ చూపులు కలపటానికి ప్రయత్నించేడు. ఇద్దరికీ చాలాచనువు ఏర్పడినట్టనిపించింది.

"సెలవుల కెప్పుడు వెళ్తావు విజయా?"

"వచ్చే శనివారం."

"వెళ్లేటప్పుడు అడ్రసిస్తావా?"

"ఎందుకూ?" సాగదీస్తూ అంది విజయలక్ష్మి తలెత్తకుండానే.

"ఎందుకేమిటి ఉత్తరాలు వ్రాయనా" ఆమె చేతిని చనవుగా తన చేతిలోకి తీసుకున్నాడు సుబ్బారావు.

"ఉత్తరాలు వ్రాయతగిన విషయాలేమున్నాయి మనకు" అతని మొహంలోకి చూసి చిలిపిగా నవ్వింది విజయలక్ష్మి.

"సరేగాని, నన్నెందుకు పిలిపించావు" ఆమె చెయ్యి కొద్దిగ నొక్కుతూ అడిగాడు.

"నేను చెప్పితే ఏముంది గొప్ప, మీరే చెప్పుకోండి చూద్దాం."

"ఏమిటబ్బా అది. నాకు తెలియదే" అన్నాడు ఆలోచిస్తున్నట్లు నటిస్తూ.

కొద్దిసేపు చెప్పనా వద్దా అని ఆలోచించింది. చివరకు ఎలాగైతేనేం క్రిందకు చూస్తూ "మీ...మీ...హృ...దయంలో"—

సుబ్బారావు ఆమెచెయ్యి వదిలేసి, తన రెండు చేతులతోను ఆమె మొహాన్ని బలవంతాన తనవైపు తిప్పుకొని యేమిటన్నట్లు చూసాడు ఆమె కళ్ళలోకి.

నా...కు...కొద్ది చోటివ్వగలరా" అని నక్కుతూ నక్కుతూ పూర్తిచేసి తల వదిలించుకుంది విజయలక్ష్మి.

సుబ్బారావు మౌనంగా అవతలివేపు తిరిగి కూర్చున్నాడు.

"ఏమండీ" అంది విజయలక్ష్మి కొద్దిగ తల పైకెత్తి.

ఈసారి తనలో తాను నవ్వుకుని వూరుకున్నాడు సుబ్బారావు.

"మాట్లాడరేమిటండీ" కొద్దిగ కటిన స్వరంతో అని, మళ్ళీ వెంటనే "ఇంతకుముందు నేనుమాట్లాడలేదని,ఎందుకు పిలిపించావనడిగారు. ఇంతదూరం వచ్చింది మీరు మాట్లాడకుండా కూర్చోడానికేనా? అలా అయితే మీరు ఇంతదూరం రావటమెందుకు? లేక ఇష్టంలేదా? అది చెప్పటానికి యింత ఆలస్యం దేనికి? అందుకనే మగవాళ్ళను నమ్మవద్దన్నారు" అని తన మనస్సులోని ఉక్రోషమంతా వెళ్ళగక్కిందివిజయలక్ష్మి కోపంతోను, దుఃఖంతోను ఊగిపోతూ.

"ఇంతలోనే అంతకోపం దేనికి? నీవు కోపంలో ఎలా వుంటావో చూద్దామనుకున్నాను. అంతే" అని ఆమె మొహం దించేలోపునే తన రెండు చేతుల్లోను దగ్గరకు తీసుకున్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"ఛీ. అతను అలా ప్రాధేయపడుతూంటే నేనంత కోపంతో మాట్లాడానేమిటి" అని మనస్సులో అనుకుని సిగ్గుపడింది విజయలక్ష్మి.

ఆమె మొహంపై వేడిగా తగిలింది అతని శ్వాస. వెంటనే చుట్టూ ఒక్కసారి పరికించి వెనక్కు తగ్గింది విజయలక్ష్మి.

అతను కూడ కొంచెం దూరంగా జరిగి "అవసరమైతే తల్లిదండ్రులను ధైర్యంగా ఎదుర్కొనగలవా విజయా?" అని అడిగాడు ఆమె కురులు సర్దుతూ.

"ఆ. మీరు నా చెంతవుంటె ఎంత పనయినా ధైర్యంగా చేయగలను. కాని ఆ అవసరం రాదు. మా నాన్న చాలా మంచివాడు" అంది చీరకొంగును వేలిచుట్టూ తిప్పుకుంటూ.

"ఇంకా తీరిగ్గా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారేమిటి. చీకటిపడి చాలాసేపైంది. లేవండి" అన్నాడు అప్పుడే అక్కడకు జేరిన భాస్కర్. కమలకూడ అతనితోనే వుంది.

(52-వ పేజీ చూడండి)

ఇద్దరు స్నేహితులు కలసి చదువుతున్నారు.

రాము : నా ఇంగ్లీషు పుస్తకము ఎక్కడ ఉందిరా? కనబడటములేదు.

గోపాల్ : అరేయ్! నీకు కళ్ళున్నాయట్రా!

రాము : నాకళ్లు ఉన్నవి, లేనివి నీకు కళ్ళు కనుకవుంటే తెలుస్తుందిరా!

నిడుమోలు వెంకటేశ్వరప్రసాద్
(గోపన్నపాలెం)

ఆరోగ్యము

నిత్యజీవితంలో "ఎల్లర్జీ"

గత వ్యాసంలో ఎల్లర్జీని గురించి కొంత తెలుసుకున్నాము. ఎల్లర్జీకి కారణం ఏదో ఒక ఎల్లర్జెన్. అది యిదమిత్థము అని నిర్ణయించడం కష్టం. ఎవరికి వారే అనుభవమును బట్టి దానిని నిర్ణయించుకోవాలి. కనీసం ఈ వస్తువువల్ల వస్తున్నదేమోనని సందేహం కలిగేంత వరకయినా పరిశీలించాలి, అప్పుడు ఆ వస్తువును, అతిస్వల్పమైన మోతాదులో కొన్ని చర్మ పరీక్షలకు వినియోగిస్తే దాని వలననేనని నిశ్చయించడానికి వీలుంటుంది. ఏదో ఇంజక్షనో, ఔషధమో తీసుకున్నాము ఎల్లర్జీ వస్తే, అందుకు తగిన చికిత్స చేయడం తేలిక. కాని ఆహారవస్తువులలోనో, పరిసరములలోనో శీతోష్ణాది పరిస్థితుల మార్పులోనో ఎల్లర్జీ యేర్పడితే అది గమనించడం చాలా కష్ట సాధ్యమయిన విషయం.

ఎల్లర్జీ రావడాన్ని గురించి చాలా అభిప్రాయములు ఉన్నవి. ఎల్లర్జెన్-ఏంటి బాడీల కలయికవల్ల ఇది ఏర్పడుతుందని కొందరు భావిస్తున్నారు. మరి కొందరు టిష్యూలు ఉన్న జీవకణములలో ఎల్లర్జెన్-యాంటి బాడీల సంయోగంతో యేర్పడిన మార్పులవల్లనని భావిస్తున్నారు. చర్మమునకు అపాయం కలిగి, అందులో అంతరాయం ఏర్పడ్డప్పుడల్లా "హిస్టమిన్" అనే పదార్థం శరీరంలో ఏర్పడుతుందని శాస్త్రజ్ఞులు కనుక్కున్నారు. ఒకొక్కప్పుడు పని చేస్తున్న కండరములలోనూ, అసలు శరీర కార్యక్రమము వల్లా కూడా ఈ వస్తువు ఉత్పత్తి కావచ్చునని మరి కొందరు భావిస్తున్నారు. ఏమయినా చర్మానికి శరీర ధాతువులకూ అపాయం కలిగినప్పుడూ, ఎల్లర్జీ కలిగించే ఎల్లర్జనులు శరీరంలో ఏదో విధంగా ప్రవేశించినప్పుడూ, శరీరంలో షాక్ ఏర్పడుతుంది. టెంపరేచరు నార్మల్ కన్నా తగ్గిపోవడం, విపరీతంగా చెమట పోయడం, కేపిలరీలు హఠాత్తుగా విస్తరించి, రక్తం పోటు పడిపోవడం ఇందువల్ల కళ్ళు బైరులు కమ్మడం స్పృహతప్పిపోవడం, హృదయానికి రక్తం సరఫరా చేసే నాళములలో నెత్తురు గడ్డకట్టి హృదయమే ఆగిపోవడం, మరీ విపరీత పరిస్థితులలో మరణమే సంభవించడం జరగవచ్చును. ఏ పాటి అపాయానికి, ఏ వ్యక్తిలో ఎంత హిస్టమైన్ ఉత్పత్తి అవుతుందో చెప్పడం సాధ్యం కాదు. కొందరిలో అతి స్వల్పమైన అపాయం చర్మానికి ఏర్పడినా, విపరీతంగా హిస్టమైన్ ఉత్పత్తి అయి షాక్ రావచ్చును. కొంతమంది చర్మంలో ఇంజక్షను సూది దిగంగానే షాక్ రావచ్చును. మరి కొంతమందికి కాలులో ముల్లు గుచ్చుకున్నప్పుడూ, చెయ్యి తెగినప్పుడూ కూడా షాక్ రావచ్చును. భయంకరమయిన పదార్థములు చూచినప్పుడు షాక్ రావడానికి కూడా యిదే కారణమని కొందరు శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. వెయిన్లోకి ఇంజక్షను యిస్తున్నప్పుడు పరీక్షలకు రక్తం తీసి

డా॥ గాలి బాలసుందరరావు

నప్పుడూ, కొందరు కళ్ళు తిరిగి పడిపోతారు. ఒకొక్కప్పుడు ఆపరేషన్ చేస్తున్నప్పుడు చర్మం కోయగానే హిస్టమైన్ విపరీతంగా ఉత్పత్తి అయి నిముషాల్లో, రోగి చనిపోవడం జరుగుతోంది. ఈ హిస్టమైన్, ఎక్కడ ఉత్పత్తి అయిందో అక్కడే ఎక్కువ రియాక్షన్ కలిగించవచ్చును. లేదా రక్తం ద్వారా ఇతర అవయవములలోకి పోయి అక్కడ రియాక్షన్ కలిగించవచ్చును. ఇందులో అతి ముఖ్యములయిన రియాక్షనులు చర్మం దద్దురు ఎక్కడం, శ్వాసనాళములు కుంచుకుని మరీ చిన్నవై, సన్నాయి పీకలో నుంచి గాలి బలవంతంగా ఊదితేనేగాని పోనట్లు అతిశ్రమమీదగాని ఉచ్ఛ్వాస నిశ్వాసములు సాగక, బూరాలోలాగా శ్వాసనాళములు పిల్లికూతలు కూయడం, రక్తంపోటు తగ్గి కళ్ళు తిరిగి మూర్ఛరావడం, టెంపరేచరు తగ్గడం తరుచు జరుగుతూ ఉంటుంది. ఈ హిస్టమైన్ కలిగించే దుష్ఫలితాలను, కిడ్నీ అని పిలవబడే మూత్రకోశముల పైన ఉన్న ఎడ్రినల్ గ్లాండు స్పందనం పోగొడుతుంది. ఆ గ్లాండు స్పందనమును "ఎడ్రినలిన్" (Adrenalin) అంటారు, ఈ మధ్య ఆ గ్లాండు నుండే 'కార్టిజోన్' అనే పదార్థమునుకూడా శాస్త్రజ్ఞులు తయారుచేశారు. ఇది ఇంజెక్షను యిచ్చినప్పుడు ఎంత బాగా పనిచేస్తుందో, నోటితో లోపలకు తీసుకున్నప్పుడు కూడా అంతబాగా పనిచేస్తుంది. ఎడ్రినలిన్ ఇంజక్షన్ ద్వారా గాని పని చేయదు. ఇదిగాక "యాంటి-హిస్టమైన్" (Anti Histamine) అనే వస్తువులను శాస్త్రజ్ఞులు తయారుచేశారు. ఈ మందులు వచ్చాక వీటి సహాయంతో హిస్టమైన్ ఉత్పత్తితో జరిగే ప్రమాదములను చాలా వరకు తగ్గించడానికి వీలుకలిగింది.

అధునిక వైద్యవిధానంలో ఇంజెక్షన్ ద్వారా మందునివ్వడం చాలా పరిపాటి అయింది. ఎంత పరిపాటి అయిందంటే, ప్రతివ్యాధికీ ఒక ఇంజక్షన్ మందు ఉందనీ అది యిస్తే నిముషాలమీదనో గంటలమీదనో వ్యాధి నయమై పోతుందనీ, నూటికి 99 మంది రోగులు విశ్వసించి, చనువున్న 'ఫేమిలీ డాక్టరును' ఏదయినా ఇంజక్షనివ్వండీ, ఈ మాత్రలతో మందులతో ఏనాటికి కుదురును?" అని వేధించే అంత పరిపాటి అయింది. ఒకొక్కప్పుడు యీ చికిత్సాఅత్యవసరమౌతుంది. ఇవి కాక కొన్ని వృత్తి సంబంధములయిన ఆచారములుకూడా డాక్టర్ల ఇష్టంలేకపోయినా ఇంజక్షను లివ్వడానికి హేతువులయినవి.

ఇదికాక అధునిక నాగరికతా జీవితంలో రోగి రోగంతో ఎంతకాలం బాధపడితే అంతనష్టం. కొన్ని వృత్తులవారిలో మరీనష్టం. సినీమాస్టారుకు జ్వరం వస్తే ప్రొడ్యూసర్లకు కొన్ని వేలు నష్టం, గాయకుడి గొంతు బొంగురుపోతే, కొన్ని వందలు నష్టం.. డాక్టరుకు జ్వరంవచ్చి ఆస్పత్రికి వెళ్ళకపోతే రోజూ వచ్చే ఆదాయం రాకపోగా, విసిగి డబ్బిచ్చే రోగులు ఇంకొకర్ని చూసుకుంటారేమోనని భయం యేర్పడి డాక్టర్లే ఇంజక్షన్లు తీసుకొంటారు. ఇదికాక, "ఇంకొకరు రెండిజక్షనులు ఇచ్చి రెండు రోజుల్లో వ్యాధి నయంచేశారు. ఈయన ఊరికే తాత్సారం చేస్తున్నాడు" అని రోగులు అనుకొని పోతారేమో ననే భయంవల్లకూడా డాక్టర్లు ఇంజక్షను విధానం అవలంబిస్తారు. పూర్వకాలంలో, ఇంజక్షన్లు ఇచ్చినప్పుడు ఈనాడు ఉన్నన్ని, రియాక్షనులు ఉండేవి కావు. "నెంబరు 7 సాల్వర్సన్, నుంచుని ఒక డజను పుచ్చుకొన్నానోయ్. మనశరీరం ఇనపశరీరం" అని కొందరు ఘనంగా చెప్పుకుంటేవారు కూడా. ఆనాడు ఎల్లర్జీ అనేది పుస్తకాల్లో చదవడమే గాని కన్సల్టింగు రూముల్లో, జీవితంలోనూ కనపడేది కాదు. ఈనాడు. 'ఎల్లర్జీ' – 'ఏనా ఫైలాక్సిస్' అతి తరుచుగా కనిపిస్తున్నది. ఇందుకు కారణాలు చాలా ఉన్నవి. ఆహారంలోపాలవల్లనో, అభ్యాసములలో మార్పులవల్లనో మానసికవ్యాధులవల్లనో, నిరంతరం మెదడు ఒత్తిడిలో ఉండడంవల్లనో ఇలా జరుగుతున్నదని తోస్తుంది. హానికర పదార్థములు తమలో ప్రవేశించినప్పుడు, మానవశరీర ధాతు

వులు త్వరగా అపాయంపొంది, హిస్టమై న్ను ఎక్కువగా ఉత్పత్తిచేయడం ఇందుకు కారణమని ఊహించడానికి వీలు కలుగుతున్నది. ఈనాడు ఇయోసినోఫిల్ అధికమై బాధపడేవారు చాలా తరుచుగా కనిపిస్తారు. ఒకప్పుడు నిముషాలలో మరణోన్ముఖుడయిన రోగిని మృత్యు దంష్ట్రిలనుంచి కాపాడిన 'ఇంజక్షన్' విధానం ఈనాడు కూడా ఎన్నో కోట్లమందికి అతిత్వరితంగా ఆరోగ్యం ప్రసాదించే ఇంజెక్షన్ విధానం, ఒకప్పుడు వైద్యుడికి, రోగి కృతజ్ఞతను, మంచికీర్తిని, పారితోషికాన్ని సమకూర్చి రోగికీ వైద్యుడికీమధ్య ఉండే సంబంధం మధురమూ పవిత్రమూ చేసిన ఇంజెక్షన్ విధానం, ఈనాడు. ఎల్లర్జీ-ఏనాఫైలాక్సిస్ అధికమైపోయినందున హానికరంగా పరిణమించింది. ఆపరిస్థితి ఏర్పడగానే సంవత్సరములుగా కష్టించి, సేవించి, నిర్మించుకొన్న వైద్యుడి కీర్తిప్రతిష్ఠలు క్షణంలో మంటగలిసిపోయే పరిస్థితులు యేర్పడుతున్నవి. ఈ పరిస్థితికి కారణం డాక్టరు లోపమూ, అశ్రద్ధ, అజ్ఞానమూ మాత్రమేనని తెలియనివారు భావిస్తున్నారు. అల్లా భావించి అతిదుఃఖకరంగా ప్రవర్తిస్తారుకూడా. దుఃఖ విహ్వలులయిన వారికోపం అర్థంచేసుకోగలిగిందే! ఈవిషయమైన పరిజ్ఞానం రోగులకూ వైద్యులకూమధ్య ఉండేసంబంధాన్ని అభివృద్ధి చేస్తుందని ఆశించి ఎలర్జీని గురించి ఇంతవిపులంగా వ్రాశాను. ఎల్లర్జీ నోటితో మందులుతిన్నా వస్తుంది. కాని యింతతీవ్రంగా రాదు. తేలు కుట్టినవారికి నోవొకైన్ (Novocaine) అనే మందుఇంజక్షన్ద్వారాయిస్తే మరుక్షణంలో ఆబాధతగ్గి రోగి నవ్వుతూ ఇంటికిపోతాడు. కాని ఒక్కొక్కప్పుడు ఇందువల్ల ఎల్లర్జీ ప్రమాదంవచ్చి ఏమైనా జరగవచ్చును.

కొంతమంది కేవలం తేలుకాటుతో మరణించడం ఎల్లర్జీవల్లనే. అనేక పాములకాట్లు కలిగించే దుష్ఫలితములకు, వాటివిషతీవ్రత కన్నా, కాటువేసినప్పుడు ఉత్పత్తిఅయిన హిస్టమైనూ, విషం శరీరంలో జీవకణములలో మార్పుకలిగించినప్పుడు ఉత్పత్తిఅయిన హిసమైనూ ఎక్కువ కారణమని కొంతమంది ఊహిస్తున్నారు. కొన్ని సర్పవిషములు స్వయంగా ధాతునాశనశక్తికలవే. కాని, హిస్టమైన్ చేష్టకూడా అధికమేనని విశ్వసించవచ్చును. ఒళ్లుకాలిన కొంతసేపటికి 'షాకు' వచ్చి కొందరు మరణించడంకూడా హిసమైన్వల్లనే. ఇవన్నీ నిత్యజీవితంలో జరిగే సంఘటనలు.

టీకాలు వేసినప్పుడు వేక్సీనియా అనే వ్యాధి వస్తుంది. వేక్సిన్వల్ల వచ్చే వ్యాధి గనక అది వేక్సీనియా అని పిలవబడుతున్నది. టీకాలు వేసిన చోట దద్దురు ఎక్కడం ఒళ్లంతా తడపర రావడం, జ్వరం, డోకులు విరేచనములు ఇవన్నీ వేక్సీనియా లక్షణాలే. ఇదివరకే గజ్జి, ఎగ్జిమా వంటి చర్మవ్యాధులున్న వారిలో ఇది యింకా విపరీతంగా ఉంటుంది. ఇదీ వోకవిధమయిన ఎల్లర్జీయే. టీకాలువేసిన పిల్లల రసి అంటుకొని కొందరిలో వేక్సీనియా ఏర్పడుతుంది. కొందరిలో అసలు టీకాలు పొంగనే పొంగవు. ఇవన్నీ హిస్టమైన్ ఉత్పత్తిలో మానవ దేహములలో ఉన్న భేదాలనుబట్టే జరుగుతుంది.


శరీరంలో గాయం అయినప్పుడు, ఆ గాయంలోకి టెటనస్ క్రిములు ప్రవేశించి, టెటనస్ రాకుండా ఏంటి టెటానికి సీరమ్ ఇంజక్షనుగా ఇస్తారు. ప్రతి ఆస్పత్రిలోనూ నిత్యమూ కొన్ని వందలమందికి యిస్తారు. దద్దుర్లు ఎక్కడం, జ్వరం రావడం తరుచుగా జరుగుతుంది. కాని కొందరిలో ఇంకా ప్రమాదకరములయిన షాక్ లక్షణములు ఏర్పడవచ్చు. ఒకప్పుడొక భువనైక సుందరికి సూది గుచ్చుకుంటె డాక్టరు యీ సీరం యిచ్చాడు. దాంతో ఆమె ముఖం అంతా వాచి ఉబ్బి వికృతమైపోయింది. ఎన్నాళ్లకూ అది తగ్గలేదు. ఆమె ఆ డాక్టర్ని నిందించింది. అంతకుముందే సౌందర్యారాధకుడయిన ఆ డాక్టరుతన్నుతానే నిందించుకుంటున్నాడు. రోజులు గడిచినకొద్దీ యీ బాధ అధికమైపోయింది. చివరకు టెటనస్ వ్యాధి లక్షణములు ఒకమాటు తను చదువుకుని, ఆమెకు చదివి వినిపించాడు. "ఇందువల్ల అంత భయంకరమూ ప్రమాదకరమూ అయిన ఆ వ్యాధిరాకపోవచ్చునుగా" అని యిద్దరూ అనుకున్నారు. ఇదే ఏ సినీమా స్టారుకో జరిగితే ఎన్ని లక్షలు నష్టం వస్తుందో ఊహించలేము. కాని, మహాభయంకరమైన మరొక ఆపదనుంచి తప్పించడానికి, అతి సకృత్తుగా ఏర్పడే ఆపదను భరించక తప్పదనుకొంటే ఒకరొకరు నిందించుకోడం తప్పుతుంది.

ఇదే పరిస్థితి డిఫ్తీరియాసీరం ఇచ్చినప్పుడూ యేర్పడవచ్చును.

ఈ విధంగా నిత్యమూ ఎల్లర్జీ పిశాచం కొంతమందిని అంతో యింతో బాధిస్తూనే ఉంది.

ఏ చర్యలు మానవ సౌకర్యములకూ ప్రాణరక్షణకూ అవసరమౌతున్నవో, ఆ చర్యలు ప్రాణభీతికీ, అపాయానికీ కారణం కావడం మన నాగరికతలో పెద్దలోటు. ప్రమాదం లేని ప్రయోజనం సాధించడమే మానవ విజ్ఞానానికి మహదాశయంగా పెట్టుకుంటే ఈనాడు జరిగే అనేక దుష్ఫలాలు, దుస్సంఘటనలు, ఇంతగా జరగవేమో ననిపిస్తుంది. ★





మగువల నేర్పుతో మగవారి మార్పు

"వివాహానంతరం ప్రతి స్త్రీ, తన భర్తకు, అత్తవారింటి ఆచారాలకు అనుగుణంగా నడుచుకుంటే ఏ చిక్కూ ఉండదు. భర్తను ఆనందపరిచి, అతని అభిమానం చూరగొనాలి. కొన్నాళ్లకు భర్తకు భార్యే ప్రాణంలా తయారవుతుంది" అంటారు ఈ రచయిత్రులు.

అయితే మగువల నేర్పే మగవారి మార్పుకు కారణం అవుతుందా? అంటే వెంటనే ఎటూ చెప్పలేం. భార్యకు ఎంత నేర్పు, ఓర్పు ఉన్నా మారని మగవారిని ఎంతమందిని చూడటం లేదు? మరి వారి మాట ఏమిటి?

"ఇల్లాలే ఇంటికి వెలుగు" అని ఏనాడో మన పెద్దలే వచించి ఉన్నారు. పదహారేండ్ల వయసు దగ్గరనుండి, ముడుకాళ్ళ ముదుసలి వరకు పగటికలలు కంటూనే ఉంటారు. సాధారణంగా స్త్రీలే ఎక్కువ ఊహాసౌధాల్లో విహరిస్తారు పురుషులకంటె! కోరికలుండటం తప్పా? అని అనుకోవచ్చు. నిజానికి కోరికలు లేని జీవితమే ఉండదు. అయితే ఈ కోరికలు మితంగావుండాలి. ఎందుకంటే కోరికలు పెంచుకోవటంవల్ల కడకు (ఏ కొద్దిమంది గొప్పవారికో తప్ప) కన్నీరే మిగులుతుంది. కన్నీరంటే మగవారికసహ్యం. ఏ మగాడైనా తన అర్ధాంగి చిరునవ్వుతో కష్టసుఖాల్లో సహకరించాలని కోరుతాడు కాని, ఆమె కోర్కెలతో, కన్నీటితో తమ సంసారం నరకం చేయటం సహించలేడు.

చాలామంది యువతులు మాకు ఆమాత్రం తెలియదా! అంత అసందర్భంగా ప్రవర్తిస్తామా? అనవచ్చు. మనలోను వివేకవంతులు విజ్ఞానవంతులు ఉన్నారు కాని, వారికంటే మూఢాచారంతో చదువుచాలించి గృహస్థాశ్రమంలో ప్రవేశించిన కన్నెలు, సామాన్య మధ్యతరగతి కుటుంబీకులు ఎక్కువగా ఉన్నారనవచ్చు.

మనం చిన్నప్పట్నించి మన పుట్టింటిఅలవాట్లకులోనై ఉంటాం. దీనినే మరోలా వివరించాలంటే మగువలు "మా ఇంటి ఆనవాయితీ ఫలానా" అంటూంటారు. వివాహానంతరం స్త్రీ పుట్టింటి అలవాట్లని విడిచి, అత్తింటి అలవాట్ల ప్రకారం ఉండటం అంటే, కొంతకష్టంగానే ఉంటుంది. పూర్వకాలంలో చిన్నప్పుడే వివాహాలు చేసెయ్యటంతో తేలికగా అత్తింటి అలవాట్లు అబ్బేవి.

చందన, ప్రఫుల్లకుమారి

స్త్రీ అత్తింటికి వెళ్ళగానే కొంతవరకు వంటమార్పు చెయ్యాలి. ఒక అమ్మాయికి ఇంగువ వాసనంటేనే సరిపడదనుకోండి. అత్తింటివద్ద ఇంగువలేని భోజనమే సరిపడుః పోతే ఈ అమ్మాయి "నాకు ఇంగువ వేయని భోజనమే కావాలి అని కాని, ఇంగువవేస్తే వంటలన్నీ పాడు కంపుకొడ్తూ అసహ్యంగా వుంటా"యని కాని అన్నట్లయితే ఇంక అత్తా కోడళ్ళ మధ్య పెద్దరాద్ధాంతం జరక్క ఏమి అవుతుంది. స్త్రీ అత్తింటి అలవాట్లు నలవర్చుకోవాలి కష్టమైనప్పటికి. చెప్పటం సులువే చేయటం కష్టం అనొచ్చు మీరంతా! కాని మీరావిధంగా రోజూ అత్తగారితో రాద్ధాంతం జరిపితేమాత్రం ఏం ప్రయోజనం ఉంటుంది! కొన్నేళ్లు గడిచిన తరువాతైనా వారి అలవాట్లననుసరించవలసిందేగదా.

మరో అతిశయం ఆడవారిలో ప్రాచీన కాలంనుండి ఉంది. ఏమిటంటే వివాహమైన వెంటనే భర్త నా మాట వినాలి. నా స్నేహితుల్ని గౌరవించాలి, నా వారిని తన వారిలా చూడాలి అనే కోరిక. అయితే భార్యభర్తయొక్క స్నేహితుల్లో కొంతమంది స్నేహం మానవలసిందని, తనకు నచ్చిన వారితోమాత్రమే స్నేహం చేయాలనే కోరిక వ్యక్తపర్చటంతో ఆయనగారికి తన భార్య సంకుచితదృష్టి కలదనే దురభిప్రాయం ఏర్పడిపోతుంది.

మరో ముఖ్యవిషయం ఏమిటంటే, స్త్రీలు భర్తతో "మా సేరా, శాంతభర్త ఎంతమంచివాడో, మొన్న పండక్కి క్రిస్టల్ సిల్కు చీర తెచ్చాడట, ఎంత బాగుందనుకున్నారు, మీరూ ఉన్నారు!" అన్నదనుకోండి. అప్పట్లో సభ్యతకోసం అతనేమనకపోయినా మరొకతణ్ణి పొగడి తన భర్తను కించపరచే ఈ తరహా స్త్రీలమీద భర్తలకు కోపం రాదూ? అతనిలోమాత్రం ఆ పొగడినతనిమీద ఈర్ష్య కోపం, తనభార్యమీద అసహ్యం కలుగవూ? మనవద్దే మన భర్త మరో యువతి గొప్పతనాన్ని పొగడి మనల్ని న్యూనతపరిస్తే మన హృదయమెంత పరితపిస్తుందో, అటువంటి హృదయం కాదా, భర్తదిమాత్రం. "పొరుగింటి పుల్లకూర రుచట" అన్నారు పెద్దలు, ఇటువంటి తెలివితక్కువపనులు జరక్కూడదనే దృష్టితోనే!


ఒకరికంటె ఒకరు తక్కువనేదృష్టి కలుగనే కూడదు భార్యాభర్తల్లో. ఎప్పుడూ ఒకరిపై ఒకరు అనురాగంతో గృహస్థజీవితం గడపడం అలవర్చుకోవాలి. స్త్రీకి ప్రియముగా

మాట్లాడటమనేది కూడా ఒక కళే. వాక్చాతుర్యముతో సందర్భోచితముగా మాట్లాడితే స్త్రీకి అత్త, ఆడుపడుచులతో కలహాలు వచ్చే ప్రసక్తే ఉండదు. ఇరుగుపొరుగులతో విరోధంకాని, భర్తతో వివాదంకాని వచ్చే అవకాశమూ ఉండదుగా!

చదువుకొన్న వారిలో అవివేకులూ ఉన్నారు! ఉదాహరణకు, మగవారు కట్నం తీసుకోవటం తగనిపనిఅనుకొనేవారే కట్నం తీసుకొన్న యువకుణ్ణే గత్యంతరం లేక వివాహమాడి, తొలినాటినుండి అతనిపై దురభిప్రాయాన్నేర్పరచుకొని, అతనితో విముఖంగా ప్రవర్తించి, అతనికి తనపై అసహ్యం కలిగేంతవరకు, ఒక ఉత్తమ ఆదర్శాన్ని ఆచరించామని ఆనందపడి, మనస్సు విరిగిన మగనిని మార్చుకోలేక, సర్వనాశనమైన అమ్మాయిలు ఎంతమందిలేరు? ఆ చదువుకొన్న యువతి కట్నం పుచ్చుకోవటం ఎంతో అపరాధంగానే భావించింది కాని, వివాహానంతరం తన జీవితాంతం అతడే తనను పోషించవలసివుందని ఎంతవరకు గుర్తించింది?

ఇక పెద్దచదువులులేని అమ్మాయి గురించి ఆలోచిద్దాం. వీరు తాము చదివిననవలలోని హీరోలవంటివారు, సినిమాలో నటులవంటి అందమైనయువకులు, తమభర్తలవాలని కలలు కంటారు. జీవితం ఊహాలోకాల్లో విహరించినంత సులభమైంది కాదు. పుస్తకాల్లో చదివినంత తేలికయింది, సినిమాల్లో చూసినంత సులభమైంది అని భ్రమించి, చాలామంది "కొరివితో తమ తల గోక్కుంటున్నా"రనవచ్చు! అలాంటి కలలుకన్న ఆ అమ్మాయికి ఏ అందవిహీనుడో భర్తగా లభించాడనుకోండి. హృదయంలో చిత్రించుకొన్న ఆ సుందరుణ్ణి మర్చిపోయి, వివాహమాడిన ఈయన్ని ఎంతవరకు ప్రేమించగలుగుతూంది? భర్తను ఆనందపరచలేక, తనమనస్సును అదుపులో ఉంచుకోలేక, తనపెద్దలు తనకేదో తీరనిఅన్యాయం చేశారని వాపోతుంటుంది! ఇదెంత మూర్ఖత్వమో ఆలోచించండి. నా స్నేహితురాలు ఒకామె తనకు వివాహంచేయ నిర్ణయించిన వరుడు సుందరుడు కాదని ఇల్లు విడిచి (సినిమాల్లోలా) వెళ్ళిపోయింది. మంచివారిని చెడ్డవారిని గుర్తించలేని ఈ కాలంలో ఒంటరిగా ఆడది ఉండనేసరికి రౌడీలగోల వేరే చెప్పాలా! ఒకమోసకారి మాటలలోపడి మోసపోయి, తుదకు ఆత్మహత్య చేసుకొంది.

ఎప్పుడూ ఇంతే 65 శంకర్



మేడిపండులాంటి అందంకంటే పవిత్రమైన హృదయాన్ని గౌరవించటం నేర్చుకోవాలి స్త్రీలు. యువతి సౌందర్యవంతుణ్ణి ఆశించటం సహజమే. అయినప్పటికీ ఆ విషయమే ముఖ్యంగా భావించి, జీవితం నరకంమాత్రం చేసుకోగాదు! "అందరు అందగాళ్ళనాశిస్తే, సామాన్యుల సంగతేమిటి?"

అసలు చిక్కల్లా పల్లెటూరి వారివద్దా, సామాన్య చదువులవారివద్దే వస్తున్నది. ఎందువల్లంటే నూత్నయౌవనంలో ప్రవేశించిన అమ్మాయిల కోర్కెలకు హద్దుండదు. వీరి మనస్సుకు పెద్దవాళ్ళ కట్టుబాట్లు సుడిగుండాల్లా భయంకరంగా అగుపిస్తాయి! పెద్దలమీద కోపంతో కట్టుబాట్లను వ్యతిరేకించి, ధైర్యంగా నిలచిననాడే తన గొప్పతనం అందరు గుర్తిస్తారనే వెఱ్ఱినమ్మకాలు తలెత్తి, తమంతతామే తమ జీవితాలకు చిచ్చు పెట్టుకుంటున్నవారెంతమంది లేరీ కాలంలో?

ముఖ్యంగా స్త్రీలు గమనించవలసిందేమిటంటే వివాహానంతరం భర్తకు, అత్తింటి ఆచారాలకు, అనుగుణంగా ప్రవర్తించాలి. ముందు భర్తనర్థంచేసుకొని, అతని నానందపరచి, అతని అభిమానం చూరగొనాలి. కొన్నాళ్ళకు భర్తకు భార్యే ప్రాణంలా తయారవుతుంది. అప్పుడు భార్య అభిప్రాయాలను భర్త మీరమన్నా మీరడు. నిరసనలు, నిట్టూర్పు, పట్టుదలా సాధించలేని, మహత్తర కార్యాన్ని ప్రేమ, అనురాగం సాధించగలుగుతాయి.

"మనం మారాలి మగవారిని మార్చాలి" అనే పట్టుదల మగువలలో ఉదయించిననాడు, దుర్గుణాలనే తెలియుంచు తెరలను సంఘంనుంచి తొలగించ వచ్చున , నిస్సంకోచంగా చెప్పవచ్చు. ★

పాకశాల

ఫౌరంగ్ అనేది బెంగాలీ పిండివంట. ఇది చెయ్యటానికి కొంచెం కష్టమైనా రుచిగా ఉంటుంది.

కావలసిన వస్తువులు: ఒక శేరు మైదా పిండి, దోసెడుకి కాసిని తక్కువగా మొక్కజొన్నలు, పావుశేరు శనగపిండి, సోలెడు పంచదార, చిటికెడు ఉప్పు.

తయారుచేయు విధము :— మొట్టమొదట మైదాపిండి, మొక్కజొన్నలు కలిపి, తగినన్ని నీళ్ళు పోసి నానబెట్టాలి. మరీ పల్చగా కాకుండా ముద్దలా అయ్యేట్టు కలపాలి నీళ్లు. రెండు గంటలుసేపు నానాక, మెత్తగా రుబ్బాలి. మొక్కజొన్నలు బాగా నలిగేట్టు చూడాలి. అంతగా నలగకపోతే, మొక్కజొన్నలు వేయించి పిండిగొట్టి మైదాపిండి, నీళ్లల్లో కలపాలి. ఎలాగైనా మెత్తగా ఉంటే చాలు. పంచదారలో ఒక్కచుక్క నీళ్ళుచల్లి పొయ్యిమీద పెట్టాలి. బాగా పాకం వచ్చేవరకూ గరిటతో కలియబెట్టాలి. పాకం వచ్చింతరువాత పావుశేరు శనగపిండి వేసి కలిపి సిద్ధంగా ఉంచుకోవాలి. మొక్కజొన్నలు, మైదాపిండి కలిపి రుబ్బి వుంచుకున్న ముద్దలో చిటికెడు మెత్తని ఉప్పు కలపాలి. సాధ్యమైనంతవరకూ ఉప్పు తక్కువ కలిపితే మంచిది. ఎక్కువైతే వంటంతా పాడైపోతుంది. రుబ్బి ఉంచుకున్న ముద్ద శనగపిండి కలిపిన పాకంలో కలిపిన చిన్న బిళ్లలుగా చేసుకోవాలి. పొయ్యి మీద మూకుడుపెట్టి, నెయ్యిగానీ, డాల్డాగానీ తగినంతవేసి బాగా కాగిం తరువాత ఈ చేసివుంచుకున్న బిళ్ళలను దాన్లో వేసి వేయించుకోవాలి. దోరగా వేగిం తరువాత తీసెయ్యాలి.


ఇవి డబ్బాల్లోపోసి, జాగ్రత్తగా వుంచుకుంటే, పది, పదిహేను రోజులవరకూ నిలవ కూడాఉంటాయి. పెద్దవాళ్లకు మధ్యాహ్నంపూట ఫలహారాలుగా పెట్టవచ్చు. పిల్లలేడ్చినప్పుడు పెడితేమంచిది. ఆరోగ్యంకూడాను.

సి హెచ్. రంగనాయకమ్మ

★







జాకెట్టు చేతులకు, చీరఅంచులకు డిజైన్

వై. రమారమణి (సరసింగరావుపేట)

వనితా వాణి



తల్లులకు సలహా

21-12-60 ఆంధ్ర వారపత్రికలో సోదరి జి. శ్రీనాథకుమారి వ్రాసిన "అమ్మాయి తప్పింది" అనే వ్యాసం చాలా బాగుంది. రచయిత్రి చాలమట్టుకు ఆడపిల్లలు (పరీక్షలలో) తప్పడానికి కారణం గృహపరిస్థితులు అన్నారు. ఇది సత్యదూరం కాదనే నా నమ్మకం కూడా. "మా అమ్మాయి కాలేజిలో చదువుచున్నదని" పదిమందితో చెప్పే తల్లిదండ్రులు ఈ వ్యాసాన్ని చదివి ఆడపిల్లలకు చదువుకోనేందుకు తగిన అవకాశం కల్పిస్తారని తలుస్తాను.

పి. కుసుమకుమారి (ఏలూరు)

* * *

"అమ్మాయి తప్పింది" అన్న వ్యాసం బాగా వ్రాశారు. ఏ సంగతైనా ఇరుగుపొరుగులకే కావాలి. ఆడపిల్ల బాగా చదువుతోందంటేనే చాలమంది స్త్రీలు ఈర్ష్యగా మాట్లాడుతారు. అందులో వారికి కలిసివచ్చేదేమీ లేదు. ఈ రోజులలో ఆడపిల్లలకు కూడ చదువు వుండాలి.

సి. హెచ్. కృష్ణవేణమ్మ (కాకినాడ)

* * *

21-12-60 పత్రిక వనితాలోకంలో ప్రకటించిన "అమ్మాయి తప్పింది" వ్యాసము చాలా బాగుంది. జి. శ్రీనాథకుమారిగారు లోకములో సహజముగా జరిగెడి సంఘటనను అతిచక్కగా విమర్శించినారు. సహజముగా ఒక అమ్మాయి చాలా బుద్ధిమంతురాలగా ఉండి మంచి మార్కులు తెస్తూ దురదృష్టవశాత్తు కొన్ని కారణాల వల్ల పరీక్ష తప్పిన చుట్టుపట్ల అమ్మలక్కలందరూ ఆ అమ్మాయి మరల పరీక్ష వ్యాసయ్యేవరకూ సూటిపోటిమాటలతో చాలా బాధపెడ్తూ వుంటారు. అదే వాళ్ళ అమ్మాయిలు పరీక్ష తప్పినట్లయితే పరీక్ష సమయాన్న జబ్బు చేసిందనో, లేక వేరే ఇతర సాకులతోనో సానుభూతి ప్రదర్శిస్తారు.

కూరం సుభద్ర (హుసపేట)

* * *

అభిప్రాయ భేదములు

'వనితావాణి శీర్షిక'ద్వారా అనేక సోదరీమణుల అభిప్రాయములు తెలుస్తాయి. 'వనిత'లు తమ అభిప్రాయములను తెల్పుట మంచిదే; కాని తమ అభిప్రాయములు మాత్రము సమంజసమని, ఇతరులవి అసమంజసమని తెల్పుట బాగాలేదు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి, ఒక్కొక్క అభిప్రాయముంటుంది.

ఒకే వ్యాసము, కొందరికి నచ్చుతుంది· కొందరికి నచ్చదు. అదంతా వారిఇష్టాయిష్టములపై ఆధారపడి వుంటుంది. ఒక 'సోదరి' అభిప్రాయం మీద మరొక 'సోదరి' వ్యాఖ్యానిస్తే; ఆమె ఎంత బాధపడుతుంది? కనుక ఇక మీదటనైన, 'సోదరీమణులు' ఇతరులను వ్యాఖ్యానించకుండా, తమ అభిప్రాయములను మాత్రము తెలియచేసిన బాగుండును.

ఎ. ఎస్. పద్మావతి (పలమనేరు)

* * *

'కొన్నిరోజులనుండి వనితాలోకం వ్యాసాలు అనుకున్నంతగా బాగా లేవు. అనేకరంగాల్లో ముందుకు రావటానికి స్త్రీలకు తెలియవలసిన విషయాలు యేమీ వ్రాయుట లేదు. ఇకమీదట అత్తలు కోడళ్ళు అని యెంతసేపటికి మనల్ని మనము యేకిపెట్టుకోవటమే అవుతున్నది. ప్రతిస్త్రీ ఒక ఇంటి అత్త ఒక ఇంటి కోడలు అవుతుందన్న విషయం అందరికి తెలిసినదే. మంచివ్యాసాలు వ్రాసి ఇకమీదట వనితాలోకానికి వన్నె తెస్తారని అనిస్తున్నాను. శ్రీనాథకుమారి గారికి నా హృదయపూర్వక అభినందనాలు.

కొత్తపల్లి లలిత (ఒంగోలు)

* * *

చందూరి సుగుణగారూ ! వనితావాణిలో మీ వుత్తరం చూశా. మీ టోపి చిన్నదిగా రావడానికి రెండే కారణాలయి వుండాలి. మీరు బాగా సన్నటి వూలునైనా తీసుకుని ఉండాలి, లేదా మీ అల్లిక మరీ బిగుతు అయినా అయి వుండాలి. మీకు నేనిచ్చిన సైజులో, టోపి రావాలంటే, మామూలు స్వెట్టరు వూలు (బేబీ వూలు కాదు) తీసుకోండి. మిగతాఅంతా ఇదివరకులాగే అల్లండి. టోపి పెద్దదిగా వస్తుంది.

డి. విశాలాక్షీరావు (మసూరి)

★

హరివంశము

వధూరాపర్వము — 15

తద్భార్యలెల్ల నరుగుదెంచిరి, అప్పుడు :-
కరతాడనముల జన్గవల పై లత్తుక
చట్టులు చటిచిన చాడ్పుదోప
దెగిరాలు హారమౌక్తికములు నశ్రుబిం
దువు లేర్పఱుపరాక దొందడింప
నెండెడు వాతెర నెసగు తాంబూల ర
క్తిమ శోకవహ్ని గ్రక్కెడు తెఱగుగ
దూలెడు పయ్యెద దుఃఖాంబునిధిలోన
గడలు చందంబున గడలు కొనగ
వీడి వెన్నుల ప్రేలెడి వేణులోలి
వెలసి కాలాహి నిభములై సొలుపుజూప
బొదవు మూర్ఛల డెందంబు దిగులుకొలుప
నలత కొలదికి మిగిలె నయ్యంగనలకు॥

—హరివంశము

అప్పుడు కంసమాతకు ఎక్కడలేని దుఃఖము పుట్టుక వచ్చింది. ఆవిడ వేపమానయైపోయింది. తాను తన కన్నకడుపునకు జననాత్ పూర్వమే శాపం ఇచ్చింది. కాని చంపలేదు. హతిమార్చలేదు. అప్రేమ అట్టిది. ఆ బీజము పరపురుషబీజమే కావచ్చు. తన యందు ఆధానము చేయబడినది. తనదియైనది. తన రక్తముచేత, మనస్సుచేత, పెంచబడినది. ఇప్పుడు మృతమై, శోభతరగిన చంద్ర బింబమునుపోలి రాలిపోయినది. ఆమె ఆదుఃఖముతో "దేవకీ! దేవ తోపమ! నా పుత్రుడు ఎక్కడ! నా సుతుడు ఎక్కడ" అంటూ రోదూయమానమై అరిచినది. ఆమె పరమముదుసలి. ఒక్క పుత్రుడు సంహారింపబడిన దుఃఖముచేత మాత్రమేగాక, బహు పుత్రనష్టము వలన ఆగతమైన దుఃఖమువలన సముద్రములోని పగిలిపోయిన నౌక వలె వేపమానయై భృశము కదిలిపోయినది. దేవకి ఆమెను పట్టు కొన్నది. రోహిణీ యశోదలు వెంటరా, కంసుడు పడివున్న ప్రదేశమునకు తీసుకొనివచ్చినది. దేవకికూడ ఇప్పుడు పరమ దుఃఖిత. ఆమె, కంసునియందు నెరపిన - సౌదర్యము అటువంటిది. అతడు దుష్టుడై తనయందు చేయరాని అపచారము చేసినాడు. అయినను తాను అతనియందు సౌదర్యముసే నెరపినది. అతని సుఖ మునే వాంఛించినది. కంసుడుమాత్రము దేవకియందు అతిమాత్ర మైన గౌరవమును చూపిన రోజులు ఎన్ని లేవు? దేవకికి ఆ కడచనిన రోజులు జ్ఞాపకమునకు వచ్చినవి. తన పెండ్లియైన క్రొత్తలో కంసుడు తన్ను, తన భర్తను రథముమీద ఎక్కించుకొని విలాస విహారములకు తీసికొనిపోయిన రోజులు జ్ఞాపకమునకువచ్చినవి. తన్ను అత్తవారియింటికి పంపునాడు, ఆ కంసుడు తనకుచేసిన మర్యాదలు, తనకు ఇచ్చిన అరణములు జ్ఞాపకమునకు వచ్చినవి.

కంసుడు కంసవతి ఆదిగాగల తనచెలియళ్లయందు ఇంతటి ప్రేమ' ఇంతటి గౌరవము చేయలేదు. తనయందే చేసినాడు. తన్ను 'లఘు స్వస' అని ప్రేమతో పిల్చెడివాడు. "దేవకి మా లఘుస్వస!" అని చుట్టములతో, బంధువులతో చెప్పెడివాడు. వాడు ఇప్పుడు లేడు. వానిని లేనివానిని నాగర్భమే చేయవలెనా? అనుకొన్నది దేవకి. ఆమెకు దుఃఖము పట్టరానిది అయిపోయినది.

కంసునిభార్యలు ఆ రంగవాటమున పడివున్న అతనిశరీరము చుట్టునుచేరి ఘోరంగా విలపిస్తున్నారు. గతాయుష్కుడై తమ నాథుడు, ఇప్పుడు మహీశయానుడై నిద్రపోతున్నాడు. ఇతడు బ్రతికి వుండగా క్షితినాథుడు. ఇప్పుడు ఆ క్షితిమీద ఒరగి, అదియే తల్ప ముగా దీర్ఘనిద్రపోతున్నాడు. ఆ నిద్రను మాడగా వారు భరించ లేకపోయినారు. మృగపతిని కోల్పోయిన మృగములను పోలి విల పించారు. హతౌజుడు, హతబాంధవుడు అయి మహాబాహుడైన కంసుడు, తమ అత్మలకు హంసుడు, హతుడై పోయినాడు. తమ శృంగారజీవితములు హతములై పోయినవి. పూర్వము తమకు ఎప్పుడైనను ప్రణయకోపములు వాటిల్లగా, కలహములు పుట్టగా, వరుడు, తలకువలె విచేష్టలకు పాల్పడిన తమ్ము, రతి ప్రియభాషణములతో సేదతీరుస్తూ ఉండేవాడు. ఇప్పుడు ఎవ్వరు తమ్ము అట్లా సేదతీరుస్తారు? ఎవ్వరు తమ్ము రతిసంసర్గలాలసంగా మర్యాదచేస్తారు. అహోబత! మేము ఇప్పుడు విధవలము అను కున్నారు కంసయోషితలు. ఛిన్నమూలంగా కూలిన మహావృక్షాన్ని పోలి కంసుడు, తమకు నాథుడు, భూపతితుడు కాగా, వారు అనాథ లైపోయినారు. ఇప్పుడు వారిస్థితి తోయములులేని సరస్సులలోని పంకజముభాతిగా అయిపోయింది. సౌమ్యమైన ఆత్మనాథుని హృద్య నిశ్వాసమారుతములు సోకి భావములను పొందే అదృష్టం వారికి తప్పిపోయింది. అందమైన కంసునిముఖం బ్రతికివున్నరోజులలో తమ హృదయపద్మములను వికసింపజేస్తూ వుండేది. ఇప్పుడు అది దహనార్క ప్రతిమమై, తమ్ము వాడుపరుస్తున్నది. నాథ! మేము వీరపత్నులమా! నీవు యేమో మహావీరుడవు. వీరవ్రతప్రియుడవు. నీవు కనినచావు, నాథ! మమ్మల్ని వీరపత్నులను చేయునట్టిదిగా లేదు. మమ్మల్ని ఎంతగా హీనలను చేసిపోయినావు. ఇటువంటి దుస్థితిలో మమ్మల్ని వదిలి, రాజశార్దూలుడవునీవు, పశ్చిమ ముఖ ప్రయాణ నిష్ఠితుడవైనావు! మేము ఏమిపాపం చేసుకున్నాము— అంటూ వారు విలపించారు.

వారిని కంసమాత ఓదార్చలేకపోయింది. దేవకి ఓదార్చలేక పోయింది. రోహిణి ఓదార్చలేకపోయింది. ఉగ్రసేనాది యదు వృద్ధులు, రామకృష్ణులు ఆదిగాగల యాదవకుమారులు ఓదార్చలేక పోయినారు. అస్తిని పట్టడమే కష్టముగావున్నది. ఆమె వట్టి అమా యకురాలు. ఇట్టి కష్టమును భరించగలస్థితి ఆమెకులేదు. ఆమెకు తన నాథుని రూపం ఇప్పుడు శోభతరిగి కన్పించగా, దుఃఖం తలనునుకలై పోయినది. "నాథ! నీ చెవులు ఇట్లా శూన్యాలై వున్నవేమి! రమణా! వికుండలమై నీ యీ గండస్థలం ఏమి? ప్రభు! నీవు సతతము కుండల

ప్రియుడవు. నీముఖము స్వామి! అకుండలములు లేక శోభించడంలేదు. నీగూడా! నీ కిరీటం ఏమైంది! సర్వరత్న విభూషితమైన నీ కిరీటం ఏమైంది నాస్వామి! అర్క సమప్రభమైన ఆ కిరీటాన్ని నీవు ధరించ లేదేమి ప్రభు! నీవు లోకాంతరగతుడవై పోయినావా! నీ అంతః పుర జనాన్ని ఏమిచేసి పోయినావు? సాధ్వులు, ప్రియభోగములలో అవంచితలుఅయిన ఈ కలత్రవ్రాతాన్ని దీనలను, విధవలనుచేసిపోయి నావా? ఈ దీనలకు ఇక కర్తవ్యం ఏమని ఉపదేశిస్తున్నావు? ఈ కాలం దుర్మార్గమైంది. సపత్నివోలెవచ్చి, స్వామి! నిన్ను మానుండి ఎత్తుకుపోయింది. మేము ఏమి పర్యాయకర్మలు చేసినాము? అమ్మా! కంస మాత! వదినే! దేవకీ! మీకు గౌరవస్థానీయుడైనవాడు, నాథుడు ఏమైపోయినాడు! దీర్ఘ నిద్రపోయినాడు! తల్లీ! దేవకి! నీవు దేవతోపమవు. నీవు మీ అన్నగారిని లేపుతల్లీ! ఆయన పట్టి నిద్రపోతున్నాడు. నీవు లేపితే లేస్తాడు. వదినలు దుఃఖవశమున సోషిల్లిపోతున్నారని చెప్పవమ్మా! మామీద ఆమాత్రము దయ చూపవమ్మా" అంటూ వలవలా దుఃఖించింది.

దేవకి భళ్లున గోలపెట్టింది. ఇంత మందికి వైధవ్యాన్ని తెచ్చి పెట్టిన దుర్భరమైన గర్భం తనది కావడం ఆమెకు విచారాన్ని కల్గించిందో! ఆమె శుచాదీన అయిపోయింది. తాను ఏమి చేయగలదు. అప్పుడు ప్రాప్తి ఆగుబ్బుగా ఏడుస్తూ ఇల్లాఅన్నది: నా మనోరమణ! గోపాలసింహము కోపించి వెల్వడి నిన్ను నేడు గజేంద్రునిభంగివధించి వేసింది. నామనోనాథ! యాదవేంద్రానలం అఖిలమైన జవంతో నిన్ను సామాన్యమైన మహీజముమాడ్కి నేల వ్రాల్చింది. నామనోహార! వాసుదేవాంభోధివారి ఉద్వేలమై నిన్ను నేడు దీవికైవడి ముంచివేసింది. నామనస్వా! దేవకీసుతవజ్రి దేవతలు అలరేట్లు నిన్ను కొండ క్రియ నేడు నిహతుణ్ణిచేసింది. హా! మనోనాథ! హా వీర! హా మహాత్మ! హా మహారాజ! నీవిట్లు హతుడవు కాగా, మేము బ్రతుకుతున్నాము. మాకన్న కఠినలు ఇంకా ఎవ్వరున్నారు! స్వామి! నీవు బ్రతికివున్న రోజుల్లో సుఖైధితంగా జీవితం సాగి పోయింది. ఇప్పుడు అనుచితమైన దుఃఖం మాకు శిక్షగా విధించి పోతున్నావా! విధవలమై ఈ జీవితాన్ని ఎట్లా గడపను! ప్రభూ! స్త్రీలు చారిత్రలుబ్ధులు. పతికన్న వేరే పరాగతిలేదనుకునే వాళ్లు. ఇప్పుడు నీవు లేక మాగతి ఛిన్నమైపోయింది! కృతాంతుడు, దేవకీ గర్భరూపంలో మాకు ఈ ఇక్కట్లు తెచ్చిపెట్టాడు. దేవకీ! వదినా! తల్లీ! కంసమాత! అమ్మా! రోహిణీ! మా అవస్థను ఏమని నిందించు కోము. భగవంతుడు ఒక్క ప్రాణాన్ని హరించి, ఇంతమందిని ఇట్లా అడవిపాలు చేసివేశాడుగదా! తండ్రీ! దేవకీనందనా! ఏమి పనిచేసినావయ్యా! నీవు పుట్టిన నక్షత్రం చెడ్డది. అది మేనమామకు ప్రాణాపాయకరమైంది. నీ పుట్టిన రోహిణీ నక్షత్రాన్ని నేను నిందిస్తున్నాను." ఇక ఆమె మాటాడలేకపోయింది. పతిమీద పడి గొల్లున గోలపెట్టింది. అస్తికి ప్రాణమే వున్నట్లులేదు. తక్కిన కంసుని భార్యలు మూర్ఛ కూరినట్లు, అతని శరీరముపై పడి రోదన మాత్ర చేష్టితంగా, పరిదేవనం చేస్తున్నారు. దేవకి ఏమీ తోచలేదు. వారిని ఎట్లు ఓదార్చవలెనో తోచలేదు. ఆమె కంస పత్నులను దరిసింది. అస్తిని ఒడిలోనికి తీసుకున్నది. ప్రాప్తిని బుజగించింది. "వదినా! కంసునకు నేనుచేసిన అపకారం ఏమిటి? అతని క్షేమాన్ని కాంక్షించిగదా, నా ఆరుగురి బిడ్డలను అతని చేతుల్లో పెట్టివేశాను. ఈ బిడ్డనుమాత్రము ఈయనన్నానా! అది నా చేతి లోని పనికాకపోయింది. దేవతల ఇష్టాన్ని నేను ఏమీచేయలేక పోయినాను. నన్ను ఏమిచేయమంటారు! నాబిడ్డను కంసుడు కష్ట పెట్టినాడని, బాధపెట్టినాడని ఒక్కసారి అయినా, ఎవరితోనైనా అన్నానా! వానికర్మము అది. నేను అందుకు ఎట్లా బాధ్యురాలను అనుకున్నాను. కంసుని క్షేమంకోసం నేను ఏమిచేయలేదు! ఆరుగురు బిడ్డలను, కన్నవారిని కన్నయట్లు, కంసుని కత్తికి బలిపెట్టాను. నేను తల్లినా! వదినా! నేను తల్లినా! కంస! కంస! నీవుక్షేమంగా వుండాలని, కడుపుకోతనుగూడా భరించాను. ఇంతకన్నా ఏసోదరి, ఏసోదరునికి ఎక్కువచేసింది. కంస! నీలఘుస్వస, దేవకి, శుచాదీనయై నిన్ను ఇప్పుడు సంబోధిస్తున్నది. ఒక్కమాట మాట్లాడు!

హరివంశము

వదినలు ఇంతమంది నీకోసం శుభాదీనలై పరిదేవనం చేస్తున్నారు. అమ్మ నీయీ దీర్ఘనిద్రను చూచి మ్రాన్పడిపోయింది. తండ్రి ఉగ్రసేనుడు ఘోరంగా దుఃఖిస్తున్నాడు. కంస! అన్నా! చూడు. మీ బావగారు కన్నపుత్రుణ్ణి తెచ్చారు. నీకత్తికి బలివేయగా తెచ్చినారు. లే! ఇదుగో కంసహంత అని దేవతలు చెప్పిన నా అష్టమ గర్భము! ఇదుగో నీచే పలుబాములు పడిన ఆనదశిశువు! నీకు భయపడి అజ్ఞాతవాసంచేసిన భగవంతుడు! కంస! నామాట నీకు విన్పించడములేదా! నామాట నీకు విన్పించడములేదా! వదినల పిలుపు నీ చెవికి ఎక్కడములేదా! అమ్మ ఆత్మవేదనము నీమనస్సుకు రావడములేదా! లేవవేమి! కంస! లేవవేమి!"

ప్రాప్తిఅన్నది: వదినె! ఇంకా ఎక్కడి మీ అన్న! ఇంకా ఎక్కడి కంసమహారాజు! మమ్మల్ని వైధవ్యంలో ముంచి, మధురను వైధవ్యంలో ముంచి వెళ్ళిపోయినాడు. మేము ఏదో సముద్రంలో పడిపోయినట్లు అయిపోయినాము. కంసమహారాజ! నీవువినా మాకు ఇంకా రక్షకులెవ్వరు! మమ్మల్ని ఈ శోకహ్రదంలోంచి రక్షించేదిక్కు ఎక్కడ! ఇంతవరకు నీవు దిక్కుగా బ్రతికినాము. నీ అంకంమీద క్రీడితములు చేసినాము. నీతోసహా కాలంగడిపినాము. ఒక్కక్షణంలో నీవు లేకుండాపోయినావు. మనుష్యులగతి పరమ అనిత్యమైంది. ఓయి! మానద! మేము ఇప్పుడు బలహీనులము అయిపోయినాము. విపన్నులము అయిపోయినాము. ఒక్కరి దుష్కృతిం చేత మేము ఇంతమందిమి విధవలము అయిపోయినాము. నీవో స్వర్గంలో రతిప్రియులాలసుడవు, స్వచ్ఛంద విహారం చేస్తున్నావు. కామవశలమైన మమ్మల్ని ఇందర్ని ఇట్లా నట్టడివిలో వదిలి పోవడం నీకు ఏమి న్యాయం? అనాథలమై కురరీ విహంగములను పోలి విలపిస్తున్నాము. జగన్నాథ! నాథ! మానద! ఒక్క ప్రతివాక్యం పల్కరాదా! మా తండ్రి జరాసంధుడు నీచేత విజితుడు కాగా, నిన్ను వరించి వచ్చామే! ఆ రక్తకళత్రములను, మమ్మల్ని, ఇప్పుడు నీవు సమాశ్వాసించరాదా! ప్రభు! మమ్మల్ని ఏమి అనుకొని నీవు పరలోకవరస్త్రీలను కామించి, తరలిపోయినావు. మహాభాగ! నీ యీ గమనం దారుణంగా వుంది. ఓయి! భూరిద! ఏ కారణంచేత నీవు మా ఆర్తనాదాన్ని చెవిని పట్టించుకొనడం లేదు.! వీరుడా! ఏ కారణంచేత ఈ నీభార్యలను, శుచాదీనలను, వదిలిపోయినావు! ఊర్ధ్వదైహికమైన ఈ నిష్కారుణ్య యాత్రకు ఎందుకు పూనుకున్నావు? స్త్రీలకు అపతిత్వం ఎంత ఘోరమైనదో తెలియనివాడవా? వారికి ఇందులో శ్రేయం అంటూ లేదని ఎరుగవా? ఓయి! నిష్కరుణుడా! ఎందుకు నువ్వు మమ్మల్ని వదిలిపెట్టి పోతున్నావు? స్వర్గంలో స్త్రీలు నీకు మాకన్న మనస్సుకు వచ్చారా? మాట్లాడవేమి! స్వామి! మాట్లాడవేమి! మేము ఏమి పాపం చేసుకున్నాము!"


కంసుని భార్యలు తలోవిధంగా పరిదేవనం చేస్తున్నారు. కొందరకు ఆ కంసుడు మానవమాత్రుడు కాదు. అట్టివాడు ఒక నరుని చేతుల్లో చనిపోవడం వారికి ఆశ్చర్యాస్పదం గాక, హృదయ విదారకమైన విచారాన్ని గూడా కల్పనచేస్తున్నది. ఈ జగత్తులో నీకు ఎదురులేరే! స్వామి! నీవు ఒక మానవమాత్రునిచేత ఎట్లా నిహతుడవైనావు అని వాపోతున్నారు. నీవు యక్షులతో సంయుగం ఆచరించినావు. దేవతలతోడి పోరులో దేవాధిపుణ్ణి విక్రమవ్యవహారం నుంచి తొలగబెట్టినావు. వార్ధిశు గేహంలో వెలుగొందుతున్న సమస్తవసుమణి సందోహాన్ని చూరాడినావు. నీవు అమర్త్యప్రాయుడు. నిన్ను మనుష్యమాత్రుడు ఎట్లా కూల్చగల్గినాడు. మా

మాంగళ్యములను ఎట్లా త్రెంచగలిగినాడు—అంటూ ఆగుబ్బుగా దుఃఖించారు. స్వామీ! నీవు ప్రభువవై నేల నాల్గు చెరగులు అంకెకు తెచ్చుకున్నావు. నేల నాలుగు చెరగుల రాజులు నీకు అధికనమ్రులై తమ సొమ్ములంతకట్టునిచ్చి బ్రతకగల్గారు. అట్టినీవు, భూపసింహుడవు, ఒక్క గోపబాలకునిచేతిలో ఎట్లు చిక్కినావు? చాలెడు వాడవని, ఎన్నడును చావును, చేటును బొందనివాడవని, నీప్రాపులకు దోయిలొగ్గుట అతిభాగ్యమురొక్క ఫలమని మనస్సులోనమ్మి, మేము సౌఖ్యాలసలీలతో వుండగా, అమ్మక చెల్ల! అది అంతయు నీవు బొంకుకాగాచేసి పోసినావు. ఈ ఆండ్రకు ఇంకా దిక్కేమిటి? అంటూ పరిదేవనం చేశారు. దేవకల్పుడవైన నీకు, వ్యాప్తవీర్యుడవైన నీకు, ఈ దృశమైన ఘోరమరణం ఎట్లా సంప్రాప్తమైనది—అని విలపించారు. నాథుడా! నీవు పడిపోగా మేము వికవలము అనిపించుకుంటున్నాము. అప్రమత్తుడవైన నిన్ను ప్రమత్తుడైన కృతాంతుడు ఇట్లా శ్రీకృష్ణరూపంలో సంహరించడం మా కర్మంకాక ఏమిటని గోలపెట్టారు. నిన్ను ఇట్లా భూమిమీదపడి వుండగా చూచిన మా కళ్లు ఎందుకు మురిగిపోవడం లేదు అని ఏడ్చారు. హానాథ! హా మహారిపుహానికరణధుర్యశౌర్య! హానిజవంశైక ఆనందప్రద! మేము అనదలమైపోయినాము. మా విలాపం నీవు ఆలించడంలేదు. మేము ఏమైపోతాము అని హాహాకారాలు చేశారు.

అప్పుడు ప్రాప్తి అత్తగారిని చూచి ఇట్లా అన్నది: అక్కటా! మహారాజ! మీ తల్లి ముదుసలి. నీమీద అగ్గలముగ అర్మిలిపెట్టుకొన్నది. అలఘుచరిత్ర! ఇక ఈ తల్లి అటమటకు అంతు ఏమిటి? గుర్తు ఏమిటి? గురుజనప్రీతిచేయమి నీకు గుణమా! ఆ తల్లిని చూడు! ఆమె వదనం ఎండిపోయింది. కన్నుల అశ్రుతతుల మునుగుతున్నది. నీ కోసం కడుపుమంటతో అటమటించిపోతున్నది. కంసమహారాజా! బదులు పలుకవేమయ్యా!" కంసమహారాజు బదులు పలకడం లేదు. కంసమాత అప్పుడే అక్కడికి వచ్చినదానికివలె "నా తనయుడు ఎక్కడ! వినమ్రసురాసురమర్త్యలోకుడు నా కుమారుడు ఎక్కడ? ఉద్గీతపరాక్రముడు నా కంసుడు ఎక్కడ? కీడ్వడి ఎక్కడ వ్రాలినాడు? అస్తి! ప్రాప్తి! నాకు వానిని చూపండి! దేవకి! నా తండ్రిని నాకు చూపించు! నాయనా! కంస! నీవు ఎక్కడ వున్నావు? హా! మహారాజా! ఉగ్రసేనా! వృద్ధాప్యంలో ఎంతటి కష్టం వచ్చిందయ్యా మనకు" అంటూ విలపించింది. నేలమీద శాంతివహించి నిష్ప్రభమైపోయిన కంజాతహితునిపోల్కి పడివున్న పుత్రుణ్ణి చూచింది. అతనిపైబడి కోడండ్రు తనచుట్టూ పొదవి యేడ్వగా తద్దయుశోకాన్ని పొందింది. అంకతలమున పుత్రుని తలగదియించి ఎలుగు త్రొట్రుపడగా ఇట్లా విలాపంచేసింది. "తండ్రీ! కంసుడా! సంసారసుఖములు సర్వము సులభములై వుండగా చిత్తంలో ఒక్కటియు గూడా తలపక ఊర్ధ్వగతికి నీవు ఎట్లా పాల్పడినావు? ఇది నీకు న్యాయమా! ధర్మమా! తల్లితో చెప్పలేదు. తండ్రితో చెప్పలేదు. భార్యలను మదిలో ఎంచలేదు. భృత్యులను ఊహించలేదు. ఊరకే మురిగిపోయినావు. రాజసుతుల విధం ఇదేనా? అక్కటా! వీరవ్రతసుడవు. జగత్తులో వీరుడవని పేరుపొందినవాడవు. ఒక్క యాదవకుమారునిచేత నీపేర్మి అంతా ఎట్లా గోముదక్కిపోయింది. ఇప్పుడు నీ యేలు జనులందరు ఏమైపోతారు! ఇది ఆలోచించలేదు గదా నీవు! ఓయీ! రావణతుల్యశౌర్యుడా! రామునితో సమానుడు కాని వాడు యెవ్వడు నిన్ను ఈ విధంగా చేయగలుగుతాడు? దుర్దమవృష్ణికులోద్భవుడు, ఒక్కడు, నిన్ను ఇట్లా పొరిగొంటాడని పూర్వం కాలావధివేదులైన వాళ్ళు చెబుతూనే వచ్చారు. నాతండ్రీ! ఇప్పుడు నిన్ను చంపినవాడు వాడేనయ్యా! రావణుడు, సర్వలోకాలలోను బలజ్యేష్ఠుడుగా పేరుపొందినవాడు రాక్షసుల సభలో ఒక శ్లోకాన్ని, సాధుసంమతమైనదానిని గీతార్థంగా పల్కినాడట. "ఏవమూర్జితవీర్యస్య; మమదేవనిఘాతినః బాంధవేభ్యోభయంఘోరం; దుర్నివార్యం భవిష్యతి"—అని పల్కినాడట. నా తండ్రీ! నీకు, జ్ఞాతిలుబ్ధునకు, ధీమంతునకు బంధుభయం అధికం అయిపోయింది. అది శరీరాంతకరంగా పరిణమించింది."

ఆమెదుఃఖాన్ని చూచి సర్వయాదవులు దుఃఖించారు. ఉగ్రసేనుడు విచేతసుడే అయిపోయినాడు. ఆమెను చూడగా, కంసుని భార్యలను చూడగా భగవంతునకుగూడా దుఃఖం కలిగింది. ఆయనకు చిత్తంలో కరుణ అంకురించింది. నేత్రములలో అశ్రువులు నిండినాయి. ఇట్టి సద్భావినీ సహస్రాన్ని తీవ్రవైధవ్య దుఃఖంలో ముంచివేసినానే అన్న నిర్వేదం ఆయనలో కల్గింది. కంసమాత భర్తను, ఉగ్రసేనుణ్ణి, విచేతసుణ్ణి సంబోధించి ఏడుస్తూ ఇట్లా అన్నది: ఓయి! ధరణీపాలక! నీపుత్రుణ్ణి చూచినావా? వజ్రపాత నిహతాద్రిక్రియ నేలను వ్రాలివున్నాడు. రూపుచెడి వీరశయన ప్రాపితుడై వున్నాడు. దేవకీనందనుని బాహుస్ఫూర్తివలన మురిగిపోయినాడు. నీ పుత్రుణ్ణి చూచుకున్నావా? ఇప్పుడు ఈ మాధురంబులకు, ఈ శూరసేనంబులకు, ఈ ఆనకంబులకు రాజు ఎవ్వడు! కంసహంత అయిన దేవకీనందనుడు రాజు. వాసుదేవుడు రాజు. మరి రాజ్యములు వీరభోజ్యములు గదా! నీవు ఆ రాజును చూడు. వైరములు మరణాంతములు అని చెప్పు. ఇప్పుడు కంసాపరాధములను అనురోధింపక, తదుత్తర క్రియలకు అనుమతింపవలసిందని విజ్ఞాపనం చేసుకో."

ఉగ్రసేనుడు ఏమీ మాట్లాడలేకపోయినాడు. శుచాదీనుడై మాట్లాడలేకపోయినాడు. అంతలో ఒక అద్భుతం జరిగింది. అంతవరకు ఆకాశచారులు, అంతర్ధానగతులు అయివున్న దేవతలతో, మునులతో వుండి, శ్రీకృష్ణదేవుని పరాక్రమ వ్యాపారాన్ని దర్శిస్తూ వున్న నారదుడు, దేవర్షి అక్కడ అవిష్కృతుడైనాడు. ★



చిత్రకారుడు—వైరమ్ (మద్రాసు)


అక్షయ పాత్ర
ామతి సుబ్రహ్మణ్యం

"తాతయ్యా! తాతయ్యా! నాకో మంచికథ చెప్పవూ...?"

"ఎందుకు చెప్పను నాయనా. ఈరోజున భారతంలోని మంచికథ చెపుతాను. విను." అని కథ చెప్పడం మొదలెట్టాడు. గడ్డంక్రింద చెయ్యి పెట్టుకుని తేరిపారజూస్తూ చెవులు విప్పుకొని వినసాగాను.

"నాయనా! దుష్టచతుష్టయం పాండవులను అరణ్యవాసానికి పంపింది."

"తాతయ్యా! దుష్టచతుష్టయమంటే ఏమిటి?"... అని అడిగాను.

"దుర్యోధన, దుశ్శాసన, శకుని, మొదలగువారిని దుష్టచతుష్టయం అంటారు. వాళ్ళెప్పుడూ చెడ్డపనులే చేస్తుంటారు. అరణ్యంలో పాండవులు సూర్యదత్తమైన అక్షయపాత్రతో బ్రాహ్మణులకూ ఋషులకూ విందులుచేస్తూ కాలం గడుపుతున్నారు నాయనా"

"ఏవిధంగానైనా వారిని నాశనం చెయ్యాలని పన్నాగాలు పన్నుతున్నాడు దుర్యోధనుడు. కర్ణ దుశ్శాసనాదులతో రహస్యాలోచనలు జరుపుతున్నాడు. ఆ సమయానికే దూర్వాస మహర్షి అచ్చటకు వేంచేశారు. సపరివారంగా ఎదురేగి ఆహ్వానించి పూజించాడు దుర్యోధనుడు.

"అతని ఆతిథ్యానికి, పూజకు బ్రహ్మానంద భరితులయ్యారు దూర్వాసులు. ఆ సంతోషంలో "నాయనా! దుర్యోధనా! ఏదేని వరం కోరుకో!" అని అడిగారు.

"వరంకొరకు వేచియున్న దుర్యోధనుడు చేతులు జోడించి, "మహాత్మా! ఇప్పుడు పాండవులు అరణ్యవాసంచేస్తున్నారు. వారంతా భోజనాలు ముగించినపిదప మీరు శిష్యసమేతంగా అతిథిగా వెళ్ళండి. ఇదే నాకోర్కె" అని విన్నవించాడు దుర్యోధనుడు.

"సరేనని వెళ్ళిపోయారు దూర్వాస మహర్షులు శిష్యసమేతంగా. "పాండవులు ఈ కోపిష్టికి సపర్యలు చేయలేరు. అప్పుడు ఈ కోపిష్టి వారిని శపిస్తాడు. వారిపీడ వదిలిపోతుంది" అని దుర్యోధనుడు మదిలో తలపోశాడు.

"అక్కడ అరణ్యంలో పాండవులు భోజనాలు ముగించారు. ధర్మరాజు కూర్చుని పురాణం చదువుతున్నాడు. నలుగురు తమ్ములూ శ్రద్ధగా వింటున్నారు. చేతులు జోడించి ఓమూలగా కూర్చుని వింటోంది ద్రౌపది. ఆ సమయానికే దూర్వాసులవారు శిష్య సమేతంగా అక్కడకు వచ్చారు. పాండవులు ఎదురేగి ఆహ్వానించారు. "త్వరలో భోజనాలు సిద్ధంచేస్తాం. మీరు స్నానజపాదులు ముగించుకొని వేగిరమే రండి" అని విన్నవించాడు ధర్మరాజు.

"దూర్వాసులవారు సమీపాన ఉన్న నదిదగ్గరకు శిష్యసమేతంగా వెళ్ళారు. స్నానాలు చేశారు. ఒడ్డున కూర్చుని జపంచేసికొంటున్నారు. వారి వేదమంత్రాలు ఆకాశాన్నంటుతున్నాయి.



"ఇక్కడ మహాసతి ద్రౌపది చింతించసాగింది. ఒక్కసారిగా ఇంతమందికి ఎట్లు ఆతిథ్యమివ్వడం? అని విచారిస్తూ శ్రీకృష్ణపరమాత్మను ప్రార్థించసాగింది.

"ఓకృష్ణా! ముకుందా! మురారే! ఈ ఆపదనుండి నన్ను రక్షించలేవా ప్రభూ! తొల్లి దుశ్శాసనుడు పేరోలగమునందు అవమానించుచుండ గాచినావు. ఈ ఆపత్సమయంలో రక్షించలేవా!" అంటూ భక్తితో ప్రార్థించింది.

"ద్వారకలో ద్రౌపది దీనాలాపం విన్నాడు గోపికాలోలుడు. వెంటనే ద్రౌపదిముందు ప్రత్యక్షమయ్యాడు. ఆ దివ్యమంగళ విగ్రహమును చూడగనే ద్రౌపది పరమానందభరితురాలయింది.

"చెల్లీ! నాకు చాలా ఆకలిగా ఉందమ్మా; తిరిగి తిరిగి వచ్చాను. ముందు నాకు భోజనంపెట్టు" అని అడిగాడు కృష్ణుడు ద్రౌపది భక్తిని పరీక్షించదలచి.

"అన్నా! నన్నీసమయమందు పరీక్షించుచుంటివా. మా భోజనాలు ముగిశాయి. నా భోజనం కూడా పూర్తయింది. నేను భోజనం చేయడంతోడనే అక్షయపాత్ర ఆహారాన్ని సమకూర్చదుగదా! ఇప్పుడేమి చెయ్యను. అందులో దూర్వాసులవారు శిష్యసమేతంగా ఆతిథ్యానికి వచ్చారు" అని దీనవదనంతో పలికింది బాబూ!"

"తాతయ్యా!" "అక్షయపాత్ర" అంటున్నావే! అదేమిటి? దానివల్ల ఉపయోగమేమిటి?" అని, అడిగాను.

"నాయనా! అక్షయపాత్రంటే అది మనము ఏమికోరుకుంటే ఆ ఆహారపదార్థాలు ఇస్తుంది. అది పాండవులదగ్గిర ఉంది నాయనా"

అని చెప్పి తిరిగి కథచెప్పడం ప్రారంభించాడు.

"ద్రౌపదీ ఈ సమయమందు పరిహాసమా! నాకు బాగా ఆకలిగా ఉంది. ఆ పాత్రను ఇలా తీసుకురా. అందు ఒక మెతుకైనా ఉండక పోదు. అని సమాధానమిచ్చాడు" గోవర్ధనధారి.

"ఖిన్న వదనంతో పాంచాలి లోని కరిగింది. పదార్థవిహీనమయిన అక్షయపాత్రను తీసుకువచ్చింది. కృష్ణుని చేతిలో ఉంచింది. చేతులు జోడించింది.

"అందులో ఓమూల ఆకుకూర పదార్థంతాలూకు ఒక పత్రం అగుపడింది. దానిని తీసికొని నోట్లో

వేసికొన్నాడు శ్రీకృష్ణుడు "ఈ పత్రంతో విశ్వాత్ముడైన పరమేశ్వరుడు సంతృప్తిచెందుగాక!" అని పలికాడు. అక్కడే ఉన్న, నకుల, సహదేవులను కేకవైచి అతిథులను తీసుకురమ్మన్నాడు.

"నకుల సహదేవులు నదీతీరం వైపు వెళ్ళారు. తీరాన జపంచేసుకుంటూన్న దుర్వాసుల శిష్యులకు ఆయాసము, తేన్పులు రాసాగాయి. వారికి కంఠంనిండా, ఊపిరాడకుండా భోజనంచేసినట్టుంది. అప్పుడు వారు దూర్వాసులవారితో ఈ విధంగా పలికారు.

"గురువర్యా! మాకిప్పుడు భోజనంచేసినట్టుంది. పాపం. మనకోరకు వారు పదార్థాలు వండుకొని ఉండి ఉంటారు. మనం పోయి భోజనము చేయకపోతే ఆ సత్యమూర్తుల భక్తికి మనం నాశంకాకతప్పదు. మనం తక్షణం ఇక్కడనుండి వెళ్ళిపోవుట ఉచితం." అని అంతా ముక్తకంఠంతో పలికారు. దూర్వాసులు సరేనన్నారు. అంతా అక్కడనుండి పలాయనం చిత్తగించారు.

"నకుల సహదేవులు వచ్చి చూచారు. అచ్చట వారికి ఎవరూ కనిపించలేదు. వచ్చి సంగతంతా ధర్మరాజుతో చెప్పారు. వారెప్పుడో హఠాత్తుగా వస్తారని భయపడుతున్నాడు ధర్మరాజు. అప్పుడు కృష్ణుడక్కడకు వచ్చి ధర్మరాజు భుజం మీద తట్టి "బావా! భయపడకు. వారింక రారులే." అని జరిగినదంతా చెప్పాడు.

వారందరూ శ్రీకృష్ణుని వేనోళ్ళ స్తుతించారు. అక్షయపాత్రవల్ల మాంచి మేలే జరిగిందని సంతోషించారు.

"చుశావా! నాయనా! ద్రౌపదీ దేవిభక్తి ఎటువంటిదో! మనం నిర్మలమైన మనస్సుతో దేవుణ్ణి ప్రార్థించిన మనకు అన్నిపనులు సవ్యంగా జరుగుతవి." అని చెప్పాడు మా తాతయ్య!

"చాలా బాగుంది తాతయ్యా నీవు చెప్పినకథ" అని అన్నాను! అంతలోనే మా అమ్మ "బుజ్జీ! రారా, నువ్వు బువ్వ! తింటవని తీసింది. నన్ను భుజంమీద ఎక్కించుకొని లోపలికి తీసుకువెళ్ళాడు మా తాతయ్య." ★

అలపర్తి వెంకటసుబ్బారావు

ఊరికెళ్ళానమ్మ
ఊరికెళ్ళాను!
బొమ్మకారెక్కి నే
అమ్మమ్మగారి

ఊరికెళ్ళానమ్మ
ఊరికెళ్ళాను!!

అమ్మమ్మ పెడుతుంది
అప్పచ్చులెన్నో!
పుట్టించు తాతయ్య
క్రొత్తచొక్కాలు!!

అత్తయ్య యిస్తుంది
అందాల బొమ్మ!
మామయ్య చెబుతాడు
మంచికథ లెన్నో!!

పిన్ని కోసిస్తుంది
సన్నజాజుల్లు!
బాబాయి చూపించు
మంచి సినిమాలు!!

బొమ్మరిల్లాటలకు
రమ్మనును నన్ను
అత్తయ్య చినకొడుకు
చక్కన్న బావ!!

కలో ఉత్తరప్రదేశ్ వారికన్నా ద్వేషంలేదు. ఆ విధంగానే ఆంధ్ర, ఒరిస్సాలు పొరుగు రాష్ట్రాలు అయినా, ఆ రెండింటి మధ్య స్నేహపూర్వక సంబంధాలే ఉన్నాయి. ఎటొచ్చీ బెంగాలీలు మాత్రమే, బీహార్, ఒరిస్సా, అస్సాం, రాష్ట్రాలలో అప్రతిష్ఠపాలయ్యారు. నిజానికి ఈ పొరుగురాష్ట్రాల వారికి బెంగాలీలపై ద్వేషంలేదు గాని, విశాల బెంగాల్ వాదమంటేనే గిట్టదు.

బెంగాలీల దాష్టీకానికి సరికొత్త ఉదాహరణ బెరుబారి వ్యవహారం. రాజ్యాంగాన్ని అనుసరించి, విదేశాలతో ఒప్పందాలు చేసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికిమాత్రమే ఉన్నది. ప్రధానమంత్రి, తమ మంత్రివర్గం ఆమోదంపొంది, బహిరంగంగా పాకిస్తాన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. శ్రీ నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖా మంత్రిగా ఉన్నవారు బెంగాలీ. ఒప్పందం పూర్తి పాఠాన్ని వెల్లడించటం జరిగింది. అప్పుడు బెంగాల్‌లో ఎవరూ దీనికి అభ్యంతరం చెప్పలేదు. కొంతకాలం తరువాత పార్లమెంటులో శ్రీ మహావీర్ త్యాగి మాట్లా

న్యూఢిల్లీ లేఖ

(13-వ పేజీ తరువాయి)

డుతూ, పార్లమెంటు ఆమోదం పొందనిదే భారత భూభాగంలోని కొంత భాగాన్ని పాకిస్తాన్‌కు బదలీ చేయవచ్చునా? అని అధిక్షేపణ తెల్పారు. ప్రభుత్వం, ఈ అధిక్షేపణ ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఈ వ్యవహారాన్ని యావత్తు సుప్రీమ్‌కోర్టుకు నివేదించింది. సుప్రీమ్‌కోర్టు కొన్ని సూచనలు చేసింది. వాటిని అనుసరించే ప్రభుత్వం బిల్లు తయారు చేసి, పార్లమెంటు ముందు ఉంచింది.

ఈ వ్యవహారం ఇంతవరకు వచ్చాక, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రధానమంత్రిమీద దాడి చెయ్యటం ప్రారంభించారు. ప్రధానమంత్రి జన్మతః పెద్ద మనిషి. ఒక్కొక్క అంశాన్ని వివరిస్తూ, ఎంతో హుందాగా, మృదువుగా డా॥ బి. సి. రాయ్‌కి సమాధానం చెప్పారు. అయితే డా॥ రాయ్ ఏమి చేశారు? ప్రధానమంత్రి గౌరవాన్ని కాపాడేందుకే ఒప్పందాన్ని అంగీకరిస్తున్నామన్నారు. ఉత్తరప్రదేశ్‌లో శ్రీ గుప్తను పైకి తేవడంకూడా ప్రధానమంత్రి గౌరవాన్ని కాపాడటం కోసమే జరిగింది.

అసలు ఈ సందర్భంలో బెరుబారి ప్రజలను సంప్రదించవలసిందని ఒక వాదం బయలుదేరింది. ఒప్పందంవల్ల కొంత భూభాగాన్ని పాకిస్తాన్‌కు వదులుకోవలసివస్తుందని అదిలో న్యూఢిల్లీలో ఎవరికీ తెలియదు. ఇది రాడ్‌క్లిఫ్, బాగీ అవార్డులకు వ్యాఖ్యానం వంటిది మాత్రమేనని అంతా విశ్వసించారు.

* * *

టిబెట్‌లో భారతీయ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న చిక్కులు ఇటీవల పార్లమెంటు ప్రశ్నలకాలంలో వెల్లడి అయినాయి. ఈ వ్యాపారస్తులు బాగా డబ్బు చేసుకున్నారనీ, అందువల్ల వీరికి పునరావాసం కల్పించే ప్రసక్తిలేదనీ, ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఇది ఎంతో ముఖ్యమైన విషయం. భారత – చైనా సంబంధాలు సవ్యంగా ఉన్నప్పుడు బాగా లాభాలు చేసుకున్న వ్యాపారస్తులేనా ఇప్పుడు నష్టపోయింది—అన్నది మొదటిప్రశ్న. ఈ కొలమానాన్నే వర్తింపజేసి, ఒక కంపెనీ వాటాదారు, ఆ కంపెనీ జాతీయీకరణకు పూర్వం పొందిన లాభాల ద్వారా తన పెట్టుబడి ధనాన్ని రాబట్టుకున్నాడనవచ్చునా? ★

ఉత్తరం

(37 వ పేజీ తరువాయి)

అందరూ సావ్మదిగ హాస్టలుకు బయల్దే రారు. బీచ్ రోడ్డ తా నిర్మానుష్యంగా వుంది. నలుగురూ హాస్టలుకు చేరేటప్పటికి ఏడున్నరగంట లవుతూంది.

"మీరు సెలవుల కెప్పుడు వెళ్తారండీ?" కమల నుద్దేశించి అన్నాడు సుబ్బారావు.

"శనివారం నేనూ, విజయ కలసే వెళ్తా మండీ."

"అయితే మీ అడ్రసులు నాకు వ్రాసి వ్వండి" అని తన అడ్రసొక చిన్న కాగితపు ముక్క మీద వ్రాసి, పెన్నూ, పేపరు వాళ్ళ కిచ్చాడు. వాళ్లు కూడ అడ్రసు లు వ్రాసి అతని కిచ్చారు.

* * *

సెలవు లయిపోయినై. మళ్లీ హాస్టల్సు కళకళ లాడుతున్నవి. కాని సుబ్బారావు మాత్రం నిరాశానిస్పృహలతో తిరిగి వచ్చాడు. వచ్చిన దగ్గర్నుండి అతను అదోలా వుండటం గుర్తించాడు భాస్కర్. క్లాసులకు సరిగా రావటం లేదు. రూములో కూడా వుండటం లేదు. ఎప్పుడూ బీచిలో కూడో ఆలోచిస్తూ కూర్చుంటున్నాడు. విజయలక్ష్మి నింతవరకు కలసికొనలేదు. భాస్కర్‌తో కూడ సరిగా మాట్లాడటం లేదు.

భాస్కర్ చాలాసార్లు విషయం తెలుసుకుందామని ప్రయత్నించాడు. కాని ప్రతి సారి ఆ విషయాన్ని మార్చేసి వేరొక విషయాన్ని గూర్చి చెప్పటమో, తర్వాత చెప్తానులే అని తప్పించుకోటమో జరుగుతోంది.

సెలవు లయిపోయి వారం రోజులయింది. మళ్లీ సోమవారం వచ్చేసింది. ఆ రోజు సాయంకాలం అయిదు గంటలయింది. హాస్టలులోవున్న చిన్న పార్కులో సిమెంటు బెంచీమీద కూర్చున్నారు సుబ్బారావు, భాస్కర్. సినిమా రికార్డులు హోరున వినపడుతున్నాయి.

"ఒరేయి సుబ్బారావు, నిన్ను చాలా రోజుల్నుండి కనిపెడుతున్నాను. నువ్వేదో మనస్సులో పెట్టుకుని బాధపడుతున్నావు. అదేదో వెళ్ళగక్కేయి. బాధపడాల్సిన విషయమైతే యిద్దరమూ బాధపడాము. లేదో ఈ రోజుతో నీకూ, నాకూ సరి" అన్నాడు భాస్కర్ విసుగ్గా.

కొద్దిసేపు మౌనంగా వుండిపోయాడు సుబ్బారావు. "అది నీ సలహా కావల్సిన విషయమేరా. కాని వచ్చిన దగ్గర్నుండి నా మనస్సు సరిగ్గాలేదు. అందువలన చెప్పలేక పోయాను" అని కొద్దిసేపాగి మళ్లీ చెప్పటం మొదలుపెట్టాడు. "ఏమీ లేదురా. అందరికీ జరిగే విధంగానే నాకూ జరిగింది. ఇంటికి వెళ్లిన వారం రోజులవరకు సెలవులు హాయిగానే గడిచినాయి. మా అమ్మ చాలా సంతోషించింది. కాని ఒకరోజు మా నాన్న నన్ను పిలిచి చెప్పాడు, అసలు విషయం. ఆయనొక సంబంధం చూశాడట. పిల్ల చాలా అందంగా వుంటుందిట. ఇక్కడే చదువుతూందట. పది వేలు కట్నం ఇస్తామన్నారు. ఇంకేముంది, నే నాయన మాటను కాదనను కదా అని ఆ సంబంధాన్ని ఖాయం చేశాడు. నన్ను పెళ్లి చూపులకు వెళ్లిరమ్మన్నాడు. కాని నేను తిరస్కరించకూడదు. వెంటనే నేనుకూడ నా విషయమంతా చెప్పేశాను. విజయలక్ష్మిని తప్పించి యింకొక అమ్మాయిని పెళ్లి చేసుకోనన్నాను. ఇది విని ఆయన మండిపడ్డాడు. ఇంట్లోంచి కూడ వెళ్ళకొడతానన్నాడు. సరే, తండ్రులవాల్సిన పోర్షనంతా అప్పజెప్పేశాడు. మా అమ్మకూడ చాలా చెప్పిచూసింది. కాని ఆయన పట్టు వదల్లేదు. ఇప్పుడు మాటతప్పితే ఆయనకు గౌరవభంగమౌతుందట. నేను కూడ చాలా ఆలోచించాను. ఇప్పుడు ఎదురు తిరిగితే ఆయన కోపంలో ఏమైనా చేస్తాడనుకుని, ప్రస్తుతాని కపాయమునుండి తప్పించుకొనుట కొరకై, వేసవికాలంలో పెళ్లి చూపులకు వెళ్తానని వప్పుచెప్పి వచ్చేశాను. ఇదీ సంగతి. ఏం చేయమంటావో చెప్పు. నాకేం పాలు పోవటం లేదు. అంతా నీ కొదిలేశాను" అని భారంగ నిట్టూర్చాడు సుబ్బారావు అతనికి మనస్సు చాలా తేలికయినట్లనిపించింది.

భాస్కరిదంతా విని కొద్దిసేపాలోచించి "నాకొక మార్గం కనిపిస్తోందిరా. అది విజయలక్ష్మిని,కమలను కనుక్కుని నీతో చెప్తానులే" అన్నాడు ఉత్సాహంగా.

"ఏమోరా, కథల్లో చాలావాటిల్లో చదివాగాని, నా విషయంలో నే యిలా అనుభవంలోకి వస్తుందనుకోలేదు" అన్నాడు సుబ్బారావు విచారంగా.

"ఫర్వాలేదు. భోజనానికి పోదాంలే" అన్నాడు భాస్కర్.

* * *

మర్నాడు లేడీస్ హాస్టలుకివెళ్లి,వార్డెన్ను

అడిగి వాళ్ళకొక్కయని కోయకున్నాడు భాస్కర్. కమలతో సుబ్బారావు విషయమంతా చెప్తున్నప్పుడు విజయలక్ష్మి కూడ అక్కడే వుంది. కాని అతను పూర్తిచేయగానే, లేచి రూమ్‌కి వెళ్ళిపోయింది.

"ఇదీ వరస. వచ్చిన వద్దన్నుండీ యింతే. ఇంతవరకు ముందువరకు కూడ నాతో యేమీ చెప్పలేదు. నీవు వచ్చేముందే తెల్సుకోగలాను. నాన్నావు సుబ్బారావుగారికి జరిగినట్లే విజయుడ్కూడ జరిగింది. సంబంధం ఖాయమైందట. వచ్చే వేసవిలో వివాహం. ఇంతకూ సుబ్బారావుగారు యేం చేయదల్చుకున్నారు" అంది కమల.

"నాటకం చేస్తాడు. నన్ను పలకో యిమన్నాడు. నేనొకటి ఆలోచిస్తున్నాను" అన్నాడు.

"ఏమిటది?" కుతూహలంగా అడిగింది కమల.

"ఏముంది. వీళ్ళిద్దరికీ మన యిక్కడ రిజిస్టరు మారేజి చేయించేస్తే సరి. వాళ్ళ తండ్రులేం చేయగల్గుతారు. సుబ్బారావు M.sc కూడ ఈ యేడాదితో సరి. నాతోపాటు ఉద్యోగం సంపాదించుకోలేకపోడు" అన్నాడు భాస్కర్.

"అదీ నిజమే" అంది సంతోషంతో కమల.

"సరే అయితే నీవు విజయలక్ష్మికి నచ్చచెప్పు. మిగిలినదంతా నే సరిచేస్తాను."

"ఓ. కె."

"నేవస్తా నక్కా యో" అని యూనివర్సిటీ వేపు బయల్దేరాడు భాస్కర్.

* * *

విశాఖలోని రిజిస్ట్రారాఫీసు కళకళలాడుతోంది. పగలు పదకొండు గంటలవుతుంది. ఫిబ్రవరి నెలైనా గాని ఎండా బాగా వేస్తోంది. ఆ రోజు విశేషమేమిటోగాని చాలామంది పెళ్ళివారున్నారక్కడ.

వరండాలో ఒకమూల భాస్కర్, సుబ్బారావు, విజయలక్ష్మి, కమల కుమిగూడి వున్నారు. నలుగురి మొహాలు సంతోషంతో వెలిగిపోతున్నాయి.

ఆ రోజు విజయలక్ష్మిలో యేదో ప్రత్యేకత గోచరిస్తోంది. ఆకుపచ్చ క్రేప్ సిల్కు చీర, తెల్లటి క్రేప్‌సిల్కు జాకెట్టు ధరించింది. అంతకుముందే తలంటుకుందేమో నల్లటి కురులు ఆమె మొహంపై ఆటలాడుతున్నాయి. మాటమాటకు వాటిని పైకి సర్దుకుంటూ క్రీగంట సుబ్బారావువైపు చూస్తోంది.

సుబ్బారావు కూడా యేమీ తీసిపోలేదు. తన ప్రేమ పునాదికి జ్ఞాపకార్థమా అన్నట్లు అదే పుగాకు రంగు పాంటు, అదే తెల్లటి షర్టూ వేశాడు. అతను కూడా తలవంచుక "ఇంకెంతసేపు అలా దూరంగా తప్పుకు తిరుగుతావురా" అన్నట్లు చూస్తున్నాడామెవైపు.

వీరిద్దర్నీ చూసి కమల, భాస్కర్ తమలో తాము నవ్వుకుంటున్నారు. ఇంతలో రిజిస్ట్రార్ గారి దగ్గర్నుండి కాల్ వచ్చింది. అంతా లోనికి వెళ్ళారు. అచ్చటి తతంగమంతా ఒక అర్ధగంటలో పూర్తయింది.

అందరూ హాస్టలుకు బయల్దేరారు. వధూవరులొక టాక్సీలోను, కమల, భాస్కర్ మరొక టాక్సీలోను ఎక్కారు.

"విజయా!" మృదువుగా పిలిచాడు సుబ్బారావు దగ్గరకు జరుగుతూ.

"ఏమండి" అంది విజయలక్ష్మి తను చదువుతున్న కాగితాల్లోనుండి తలెత్తకుండానే.

"ఏమిటిది?" తనకు భాస్కర్ కమల కలిసి వ్రాసి, ప్రెజెంట్‌గా యిచ్చిన కథ (యిప్పటివరకు జరిగినదంతా)ను అందించింది సుబ్బారావుకు.

అది తీసుకుని, కొన్ని పుటలు తిరగవేసి పెద్దపెట్టున నవ్వాడు సుబ్బారావు.

"అబ్బ! ఎంత కిలాడీలండి మీరు. మొత్తం మీద ఆ పుత్రరం వ్రాసి నన్ను మీ వలలో వేసుకున్నారు" అని కోపాన్ని నటించింది విజయలక్ష్మి.

"అప్పుడు వలలో వేసుకున్నానో లేదో గాని, ఇప్పుడు మాత్రం వేసుకుంటాను" అన్నాడు ఆమెను గట్టిగా తన బాహువుల్లో యిరికించుకుంటూ.

విజయలక్ష్మి తన తలను అతని యెదురొమ్ముపై ఆన్చి కళ్ళు మూసుకుంది. రెండు కన్నీటి చుక్కలు "టప్, టప్" మని అతని షర్టు మీద పడ్డాయి.

* * *

సాయంకాలం అయిదు గంటలవుతుంది. యూనివర్సిటీ హాస్టల్సులో యింకా రికార్డులు వేయటం మొదలుపెట్టలేదు. అందుచేత ఆవరణంతా నిశ్శబ్దంగా వుంది.

భాస్కర్ హడావుడిగ సుబ్బారావు రూంలోనికి వచ్చాడు. అప్పుడు సుబ్బారావు కిటికీలోనుండి బయటనున్న సింహాచలం కొండవేపు చూస్తూ యేదో ఆలోచిస్తున్నాడు.

"ఒరేయి సుబ్బారావు, మీ నాన్న మెయిల్‌కి వచ్చాడురా."

"వస్తే రానియ్" అన్నాడు సుబ్బారావు తల తిప్పకుండానే.

"నిజంగారా బాబూ! శాంతిభవన్‌లాడ్జిలో దిగాడు. ఇప్పుడే నీ కోసం కబురు వచ్చింది" అన్నాడు భాస్కర్ కంగారుగా.

"చచ్చాం పో. ఎలా వచ్చాడ్రా!" సుబ్బారావు గబాల్న కుర్చీలోనుండి లేచాడు.

"అదంతా తర్వాత చెప్తాగాని నువ్వు త్వరగా తయారవ్ పోదాం" సుబ్బారావు త్వరగా బయల్దేరాడు. ఇద్దరూ బస్సు ఎక్కారు.

"ఒరేయి సుబ్బారావు, నీకొక విషయం చెప్పలేదురా. నిన్న ప్రొద్దున నేను, కమల కలిసి, మీ నాన్నకొకటి, విజయలక్ష్మి తండ్రికొకటి, ఈ రోజు మీ పెళ్ళి జరుగుచున్నట్లు టెలిగ్రాం లిచ్చాము. వాటి రెంట్లోను, మీ నాన్న పేరు, విజయలక్ష్మి నాన్న పేరుకూడ వ్రాశాము" అన్నాడు భాస్కర్.

"చంపారు పొండి. ఇప్పుడాయన యేం హంగామా చేస్తాడో యేమో" అన్నాడు సుబ్బారావు భయపడుతూ.

ఇంతలో శాంతిభవన్ ముందాగింది బస్సు. ఇద్దరూ సుబ్బారావు తండ్రి వున్న రూములోనికి వెళ్ళారు. అచ్చట సుబ్బారావు తల్లిదండ్రులే కాక, విజయలక్ష్మి తల్లిదండ్రులు కూడ వున్నారు.

సుబ్బారావు లోపలికి రాగానే "ఏమిట్రా ఇది?" అని వెంకట్రామయ్యగారు టెలిగ్రాం అందించాడు సుబ్బారావుకు.

"నిజమే నాన్నా!" అని తల వంచుకున్నాడు సుబ్బారావు.

"అబద్ధమని కాదురా నేననేది. నీవు కాబోయే మామగారి పేరు నాకు ఉత్తరంలోనే ఎందుకు చెప్పలేదు?" అని అక్కడ కూర్చున్నాయనవైపు చూపించి – "ఈయనే విజయలక్ష్మి తండ్రి. వీరిసంబంధమే నేను నీకు వివరపరచింది కూడా. ఈ గొడవ ముందే చెప్పివున్నట్లయితే నీకు ఈ రిజిస్టరు మేరేజి ఖర్మ యెందుకుండేది. హాయిగా యింటివద్దే మేళతాళాలతో నీ పెళ్ళి వైభవంగా చేయించేవాణ్ణి కదూ. ఇదంతా నీ ఖర్మ" అన్నారు వెంకట్రామయ్యగారు ★

జ్ఞాపకశక్తి!

"చేప్పావేకావు, సి పెళ్ళిట! వధువు ఎవరు, ఏమిటీ కథ" అన్నాడు ఆ వృద్ధుడు.

"అప్పుడండీ తాతగారూ. నేను తొలుత ప్రేమించిన అమ్మాయినే వివాహం చేసుకోబోతున్నా. అన్నాడు ఆ యువకుడు.

"నిజంగా జ్ఞాపకశక్తిని అభినందించాలోయ్" అన్నాడు ఆ వృద్ధుడు.

సి. సుధాకర్ రావు (మహబూబ్‌నగర్)

తున్నాయ్. పోనీ యండి, మీ చుట్టాల్లో మీవాడికి ఈడయిన పిల్ల ఎవరూ లేదు టండీ?" అన్నాడు.

పావుగంటదాకా బుచ్చిరాజు సమాధానం ఏమీ చెప్పలేదు. ఆలోచిస్తూనే వున్నాడు. అకస్మాత్తుగా లేచి బీరువాతీసి ఏదో వెతుకు తున్నాడు.

"ఏమిటండి వెతుకుతున్నారు?"

"మా మేనమామ కొడుకు ఒకాయన స్కూలు టీచరు ఉన్నాడు లెండి. వాడికో కూతురుంది. దాని జాతకం ఎక్కడో ఉండాలి. కనబడుతుంది గేమోనని" అని బుచ్చిరాజు ఇంకో అయిదు నిముషాలు వెతికి ఓ పుస్తకం తీశాడు. అందులో చాలమంది జాతకచక్రాలు వేసిఉన్నాయ్. అందులో తనక్కావలసింది వెతికిపట్టుకొన్నాడు. "ఇదిగో ఈ జాతకం, మావాడి జాతకం కలుస్తుందేమో చూడండి. పోనీ" అని దుర్గయ్యకిచ్చాడు పుస్తకాన్ని.

దుర్గయ్య రెండుజాతకాలనూ ఇంకో అరగంట పరీక్షించాడు. ఆఖరుకి "ఫస్టుగా సరిపోతున్నయ్యండి. ఈ జాతకం నాకు మీరు మొదటే ఎందుకివ్వలేదు. ఇంత ఖచ్చితంగా అతికిపోయ్యే జాతకాలు చాలా అరుదుగా వుంటాయి. ఓహో!...నన్నడిగితే మటుకు ఈ ఇద్దరికి చేసేస్తే బాగుంటుంది. బహుశా కారి అంతస్తూ అదీ మీకు తగ్గక పోవచ్చు. అదీ ఆలోచించాల్సిందేననుకోండి. కయ్యమయినా, వియ్యమయినా సమానమయినవాళ్ళతోనే చేయమన్నారు. మీ ఇష్టం" అన్నాడు.

బుచ్చిరాజు అయిదునిమిషాలు ఆలోచించి "అంతస్తులకేమిటిలెండి. వాడు స్వయానా మేనమామకొడుకు. అసలు అదిచిన్నప్పటినుంచీ ఇక్కడే పెరిగింది. మీ ఆశీర్వాద బలంవల్ల వాడూ అదిసుఖంగా వుండటమే నాకు కావాల్సింది. సరే కానీయండి. మీ మాటే జరుగుతుంది. జాతకాలు అంతగా అతికినప్పుడు వరాయిసంబంధం చూడటం నాకు ఇష్టంలేదు." అన్నాడు.

"నా ఉద్దేశ్యము అదేనండి. మరి వెళ్ళొస్తాను" అని లేచాడు దుర్గయ్య. బుచ్చిరాజు డ్రాయరులోంచి రెండుపదులు ఒకఅయిదూ తీసి దుర్గయ్య చేతిలో పెట్టి "ఉంచండి" అన్నాడు.

"ఇప్పుడే తొందరేముందండీ. పెళ్లి అయిపోయినతరువాత చూసుకోవచ్చుగా."

"ఫరవాలేదులెండి".

మరునాడు దుర్గయ్య ఉదయం పూజచేసుకొంటుండగానే సత్యనారాయణ వచ్చాడు. పూజ కాగానే బయటికొచ్చాడు "ఏమండోయ్ పొద్దున్నే వచ్చారే" అన్నాడు.

"అవునండి. నిన్నే వియ్యంపులవు ముహూర్తంనిశ్చయించి ఉత్తరాలురాశాను. ఇంకో పదిహేనురోజులుంది పెళ్లి. పదిహేనురోజుల్లో ఇది సెటిల్ అవదుటండీ.

ఉపర పోపకార్థం

(23-వ పేజీ తరువాయి)

మావాళ్లు డబ్బు చేతికిరానీయండీ చూసుకోవచ్చు అన్నారు. కాని ఈ ముహూర్తం దాటితే మళ్ళీ మంచిముహూర్తం లేదండి. అదీకాక నాకు మీ మీద నమ్మకంఉంది. నిన్న సాయంత్రంకూడ ఎవరినో తీసుకొచ్చారుట..."

"రాకేంచేస్తారండీ? మీఇల్లు ఫస్టుక్లాసు లొకాలిటీలో ఉంది. ఎగరేసుకుపోతారు. కాకపోతే ఒకసంగతండీ ఈమధ్య ఇళ్ళధరలు మరీ పడిపోతున్నాయండీ. నిన్న పొద్దున్నొచ్చినాయన పధ్నాలుగు వేల కడిగాడు. నిన్నసాయంత్రం వొచ్చినాయన పద్దెనిమిది కడిగాడు. అట్లా ఉంటూయిబేరాలు. అయినా ఒకటిచెప్పండి. వెయ్యి, పదిహేనొందలు తగ్గినా మీకేమన్నా అభ్యంతరమా?"

"అయ్యో అదేమిటండీ. ఇరవై వేలుకూడ రాదా? అసలు మావాళ్లంతా పాతిక వేలకు తక్కువయితే పనికిరాదంటున్నారు" అన్నాడు సత్యనారాయణ దిగాలుపడి.

"సరే ఇక నేను చెప్పేదేముంది. మీకు ఎంతధర ఎక్కువొస్తే నాకంత కమిషన్ ఎక్కువొస్తుంది కదండీ నాకు లాభమేగా. శాక్తివంచన లేకుండా ప్రయత్నించేస్తాను"

"అట్లాగే కానివ్వండి కాని కొంచెం తొందరగా సెటిల్ చేయండి. ఇంకా నేను ఎన్నో ప్రయత్నాలు చేసుకోవాలి."

"ఎక్కడయినా కొంచెం అప్పుచేసి మీ ప్రయత్నాలు మీరు చేసుకోండి. అంతేకాని దీనికోసరం కాచుక్కూచుంటారా"

"అట్టే ఎటూ అపనే చేస్తాననుకోండి. అయినా పెళ్ళి సమయానికైనా ఆ డబ్బు రాకపోతే కట్నాలు అవీ ఇవ్వటం ఎలా?"

"అబ్బే. లగ్నంనాటికల్లా? కేలిగ్గా సెటిలవుతుంది. కాకపోతే చెప్పాగా. వెయ్యి పదిహేనొందలు అటూ ఇటూ అయితే మీరు వనకాడకూడదు మరి"

"సరే అట్లాగే కానివ్వండి".

నాలుగురోజులు గడిచినయ్. ఈ నాలుగు రోజుల్లోను దుర్గయ్య వెంకట్రావులాంటి వాళ్ళను ఎవళ్ళో ఒకళ్లను తీసుకొచ్చి, సత్యనారాయణ ఆఫీసుకెళ్లినప్పుడు చూపించేవాడు. సత్యనారాయణకు ముహూర్తం దగ్గిర పడుతున్న కొద్దీ ఆదుర్దా ఎక్కువైంది. దుర్గయ్యనడిగితే "నెఖరోజులండీ. ఇప్పుడు ఇళ్లకు మార్కెటు ఆట్టేలేదు. ఏంచేయాను? కేవలం మీ పనిమీదే తిరుగుతున్నాను. ప్రతివాళ్లు పదిహేనుకిస్తారా, పధ్నాలుగుకిస్తారా అని అడగటమే" అనేవాడు.

సత్యనారాయణ ఇల్లు అమ్ముతాడని నలుగురికి తెలిసింది. దుర్గయ్యతో సంబంధం లేకుండా ఓ షావుకారు వచ్చి ఇల్లు చూశాడు. ఆ సంగతి సత్యనారాయణ అమాయకంగా దుర్గయ్యతో అనేశాడు. దుర్గయ్య ఆ షావుకారు గుమాస్తాతో కావాలనే ఏదో మాటల సందర్భంలో "మీ షావుకారు ఆ సత్యనారాయ ఇల్లు కొనాలనుకొంటున్నాడేమిటోయ్. ఆయనకు చీకూ చింతా లేకుండా ఉండటం ఇష్టంలేదేమిటి? ఆ ఇల్లు అసలే తగాదాల్లో వుంది. అటువంటిది మీ షావుకారు కొందుకోయ్" అన్నాడు.

అంతే! ఆ షావుకారు ఆ ఇల్లుకొనే అభిప్రాయం మార్చుకొన్నాడు. అప్పటినుంచి దుర్గయ్య కొంచెం జాగ్రత్తలో ఉన్నాడు...

ఇంకో నాలుగు రోజులు గడిచినయ్...

సత్యనారాయణ దుర్గయ్యతో "ఏమిటండీ. కొంపదీసి పెళ్లికూడ ఆగిపోవుకదా? నాకేమిటో భయంగా వుందండీ." అన్నాడు ఆదుర్దాతో.

"నేను ఇంత 'డల్ మార్కెట్టు' ఎప్పుడూ చూడలేదండీ. అదేంఖర్మో ఎవరూ గట్టిగా ముందుకు రావటంలేదు. ఆ మొదట చూసిన ఒకాయనమటుకు పది హేను వేలమీద ఖచ్చితంగా నిలబడ్డాడు" అన్నాడు దుర్గయ్య.

"పదిహేను వేలా!...పోనీ ఇంకో రెండు మూడు వేలయినా పెరిగేటట్టు చూడండీ"

ఇంకో రెండు రోజులు గడిచినయ్...

ముహూర్తం దగ్గిరపడింది. పెళ్లి ఏర్పాట్లు అన్నీ యథావిధిగా హడావిడిగా జరుగుతున్నయ్. సత్యనారాయణకు దిగులు పట్టుకుంది. ఆ కట్నం డబ్బు పది వేలూ లేకపోతే ఈ పెళ్లికూడ జరగవు. ఈ ఇల్లు అమ్మకపోతే డబ్బు జతపడదు. ఎట్లాగా? "ఏమండీ దుర్గయ్యగారు చివరికి ఈ పెళ్లికూడ జరిగేటట్టుగాలేదే" అని ఒకరోజు దుర్గయ్య ఇంటికెళ్లి ఆదుర్దాతో అడిగాడు. ఆయనముఖంలో

ఒకరు— మా అబ్బాయిని పిచ్చికుక్క కరిచింది. ఏం చేయమంటావోయ్?

మరొకడు-దానికేముంది? ఆ పిచ్చికుక్కను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి జబ్బు నయంచేయించు. మళ్లీ కరవదు.

బి. మన్‌మోహన్ (సికిందరాబాద్)

అదుర్దా భయం స్పష్టంగా చూశాడు దుర్గయ్య.

"ఇట్లా అవుతుందని ఎన్నడూ అనుకోలేదండి. ఇంత ధరలు పడిపోతాయని తెలిస్తే అసలు మీకు మాట ఇచ్చేవాడినే కాదు. అసలు ఎవరూ ముందుకు రారేం? అదేం ఖర్మో! మొదట్లో ఇల్లు చూశాకే ఆయన చేత పదహారు వేలకు ఒప్పించేసరికి తాతలు దిగొచ్చారు. ఆ సంగతి మీకు చెప్పాలంటే మనస్సు ఒప్పటంలేదు"

సత్యనారాయణ ఆలోచనలో పడ్డాడు. పావుగంట ఆలోచించి "అంతే వంటారా? అంతకంటే ధర రాదా?" అన్నాడు దిగులుగా.

"నేనేం చెప్పను చెప్పండి. అసలు మనం ఇల్లు అమ్ముతున్నామంటేనే లోకువ. ఆ తరువాత మీ ఇష్టం."

పావుగంట తరువాత సత్యనారాయణ "సరే కానీయండి. ఆ పదహారు వేలకే సెటిల్ చెయ్యండి..."

దుర్గయ్యకి తిరిగి రెండు చేతులా పనులే. రెండురోజుల తరువాత యిల్లు అమ్మటం పూర్తయింది. సత్యనారాయణ దుర్గయ్యకు కమిషన్ మాట అరవై రూపాయలు ఇచ్చాడు. లక్ష్మీనరసయ్య అనుకొన్న ప్రకారం తగినధరలో అంటే నాలుగు వేలల్లో నాలుగోవంతు వెయ్యి రూపాయలూ ఇచ్చుకొన్నాడు. ఆయన ఉద్దేశ్యంలో అసలా ఇల్లు పాతిక వేలు చేస్తుంది మరి!.....

* * *

ఆరోజు మ్యునిసిపల్ స్టేడియంలో దుర్గయ్యకు సన్మానం ఏర్పాటు చేశారు. ఆ సభకు బుచ్చిరాజుగారు అధ్యక్షత వహిస్తారు. ఆ సభలోనే దుర్గయ్యకు "జ్యోతిష్యశాస్త్ర జ్యోతి" అని బిరుదు ఇవ్వాలనే నిర్ణయం జరిగింది.

సాయంత్రం అయిదుగంటలకు సభ మొదలయింది. వక్తలందరూ దుర్గయ్యగారి ప్రతిభను కొనియాడారు. చాలామంది వర్తక ప్రముఖులూ, ప్లీడర్లూ డాక్టర్లూ వచ్చారు. బిరుద ప్రదానంకూడ జరిగింది.


దుర్గయ్య ఇంటికి వచ్చేసరికి రాత్రి తొమ్మిదయింది. ఆయనకు సంతోషంతో కళ్ళవెంట ధారాపాతంగా కారిన ఆనంద బాష్పాలు మరకలు ఇంకా చెరగనేలేదు.

ఇంటికి వచ్చేసరికి కూతురు తలగదిలో కూర్చుని చదువుకొంటోంది. చిన్న పిల్లలిద్దరిని దగ్గర కూర్చోపెట్టుకొని సీతాదేవి చదువు చెబుతోంది. పెద్దకొడుకు మాధవరావు కనబడలేదు.

"మాధవ ఏడీ?" అని అడిగాడు దుర్గయ్య కూతుర్ని, చేతిలో పూలదండలూ అవీ అటు పెట్టేస్తూ.

"సభ బాగా జరిగిందటగా. ఉండండి. విస్తరి తీస్తాను." అని ఆమె లోపలికెళ్ళి వచ్చి విస్తరి వేసింది.

"మాధవ ఇంకా ఇంటికి రాలేదా?"



చిత్రకారుడు : శ్రీ [illegible] సూర్యనారాయణరావు (మచిలీపట్టణము)

సభకు వచ్చాడట. మీకు జరిగిన గౌరవం చూశాట. ఇంటికొచ్చి 'ఈ చదువులు ఎందుకమ్మా? నాన్నకు ఇవ్వాళ జరిగిన గౌరవం ఈ చదువులవల్ల నాకు ఎన్నడయినా కలుగుతుందా? ఆయన సంపాయించినంత ఈ చదువులు నాకు సంపాయించి పెడతాయా' అని మీ గదిలో కెళ్ళి కూర్చున్నాడు..."

"సరిపోయింది..." అనుకొంటూ దుర్గయ్య గబగబా మెట్లు ఎక్కి పైకి వెళ్ళాడు. అక్కడ మాధవరావు ఈయన అల్మారులోంచి తీసిన పుస్తకం దీక్షగా చదువుతున్నాడు.

"ఇదేంపనిరా? ఫైనలియరు. నీ క్లాసు పుస్తకాలు చదువుకోరాదూ?" అని అడిగాడు కొడుకుని.

మాధవరావు జవాబు చెప్పలేదు...

"చెప్పవేంరా? అసలు నా పుస్తకాలతో నీకేంపని?"

"నేనొకమాట అడుగుతా వినండి నాన్నా. ఇవ్వాళ స్టేడియంలో మీ సన్మానసభ చూశాను. నిజంగా నాకు ఎంత గర్వం కలిగిందో. ఈ చదువులవల్ల నాకు అంత గౌరవం కలుగుతుందని అనుకోను. ఈ చదువులవల్ల మీ అంత సంపాయిస్తానని అనుకోను. అటువంటప్పుడు ఈ చదువుకోసరం అంత శ్రమపడటంకంటే అంతకంటే ఉత్తమమయిన దానికోసరం ఎందుకు ప్రయత్నించకూడదు?"

"అదన్నమాట నీ బి. ఎ. అవనీ తెలిసి! నాలాగే ఎంతమంది జ్యోతిష్కులు తిండికి నోచక గడవటం లేక చితికిపోతున్నారో చూశావా? నేను ఇంత పెరిగానంటే నా అదృష్టం. అంతే. మిగతావాళ్ళలో లేని పాండిత్యం నాలో ఏమీలేదు. అంతా కాలం...."

"అంతా అదృష్టంతో వస్తుంది. ఇదంతా మీ అమ్మనాన్నగారు పెట్టినభిక్ష. ఆయనే ఎందుకూ పనికిరాని నన్ను చేరదీసి ఇది నేర్పారు. మొదట్లో కొన్ని కొన్ని కేసులు నాకు అప్పజెప్పేవారు. నా అదృష్టం బాగుండి కొన్ని నే చెప్పినట్టే అయినయ్. దాంతో నాకు కొంత పేరు వచ్చింది. పెద్దవాళ్ళ ప్రాపకం దొరికింది. అంతే. అదే నా దురదృష్టంవల్ల నేను మొదట్లో చెప్పినవి నాలుగైదు చెడిపోయివుంటే ఇక నేను ఎక్కడ ఉండేవాడినో. అంతే నాయనా. ఇవ్వాళ ఇంత సన్మానం చేశారా. రేపు నాకు మెల్లగా చెడుపేరు రావటం మొదలుపెడితే ఎక్కడుంటానో? ఆ తరువాత నా మొగం చూసేవాళ్ళు లేరు. ఇంకా, ఇందులో తెలిసీ కొన్ని అబద్ధాలు ఆడి కొందరి మెప్పు కోసరం, తక్కువవాళ్ళను అన్యాయం చేయాలసివస్తుంది. తప్పదు మరి. అంతా ఈ పొట్టకోసరం. అదీకాక నేను ఈ ఒక్క జ్యోతిష్యంవల్లే మిమ్మల్ని ఇంతవాళ్ళను చేశాననుకొన్నావా? ఇవన్నీ నీకు చెప్పరాదు. ఎప్పటికయినా మనల్ని శాశ్వతంగా నిల్పుతుతుల్ని నిలబెట్టేది విద్య ఒకటే. ఇవన్నీ గాలివాటం. ఏదో నువ్వు ఆ బి. ఎ. అవక పూర్తిచేసి నాలుగురాళ్ళు సంపాయించి మమ్మల్ని ఉద్ధరిస్తావని ఆశ. ఇక నువ్వే ఇట్లాగయితే, ఇక చెప్పేదేముంది?..."

మాధవ వింటున్నాడు.

"ఆలోచించు. నీకు స్వంతంగా ఆలోచించే శక్తివుంది. ఆ చదువేదో చదివి ఈ మాటేమిటో గ్రహించు. అంతేకాని ఇటువంటి శాస్త్రాలు పట్టుకోవటం మంచిది కాదనుకుంటాను. నీ ఇష్టం...."

మాధవరావు పుస్తకం అక్కడ పెట్టేసి మెల్లగా లేచాడు. అతని మనస్సులో కొత్త ఆలోచనలేవో మెదులుతున్నాయి.

సినిమా

రామారావణీయం
సీతారామకల్యాణం

స్వరలహరి వరవళ్లలో తేలి, అకుంఠిత శివభక్తి తాత్పర్యంతో తూలి, రసానుభూతి భంగాలలో సోలి, తనకు ఆసురికమై కనుపించిన హరి కథలకు వడలు కాలి త్రిలోక విద్రావణుడైన రావణబ్రహ్మ పురాణకథను రసజ్ఞులకు సంగీత సంచికగా పాయిదా నాటకంగా మూడుగంటలు కాలక్షేపంగా కన్నుల పండువుగా సమర్పించారు నేషనల్ ఆర్ట్ థియేటర్ వారు.

వాల్మీకి రామాయణంలో ప్రోక్తం కాని పూర్వగాథలు మొదల్కొని 'సీతారామ కళ్యాణం' వరకు వినవచ్చే ఎడతెగని కనవచ్చే శ్రుతికథలు ఆధారంగా 'రావణకథ'ను 'సీతారామ కళ్యాణం' పేరిట వీరు నిర్మించారు. డిసెంబరు 28వ తేదీ విజయా ఉద్యానంలో పత్రికా రచయితలకు ప్రత్యేకంగా ఈ చిత్రం ప్రదర్శించారు.

రావణాసురుడు త్రిలోకాధిపత్యం వహించి సాగరమథనం నాటి వంచనకు ప్రతివంచన హరి, సురలకు చేయాలనే ప్రతీకార హుంకారంతో కైలాస లాసవిలాసహాసుడయిన శివునివద్దకు చేరతాడు. కాని నందీశ్వరుడు పర్వతపాదం వద్ద అతనిని అడ్డగించి వీలు లేదంటాడు. అందుపైన నందిని రావణుడు 'వానరుడా' అని పరిహసిస్తాడు. అయితే ఆ వానరుల వల్లనే నీవు నిర్జితుడవగుదువని నంది రావణుని శపిస్తాడు. ఒక వికటాట్టహాసంతో పరిహాసం చేసి, శివుడు ప్రత్యక్షం కాలేదనే కినుకతో కైలాసగిరినే ఎత్తి లంకలో ప్రతిష్ఠించాలనుకుంటాడు రావణుడు. శృంగభంగం జరిగి పతితుడవుతాడు. అతనిలో పట్టుదల మరింత గట్టిపడి కడుపు చించుకుని నాడులు లాగి వీణగా రుద్రవీణగా మీటి నిర్వాణగాన ప్రస్తారంతో ఒరిగి కన్నుమూస్తాడు. అతని శివదీక్షకు మెచ్చి శివుడు ప్రత్యక్షుడై రావణుని అభీష్టసిద్ధికి సురలవల్ల కీడు లేకుండా వరం ప్రసాదిస్తాడు. లంకానగరమంతా యాగహోమ హవిస్సులు తనకే చెందాలని, హరినామం వినిపించరాదని, దేవతలు హవిర్భాగం పొందరాదని శాసిస్తాడు.

ఈ కల్లోలంలో దేవతలంతా నారదుని నాయకత్వాన పాలసంద్రం పట్టుకుంటూ లక్ష్మితో సరసవినోదంలో ఉన్న శ్రీ మహావిష్ణువద్దకు వస్తారు. 'పాహి పాహి' అంటారు. లక్ష్మి పద్మాక్షు మహారాజకుమారి అయిన మాతులుంగిగా జనిస్తుంది. ఆమె యుక్తవయస్క కాగానే పద్మాక్షుడు స్వయంవరం చాటిస్తాడు. నారదు డీ వార్త రావణుడి చెవిని వేసి స్వయంవరానికి పంపి, మండోదరితో భర్త అతిచారం గురించి భయంకరమైన భవితవ్యం వల్లిస్తాడు. రావణుడు స్వయంవరంలో మాతులుంగిని ఆకర్షించడు. పద్మాక్షుడితో విరోధించి వధిస్తాడు. నారాయణ పాదాంకితమైన మాతులుంగి పరివ్రాజకి అయి హిమవత్సానుసీమలలో తపశ్చర్యలోకి దిగుతుంది. ఆమెను అన్వేషిస్తూ రావణాసురుడు వ్యోమవీధిలో రంభా నాట్యసంరంభం చూసి ముగ్ధుడై, వరుస వావి పాటించక ఆమె వారించినా ఆమెను లోగొంటాడు. ఇది విన్న నలకూబరుడు పరస్త్రీ స్పర్శ తగిలితే తలపగిలి పోతుందని రావణునికి శాపం విధిస్తాడు. తపస్విని అయిన మాతులుంగిని పట్టబోయిన రావణుని బాధపడలేక శిలజ్వాల ఆమెను దహించి వేస్తుంది. ఇది ఒక ఆడదాని వంచనగా కించపడిన రావణుడు ఆ చితాభస్మం ఒక మందసంలో ఉంచి అంతఃపురం చేరుస్తాడు. ఇది చూసి మండోదరి అమంగళమని వాపోతుంది. విభీషణ, కుంభకర్ణులు విభేదించి రావణుని కిది తగదని చెబుతారుగా. చివరకు మండోదరి ఆ మందసం రాక్షసులకిచ్చి లంక వెలుపల సముద్రం దాటి భూస్థాపితం చేసి రమ్మంటుంది. ఆ మందసం జనక మహారాజ సౌధం ఆవరణలో భూస్థాపితం చేస్తారు అసురులు.

ఇక అయోధ్యలో దశరథుడు అశ్వమేధము, పుత్రకామేష్టి వశిష్టుని అనుమతితో నిర్వహించి పుత్రవాంఛా ఫలసిద్ధితో తరిస్తాడు. శ్రీరామ, భరత, లక్ష్మణ, శత్రుఘ్నులను సత్య విక్రములు ఉదయిస్తారు. అయోధ్యతోపాటు అఖిలభువనభవనం ఆనంద నిలయమై పోతుంది. మిథిలలో కూడా జనకుడు బిడ్డలకోసం ఒక యాగం ప్రారంభించి నారదుని సూచనతో తన సౌధావరణం సేద్యం చేయిస్తాడు. ఆ సమయంలో నాగటి చాలులో మందసం దొరుకుతుంది. నారదుడు ఆ మందసం తీసి తెరచి చూస్తాడు. సీతాదేవిగా లక్ష్మి ఆవిర్భవిస్తుంది. సీతారామ జననం వరకు కథ ఈ రీతిగా నడుస్తుంది.

ఆ తర్వాత సీతా స్వయంవరం వరకు కథ రామాయణ ప్రోక్తంగానే కొంత నడుస్తుంది. శివధనుర్భంగం చేయలేక రావణుడు సీతా స్వయంవరంలో శృంగభంగం పొంది వెళ్లిపోతాడు. శ్రీరామచంద్రుడు, సీతాకరగ్రహణం చేస్తాడు. లోకకల్యాణకారణమైన 'సీతారామకళ్యాణం' జరుగుతుంది.

రావణుని క్రౌర్యం ఇక్కడ విశ్వరూపం దాల్చి తరువాత రామకథకు నాంది అవుతుంది. పరశురాముని రామునిపై పురికొల్పుతుంది. రాముని వలచివచ్చిన శూర్పణఖను రావణుడు దూషిస్తాడు.


ఇంతవరకే 'సీతారామ కళ్యాణం'లో నిర్మాతలు చిత్రీకరించారు.

'సీతారామజననం' వరకు ఈ చిత్రంలో రావణకథగా చూపిన ఘట్టాలు వాల్మీకి రామాయణంలో లేవు. కొన్ని శివపురాణాలలోను, కొన్ని కట్టుకథలు, జనశ్రుతుల రూపంలోను చిరకాలంగా వినవస్తున్నాయి. కైలాసపర్వతం పెకలించే ఘట్టం పైకట్టుకథలు రకరకాలుగా ఉన్నాయి. మండోదరిని కైలాసగిరి పాదం క్రిందనుండి తీసి కరగ్రహణం చేయడంకోసం రావణుడు కైలాసగిరిని పెకలించినట్లు బహుళశ్రుతి. అంగుడు వాలి తోడ్పడినట్లు, వాలికి మండోదరికి కలిగిన

(62 వ పేజీ చూడండి)



ఎన్. ఎ. టి. వారి 'సీతారామకళ్యాణం'లో రావణబ్రహ్మగా రామారావు.



ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'మా బాబు'లో నాగేశ్వరరావు సావిత్రి, మాస్టర్ రాజ్.

ప్రగతి చిత్రం 'మా బాబు'

కృషకు ఫలం జీవం. మనసి మనసు చూపడం కథల భాగం. కదలడం కదిలించడం కథల స్వభావం — అయితే ప్రగతి ఆర్ట్స్ పిక్చర్స్ సమర్పించిన 'మా బాబు' కథగా రాణిస్తుంది. 'చిరాగ్ కహా రోష్నీ కహా' అనే హిందీచిత్రకథ దీనికి ఆధారం. పత్రికా రచయితలకు 'మా బాబు' డిసెంబరు 19వ తేదీ సాయంకాలం విజయాలో ప్రత్యేకంగా ప్రదర్శించారు.

ఆనంద్ (నాగేశ్వరరావు) ప్రజాసేవ పరమాదర్శంగా జీవిస్తున్న డాక్టర్ అశోక్ (గుమ్మడి) చికిత్సాలయంలో డాక్టర్‌గా చేరి ఆ ఆదర్శంతోనే సమర్థుడుగా పేరు గడించుకున్నాడు. అతని హస్తవాసి మంచిదనీ, అమృతహృదయుడనీ అతన్ని ఆర్తులూ, అశక్తులూ అంతా అభినందించేవాళ్లు. ఇలా ఉండగా ఒకరోజున అతని భార్య లక్ష్మికి నెలలు నిండి నొప్పులు వస్తాయి. డాక్టర్ అశోక్ అపరేషన్ద్వారా ప్రసవ చికిత్స చేస్తాడు. కాని ఆనంద్ గృహలక్ష్మి అంతరిస్తుంది. ఆనందం అతనికి దూరంగా మిగులుతుంది. శిశువు దక్కుతాడు. ప్రపంచం తిమిరభరమై, జీవితం దుర్భరమైపోతుంది. అతన్ని అందరూ అనునయిస్తారు. అదే సమయంలో ఒక—గర్భవతిఅయిన వితంతువు రత్న (సావిత్రి) ప్రసవ-చికిత్సకోసం ఆస్పత్రికి వస్తుంది. ఆమె అత్తగారు (కన్నాంబ) డాక్టర్ ఆనంద్ చేతులు పట్టుకుని తన ఇంట ఆరిపోయిన దీపం తిరిగి వెలిగించమంటుంది. పుట్టెడు దుఃఖంలో మునిగిఉన్నా స్వధర్మం అతనునిర్వర్తించాలనుకుంటాడు. రత్న అతని చేయిపట్టుకుని తనకు జీవితంలో ఉన్న వెలుగు తనపుట్టబోయే పాపదేనని తన, శిశువుని కాపాడుతానని మాట ఇమ్మంటుంది. మాట ఇస్తాడు ఆనంద్. కాని ఇచ్చిన మాట దక్కదు. తల్లి క్షేమంగా ఉంటుంది. బిడ్డ కరువైపోతుంది. మాట పోయిన ఆనంద్ ప్రాణం పోయినంత బాధపడతాడు. వెంటనే అతని మనస్సులో ఒక మెరపు మెరుస్తుంది. ఆలోచన తడుతుంది. తన బహిఃప్రాణమూ, జీవితంలో మిగిలిన ఒక్కగానొక్క వెలుగూ అయిన తన కన్నకొడుకును తీసుకువచ్చి రత్నకు అందిస్తాడు. రత్న, ఆమె అత్తగారు ఆ బిడ్డను తమవాడేనని ఎంతో సంబరపడతారు. ఈ రహస్యం తెలిసిన నర్సుతో తన రహస్యం కాపాడమని ప్రమాణం చేయించుకుంటాడు ఆనంద్. రత్నను సంతోషపెట్టానని ఆనందిస్తాడు.

అతనికి మనస్సు వికలమై, స్వధర్మానికి దూరుడై మనశ్శాంతి కోసం లోకమంతా

గాలిలో ఒకరోజు బొద్దాచార్యుల వారి మంటపం చేరుకొని సద్ధర్మంలోనే మనశ్శాంతి వుందనే దివ్యసందేశం పొంది, మళ్లీ ఆస్పత్రిలో చేరుతాడు. ఎవరి కుళం కోసుకున్నారో వారికి ఇమ్మని ఆ బొద్దాచార్యుడు ఆనంద్ కు కొన్ని పూలు యిస్తాడు. కాని ఆనంద్ మనస్సు అంతా రత్న పెంచుతున్న తన కన్న కొడుకు రాజా (బేబీ ఇరానీ) మీదే ఉంటుంది. కన్నబిడ్డకే పూలు కోరంగా ఇచ్చి అతని క్షేమం కోరుకుంటాడు ఆనంద్. రాజా కోసం ఆనంద్ రోజూ రత్న ఇంటికి వెళ్ళడం తన ప్రేమనంతా కురిపించడం జరుగుతుంది. క్రమంగా అతనిపై ఇంట్లో వారందరికీ చులకనభావం ఏర్పడుతుంది. రత్న, ఆనంద్ ల అతి సాన్నిహిత్యాన్ని శంకిస్తారు. అత్తగారికి ఈ అనుమానం కలిగించి మామరు (ఎం. సరోజ) అందులో ఆజ్యం పోస్తుంది. బూజుపట్టిన ప్లీడర్ (రేలంగి) దీనికి తందాన తాన అన్నా ఈ అన్యాయానికి మనస్సులో బాధపడుతూ ఉంటాడు. రత్నపై అనుమానానికి హారం ఆధారం అవుతుంది. ఈ గొడవ భరించలేక ఆనంద్ మునుపు రాజాకు అందజేసిన బంగారు గొలుసు ఇచ్చివేసి, ఇక తన గడప త్రొక్కవద్దంటుంది రత్న. తండ్రి లాంటి డాక్టర్ కోసం బెంగ పెట్టుకుంటాడు రాజా. ఇక్కడ అతనికి జ్వరం కూడా వస్తుంది. ఇది కొంత తెరకు అనుగుణంగా కల్పించబడిన సంఘటన. కన్నబిడ్డ జ్వరంతోనూ, కన్న తండ్రి ఆదుర్దాతోనూ ఆకలితోనూ నానా బాధ పడతారు. రాజాను చూడాలని వచ్చిన ఆనంద్ ని మెడబట్టి తలుపు వేసి పొమ్మంటుంది రత్న అత్తగారు. ఆనంద్ మందు ఇస్తేగాని పుచ్చుకోనంటాడు పుత్రుడు. మొత్తం మీద ఆనంద్ మందు ఇచ్చినట్లు నటించి ప్లీడరు అబ్బాయికి మందు యిప్పిస్తుంటాడు. అదీ కుదరదు.

ఇలా రోజులు గడుస్తుండగా మాయ (ఎం. ఎస్. రాజం) అనే నర్స్ ఆనంద్ ను ప్రేమించి, కుయుక్తితో అతన్ని వివాహమాడాలని తండ్రి (రమణారెడ్డి) ద్వారా ప్రేమపురాణం ఒకటి అల్లించి గల్లంతు చేస్తుంది. తాను వివాహం చేసుకుంటే రత్నకు తనకు అంటగట్టిన అపవాదాలు అంతరిస్తాయనే ఆశ ఆనంద్ కు కూడా కలుగుతుంది. కాని మాయ అతన్ని సుఖపెట్టదు. దుబారా ధుమాతో అతని యిల్లు గుల్ల చేస్తుంది. అదే సమయంలో ఆనంద్ తండ్రి మరణించినట్లు అతని ఆస్తి అంతా ఆనంద్ కుమారుడికి చెందేటట్లు వకీలు (నాగయ్య) ఉత్తరం వ్రాస్తాడు. దాంతో పుత్రవాంఛ మాయకు విపరీతమవుతుంది. ఈ గొడవలో రత్న కుమారుడు రాజా అసలు ఆనంద్ కుమారుడేనన్న విషయం వెనకటి నర్సు (మాయ పినతల్లి) బయట పెడుతుంది. ఈ వ్యవహారం కోర్టు దాకా వెళ్ళి రాజాను ఆనంద్ కే అప్పగిస్తుంది న్యాయస్థానం. కన్న కడుపుకూ, కన్నాకని పెంచి పంచప్రాణాలు ధారపోస్తున్న ప్రేమకూ జరిగిన విపరీతసంఘర్షణలో కన్నకడుపుకే న్యాయం జరగాలని న్యాయస్థానం నిర్ణయించింది. ఈ సంఘర్షణ నా సునిశితంగా చిత్రించారు దర్శకుడు.

అమ్మకోసం రాజా తపించుకుపోయి రత్న దగ్గరకు చేరిన సన్నివేశం చక్కగా సమర్థంగా చిత్రీకరించారు.

చిత్రంలో విశేషించి మెచ్చుకోతగినది ప్రముఖ భూమికలు ధరించిన నాగేశ్వరరావు, సావిత్రి నటనా చాతుర్యం. వీరు ధరించిన పాత్రలు బరువైనవి, ఇటీవల తెలుగు తెరకు కరువైనవి కూడా. కేవలం తన్మయత్వం కాక తాదాత్మ్యం నటులకు కావాలి. అప్పుడే ఆనంద్, రత్నల జీవితాలు మనం చూడగలిగేది. ఆ తాదాత్మ్యంకోసం వీరు కొంత కృషి చేశారు. ఆనంద్ జీవిత విషాదగాథ ప్రతిబింబించే ఉద్వేగభరితమైన నటన- సాధనవల్ల సమకూరకపోదు. ఆ సాధనకు, స్ఫూర్తికి తగిన విరామముండు కళాకారులకు అవసరం. విభిన్న పాత్రాభినయంతో విరామంలేని నాగేశ్వరరావువంటి నటులు తమ ప్రతిభకు కృషికి చోటు దొరికే ఇటువంటి ఉదాత్తమైన పాత్రలు ధరించడం ఉచితం. ఉభయ తారకం. ప్రేక్షకులు కూడా అనుభవజ్ఞులను ఆశించే వీలే. ఇటీవల సావిత్రి నటనకు వన్నె తెచ్చిన పాత్రలలో రత్న భూమిక కూడా ఒకటి అనవచ్చు.

రాజాగా బేబీ ఇరానీ నటన ముద్దుగా ముచ్చటగా వుంది.

అశోకగా సుకుమారి, అత్తగా కన్నాంబ, మాయగా ఎం. ఎస్. రాజం, ఇల్లరికపు టల్లుడుగా రేలంగి, అల్లు రామలింగయ్య, ఎం. సరోజ, రమణారెడ్డి, విశ్వసపాత్రుడయిన నౌకరుడుగా చదలవాడ పాత్రలకు న్యాయం చేశారు.

సంగీతం తత్వస్ఫురణతో హృదయంగమంగా ఉండవలసింది. 'నిదురపోరా', విషాద గీతం మరొకటి నిరాడంబరంగా ఉన్నాయి.

ఒక అమ్మాయినీ, అబ్బాయినీ వారి మధ్య కలపు మిఠాయినీ పెట్టి, మోకాలికి బట్ట తలకు ముళ్లు వేస్తూ కథను కంచికి పెట్టివేసే చిత్రకథాపరిష్కారంలో ఉక్కిరి బిక్కిరయ్యే ప్రేక్షకులకు ఈ చిత్రం కొంత కొత్త ఊపిరి. ఉల్లాసం ఇస్తుంది. ఇకముందు కూడా ఉదాత్తమైన చిత్రాలు నిర్మించి ప్రగతి ఆర్ట్స్ తమ సంస్థ పేరు సార్థకం చేసుకుంటారని ఆశించవచ్చు. నిర్మాత డి. వి. యస్. రాజు, దర్శకుడు తాతినేని ప్రకాశరావు అభినందనీయులు. ★




గాయనీ గాయకులు ఎస్. జానకి, పి. బి. శ్రీనివాస్.

మందికి తగ్గపిందు 'మామకు తగ్గ అల్లుడు'

కృత్రిమ కథామిషా లేకుండా ఏదో కల్పిం చేసుకుని ఆ కల్పించిందేదో కథే లెమ్మనుకుని, అనుకోమని అకల్పిత రూపకా లకు రూపకల్పన చేసి చెప్పకు రావడం చిత్రం. బాక్సాఫీస్ సటులకోసం కొన్ని ఘట్టాలు కల్పించి ఆ ఘట్టాలన్నీ వరసగా పేర్చి తెరకెక్కించడానికి ప్రయాసించడం మరో చిత్రం. ఆడింది ఆట, పాడింది పాటగా సీనీయా డైలాగులూ పాటలూ రాసేసి, వాటిలో చొప్పించిన మాటపాటలు ఆట పాటలుగా చిత్రకళలో వికసింపచేయడం కూడా చిత్రమే. ఈ చిత్రమే విచిత్రంగా మనీషులకు, చలనచిత్రంగా సినీ మనీషులకు కనిపిస్తుంది. ఆ కోవలోనే తయారై ప్రజా యాత్ర సాగిస్తున్న 'మామకుతగ్గ అల్లుడు' (సంగీతా వారిచిత్రం) డిసెంబరు 18 న థియేటర్లలో ప్రేక్షకులకు చూపించారు.

సుందర్ (రేలంగి) జ్యోతి (సావిత్రి) కాలేజి ప్రేమికులు. ప్రియుడి చదువుకోసం కావలసిన డబ్బుకోసం ఆమె తనతండ్రి భద్రాద్రిరావు (రంగారావు) కన్నుగప్పి సుందర్‌తో నాటకాలాడుతుంది. సుందర్ ఆమె పేరు మాలతిగా మార్చి వేస్తాడు. అటు తర్వాత సుందర్ పై మాలతిని చంపాడన్న కల్పితమైన హత్యాభియోగం వస్తుంది. అది ఎందుకు వచ్చిందో ఎందుకు రావాలో రాకుండా పోకూడదో చూసేవాళ్ళకు అంతుపట్టదు. తీసేవాళ్ళకు పట్టి వుంటుందని అనిపించదు. ఏది ఏమైనా మొత్తంమీద 'హాస్యరస చిత్రం' పేరు నిలబెట్టడానికి కాయకష్టులా కృషిచేసి చిరకాలం క్రిందట మలయాళ నటీమణి యామినీ పూర్ణతిలక్ అనే వన్నెలచిలక ప్రవేశానికి ఆస్కారం కల్గిస్తుంది. ఆ యామినీ పూర్ణతిలకం ఆ సినీ వారసుడు అయిన మనల్లుడు (చలం) అతని స్నేహితుడు (బాలకృష్ణ) ఆమెకు పూర్వ పరిచితుడయిన ఒకానొక వృద్ధహాస్యవాది (సి.యస్.ఆర్.) కూతుళ్ళు కమల (గిరిజ) విమల (ఎం. సరోజ) లను ప్రేమిస్తారు. హంతకుడుగా ముద్రపడిన సుందర్ పారిపోయివచ్చి వీళ్ళ దగ్గర చేరి, ఆవేశ రావలసి వివాహం తప్పిపోయిన యామినీ పూర్ణ తిలకం వేషం వనాయించి పూర్వం దక్షిణలిచ్చిన దక్షిణానాయకులు ల్లీడరు, భద్రాద్రిరావులకు మతిమందు పరి కథలో జిగిబిగి కల్పిస్తాడు. ఇక్కడకథలో అల్లిన రెండు అల్లిక సంఘటనలు చక్కిలిగింతలు పెట్టి నవ్విస్తాయి.

తర్వాత చలనచిత్రం గనుక ఒక్కొక్క చిత్రం జరగడమూ, జరిగిపోవడమూ జరిగి చివరకు అసలు 'పూర్ణ' తిలకం (పుష్పవల్లి) వచ్చి గుట్టు రట్టు అయి జ్యోతి, సుందర్ లతో పాటు తతిమ్మా జోడీలకు పెళ్ళిళ్ళు జరుగుతాయి. ఈడూజోడూ, సరిపోయిన పూర్ణతిలకం, భద్రాద్రిరావులకు కూడా రెండు పూలదండలు టూకీగా పెళ్ళి చేసేస్తాయి.



మామకుతగ అల్లుడు

కథ అనక తప్పని కథగానికథ ఈ సినిమా కథ. 'మనకు' తగ్గ మసాలా మరుగా ఫిరాయించి 'మాస్'కు తగ 'క్లాస్'లో హాస్యరసం తీసి ఓవర్ డోస్ ఇచ్చారనిపించే ఈ చిత్రంలో హాస్యంపేరిట ప్రవేశించిరాగాని నడి మరి భ్రమించే సంభాషణలూ, వాటితోపాటు లోటులేని మాటలూ, పాటలూ, నాట్యాలూ ఉన్నాయి. సావిత్రి రేలంగి చేసిన నాట్యాలూ, ఆడిన పాటలూ ఘోరంగా నిండుగా ఉన్నాయి. అదీ గాక బఫూనరీ (క్లాసు చేసేది మాత్రమే కాదు) పరాకాష్ఠనందుకుని హాస్యమనే పేరు పెట్టేసుకుని ఈ చిత్రంలో కారసాల చేసేసుకుంది.

సంగీతావారి ఈ చిత్రంలో పాశ్చాత్య సంగీతరసం రాక్ ఎన్ రోల్ సమృద్ధిగా అందించారు సంగీత దర్శకుడు ఎం. ఎస్. ప్రకాశ్. 'జీవితమంతా నవ్వుల్లో-పువ్వుల్లో' 'బొంబాయి చినోడ మా వూరు బెజవాడ' అనే పాటలు నాద్యాడంబరమూ కానున్నాయి.

'పక్కింటి అమ్మాయి' తర్వాత 'మామకుతగ్గ అల్లుడు'గా హీరోగా నటించిన రేలంగి బాగా రాణించాడు. తిలకంగా అతని రూపం బాధించినా, నటన, మాటల ఉచ్ఛారణ విని కొందరు సరదా పడతారు. సావిత్రి మామూలుగానే నటించింది. లీడర్ గా సి.యస్.ఆర్., రంగారావు ఇందులో చేసిన నటన మేలుగా ఉంది. చలం, బాలకృష్ణ, గిరిజ, ఎం. సరోజ చాలా చలాకీగా నటించారు. చలం ఇటువంటి పాత్రలలో ఇమిడి ఇంపుగా రాణిస్తాడనిపించింది.

వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో చిత్రానికి కథతో అట్టే పని లేదని ఈ చిత్రం ఋజువుచేస్తుంది. ★

వార్తాభరణం

గత సంవత్సరం (1960) లో విడుదల అయిన తెలుగుచిత్రాలు

శంభూ ఫిలింసువారి 'నమ్మిన బంటు', శ్రీ ప్రొడక్షన్సువారి 'శాంతినివాసం' పద్మశ్రీవారి 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం' 'జగన్నాటకం', ప్రకాశ్ ప్రొడక్షన్స 'రేణుకాదేవి మహాత్మ్యం', చంద్రికావారి 'శ్రీకృష్ణ రాయబారం', సారధీవారి 'కులదైవం', 'కుంకుమరేఖ', వాహినీవారి 'రాజమకుటం', వరలక్ష్మీ ఫిలింసువారి 'ధర్మమే జయం', వినస్ పిక్చర్స్ వారి 'పెళ్లికానుక', సారణీవారి 'మహాకవి కాళిదాసు', హైదరబాద్ థియేటర్స్ వారి 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి', సరళా పిక్చర్స్ వారి 'మగవారి మాయలు', శోభా పిక్చర్స్ 'నిత్య కళ్యాణం పచ్చతోరణం', వి. పి. ఎస్. వారి 'రాణీ రత్నప్రభ', హైదరాబాద్ మూవీస్ 'జల్సారాయుడు', ఎమ్. ఏ. వి. వారి 'మాంగల్యం', జె. వి.ఎస్. ప్రొడక్షన్సువారి 'భక్త రఘునాధ్', అశ్వరాజ్ వారి 'దీపావళి', పొన్నలూరి బ్రదర్సువారి 'కాడెద్దులు ఎకరం నేల', పి. వి. వి. యస్. యం. 'భట్టి విక్రమార్క', మహేశ్వరీవారి 'రమాసుందరి', జగపతీవారి 'అన్నపూర్ణ', మంజీరా వారి 'చివరకు మిగిలేది', అంజలీ పిక్చర్స్ వారి 'గుణానుబంధం', సుఖీభవా ప్రొడక్షన్సు వారి 'భక్త శబరి', శ్రీ ప్రొడక్షన్సు వారి 'అభిమానం', తిరుమలా వారి 'సమాజం', శక్తీ రాజావారి 'విమల', భార్గవి పిక్చర్స్ వారి 'దేవాంతకుడు', విఠల్ ప్రొడక్షన్స వారి 'కనకదుర్గ పూజా మహిమ', హైదరబాద్ థియేటర్సువారి 'అన్నా చెల్లెలు', సంగీతా వారి 'మామకు తగ్గ అల్లుడు', ప్రగతీ ఆర్ట్ ప్రొడక్షన్సు వారి 'మా బాబు'.

అంధ్రా ఫిలిమ్సువారి మనసిచ్చిన మగువ, జీలన్సు ఫిలిమ్సు వారి బాగ్దాద్ గజదొంగ, దేసింగురాజు కథ, నాగమోహిని, పవిత్రత, పెనుశిలా వారి శ్రీకృష్ణపాండవ యుద్ధం, మహారథి కర్ణ, వీరజగ్గడు, మా వూరు అమ్మాయి, భక్తవిజయం, జంటో నగరప్రవేశం, కార్తీక విజయం, ముగ్గురు వీరులు, కాలాంతకుడు, పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం, సంచారి, కన్నకూతురు, జంగిల్ రాణి, కళ్యాణి, కాటిదారి.

వీటిలో 'పెళ్లికానుక' చిత్రం రజతోత్సవం జరుపుకున్నది.

నమ్మినబంటు, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం, శాంతినివాసం, దేవాంతకుడు, అన్నపూర్ణ శత దినోత్సవాలు చేసుకున్నాయి.

1960 లో విడుదలయిన చిత్రాల సంఖ్య వెరసి 55.

★

భరణీవారు శరత్ నవల 'బడదీదీ' ఆధారముగా తీస్తున్న 'బాటసారి' వాదాత్తు పూర్తి అయింది. పతాక సన్నివేశాల చిత్రీకరణకు వీరి బృందం 20-వ తేదీన బయలుదేరి 'అమరావతి' వెళ్ళింది. కృష్ణాతీరంలో కొన్ని ఔట్ డోర్ దృశ్యాలు కూడా తీసుకుని నటులు నాగేశ్వరరావు, భానుమతి గల ఈ బృందం తిరిగి మద్రాసు చేరింది.

నాగేశ్వరరావు, భానుమతి, రమణమూర్తి జానకి వగయిరా నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు రామకృష్ణ, సంగీతం వేణు, రచన సముద్రాల.

* * *

శుభోదయా వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి 'మమకారం' అని పేరు పెట్టారు. ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, గిరిజ, కె. వి. యస్. శర్మ, డా॥ శివరామకృష్ణయ్య, అల్లు రామలింగయ్య, పేకేటి నటిస్తున్నారు. దర్శకత్వం గోపీనాథ్. సంగీతం ఘంటసాల. ఛాయ శర్మ. రచన ఆరుద్ర. ఏడు రీళ్లు తయారయిన ఈ చిత్రానికి నాలుగు పాటలు రికార్డింగ్ జరిగింది. నిర్మాతలు ఎం. రంగారావు, శాస్త్రి.

* * *

ఆర్. ఆర్. పిక్చర్స్ వారి 'ఇంటికి దీపం ఇల్లాలే' వి. యస్. రెడ్డి దర్శకత్వంలో తయారయింది. సంక్రాంతి విడుదల. రాగా

శ్రీ వెంకటసాయి ఫిలిమ్స్ "మాయా మచ్చీంద్ర"లో నిరూపారాయ్.





అన్నపూర్ణవారి 'వెలుగునీడలు'లో నాగేశ్వరరావు, సావిత్రి.

మయుడుచే అంగదుడు (?) అనే విపులప్రతి ఖర్గోటి విరిచిఉంది. ఏది ఏమైనా మండోదరిని పతివ్రతగా వర్ణించే పురాణాలు అనేకం. అదే నిర్మాతలు గ్రహించడం మంచి పనం.

రావణబ్రహ్మ త్రిలోకాధిపత్యాహంకార గర్వంతో తిరస్కరించి పాషండుడై రావణాసురుడుగా మారిన కథలన్నీ కడు రమ్యంగా చిత్రించినా, కొన్ని చోట్ల నారదుడు ప్రవేశించి నాటక సూత్రధారిగా రావణునికి పెడత్రోవలు చూపినట్లు పురాణాలలో లేదు. ఒక సూత్రధారి లేని కథానికి అవసరం కనుక అందుకు నారదుని వినియోగించుకోవడం నేటి తెరకథకుల పద్ధతి, బుద్ధి. కానీ కైలాసపర్వత ఘట్టంలో రావణుని ప్రవేశం వాల్మీకిరామాయణ ప్రోక్తం కాదు. అలాగే కళ్యాణానంతరం అయోధ్యకు తరలి పోయేదారిలో పరశురాముడు రాముని ఎదుర్కొంటాడు. అంతే కాని రావణుడు వెళ్ళి చెప్పగా కోపంగా వచ్చి కళ్యాణమంటపంలో కలహించడు. కళ్యాణానికిముందు శూర్పణఖ శ్రీరాముని మోహనాకారం చూచి అతనిని వరించడం కేవలం కల్పన. ఇటువంటి కల్పనలతో మూలకథకు విభిన్నత కలిగినా విశిష్టత గోచరించదు. అలాగే మధుర సన్నివేశాలలో రామాయణశ్లోకాలు, [illegible] రావణ సంవాదంలో

రామారావణీయం
సీతారామకల్యాణం

(56-వ పేజీ తరువాయి)

ఈ తెరరామాయణం (కంకంటి పాపరాజు) భాస్కరరామాయణ పద్యాలు వినిపిస్తే బాగుండేది.

ఏది ఏమయినా జనశ్రుతిలో కట్టుకథలు మానిపోకుండా తెరకు అనువదించడం ప్రశంసనీయము. అయితే సీతారామజననం నుండి రామకథకు మాతృక అయిన వాల్మీకి రామాయణం విధిగా అనుకరిస్తే ఉత్తమంగా ఉచితంగా ఉండేది.

ఈ చిత్రంలో రావణుడుగా నందమూరి తారక రామారావు ఉన్నతశిఖరాలు అందుకున్నాడు. మరపురానిరీతిలో పాత్రపోషణ చేసి, రక్తి కట్టించాడు. ఆ పాత్రపట్ల అతనికిగల అభిమానం అందుకు తాను చేసినకృషి, ప్రతిభ రావణపాత్రపోషణలో కళ్ళకు కట్టాయి. మరపురాని నటనతో రౌద్ర, వికటాట్ట హాసాలు చేసి రావణుని లీలామాత్రంగా ప్రతిష్ఠించినందుకు రామారావు అభినందనీయుడు.

విశ్వామిత్రుడుగా గుమ్మడి అనాయాసంగా నటించాడు. శ్రీరాముడుగా హరనాథ్, సీతగా మణి, శూర్పణఖగా స్వర్ణ, మండోదరిగా బి. సరోజ దర్శనీయులుగా ఉండి రాణించారు. మణి, స్వర్ణల వాచకము, అభినయము పాత్రమర్యాదకు పాత్రంగా ఉన్నాయి. మొత్తంమీద నటనలో ప్రతి పాత్ర, పాత్రధారులకు అందరికీ కలిసింది.

చిత్రానికి వెలలేని ఆభరణం గాలిపెంచల (నాలరాజా) నరసింహారావు మధురసంగీతం! తెరవెనుక పడిన కళాకారులను, ప్రతిభావంతులను, మరికొందరు పిన్నవారిని ఇదివరలో వెలుగుకు తెచ్చిన నేషనల్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అభినందనీయం. ప్రతిపాట, పద్యమూ తెలుగుతనం తొణికిసలాడే జిలుగుతో పౌరాణిక సంప్రదాయ భావురమై వన్నె తెచ్చింది. దేశీయమైన వాద్యాలతో స్వదేశీసంగీతం ఇందులో వినబడిందిగా ఉంది. శ్రీరామ జననఘట్టంలోని రావణ రాక్షసఘట్టం, సీతారామ కళ్యాణఘట్టం సంగీతపు నిర్ధారంగా చిత్రించారు.

నగలలో నిగనిగలు విరజిమ్మే మల్లో అపరంజివగ ఛాయ. రవి అనే నవయువకుడు ఛాయ మహేంద్రజాలంగా సంతరించాడు. తెరపై తారక రామారావు, తెర వెనుక తారలు గాలిపెంచల, రవి, త్రివిక్రమరావు.

చిత్రంలో ప్రతిమించిన హాస్యంలేదు. యతి తప్పిన మాటలేదు. నిర్మాత త్రివిక్రమరావు అభినందనీయుడు. ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

గళ్లనుడికట్టు-34


ఆధారాలు

అడ్డము


1. పగ.
3. సున్నంతో పిండితో వ్రాసే గీతలు.
4. అది గదిగో! కనుపించే అరఅరే.
6. పొగరుకీ మాటకారి.
* 8. ఆవిరి పుట్టుందా?
10. కోరిక
12. తిరగబడిన బృహన్నల.
14. సుకవులు జంతువులకు చోటిచ్చి గలరా?
16. ఇది కొరకపోతే అది చెడిని సూచిస్తుంది
17. జీవోద్ధారకుల్లో ఇది అవసరం!
19. తిరుగు ముఖంలో ప్రీ.
20. కండ పెంచేరవెందుకని!
21. మేకకు తోకబదులు మధ్యభాగమే తీసేయండి, అప్పుడే గుచ్చుకుంటుంది.
22. తిరగబడి రోడ్డుమీద కనుపిస్తుంది!
24. దగ్గుకీ వస్త్రానికీ సంబంధించినది!
25. కథ అర్థమువాలి.
27. మిత్రభావికిగా లోపల కోరిక ఏ ముడుతుంది.
29. కొండటి నాదం.
30. లలితమైన క్రమము.
32. వృత్తం క్రిందది మరొకటి.
33. లక్ష్మీపతిలో దాక్కున్న తండ్రి!
35. పర్వతమంత జాలం పట్టింది.
36. గతివట్టినా మాడునిర్ణయం!

నిలువు

2. [illegible] నీ విధంగా వ్రాయచ్చు.
3. [illegible].



31-వ గళ్లనుడికట్టుకు జవాబులు



అధారాల పోటీ

గళ్లనుడికట్టు – 34 లో 8 అడ్డం మాటకు, 32 నిలువుమాటకు మేము ఇచ్చిన అధారాలకన్న ఉత్తమమైనవి పంపేవారికి రు. 5 లు బహుమతి ఇస్తాము. అధారాలు మాకు చేరవలసిన ఆఖరితేది జనవరి 7, 1961.

5. [illegible] [illegible] [illegible] స్వర్గం [illegible]!
6. తిరగబడితే [illegible] [illegible] [illegible] [illegible]!
7. అతనిపదము.
9. తల్లిదండ్రులంటూ [illegible].
10. ఆవులింతలో సగం జంతువు.
11. పెద్ద తూలిక.
13. "—లోన నేమి పెన్నిధి యున్నది" (కన్యాశుల్కము.)
15. అమృతంవంటి కరం కలవాడు, చంద్రుడు.
16. నాలుగు చక్రాల పొగరు.
18. చిరాకు.
19. నాలి ముగుగులలో సె మళ్లీ పొగరు.
21. పరమేశ్వరుడిలో ఎల్ల ఉన్నది మరి!
23. తండ్రికి తండ్రి!
24. తెగని జాతి!
25. కత్తులు పెట్టిన.
26. తల్లి!
28. అనిమిషులాలో సగము ఒకటే.
29. అయిదు తర్వాత!
31. వ్రాసినది.
* 32. —చక్కు.
34. పాత [illegible] [illegible] [illegible]

గళ్లనుడికట్టు-32

అధారాల పోటీ ఫలితం

శ్రీ సి. కమలాకరరావు (నాటక్రు) పంపిన అధారాలు ఉత్తమమైనవిగా నిర్ణయించి, అయనకు బహుమతిగా రు. 5 లు పంపుతున్నాము.

శ్రీ కమలాకరరావు పంపిన అధారాలు ఇవి :

32 అడ్డము. "బలిదానం చేసింది పసుగు." (మేము ఇచ్చినది – మూడడుగుల పసుపు). జవాబు-గజం.

2 నిలువు. "ఆయ్యో యి స్వరాల అంతనుండి దిగుతూ మధ్యలో-వాణ్ణి వరించింది." (మేము ఇచ్చినది – పుంలింగం). జవాబు-మగ.

— సంపాదకుడు.

బహుమతి పొందిన కార్టూన్



చిత్రకారిణి—కమలా రామమోహనరావు (కాకినాడ)

పొట్టి కథలు

అందరికీ కవలలే!

ఒకానొక పెద్ద కర్మాగారంలో ఆలస్యంగా వచ్చిన ఉద్యోగులు అందుకు గల కారణాలు అటెండెన్స్ రిజిస్టర్‌లో పేర్కొనాలని ఒక నిబంధన ఉంది. ఆలస్యంగా వచ్చే వారిలో మొదటి వాడు ఏదో ఒక కారణం వ్రాయడమూ, ఆ తరువాత వచ్చే వారందరూ 'అంతే' అని వ్రాసి సంతకాలు పెట్టడమూ పరిపాటి అయిపోయింది.

ఒకనాటి సాయంకాలం హాజరు పట్టీ పరిశీలించిన మానేజరు నవ్వు ఆపుకోలేకపోయాడు. ఆ సంగతి అందరికీ చెప్పకుండా ఉండబట్టలేకపోయాడు.

అసలు సంగతి ఇది: నాటి ఉదయం ఆలస్యంగా వచ్చిన మొదటి కార్మికుడు హాజరు పట్టీలో "ఈవేళ నా భార్య కవలపిల్లలను ప్రసవించింది" అని వ్రాశాడు. ఆ తరువాత వచ్చిన వారందరూ అలవాటు ప్రకారం తమకూ "అంతే" అని వ్రాసి సంతకాలు పెట్టారు.

—శింగరాజు రాజేశ్వరి (తెనాలి)

* * *

నిదానం!

ఒకరు కారు క్రింద పడ్డారు. గాయాలు తగిలాయి. అతనిని పరీక్షించిన ప్రముఖ వైద్యుడు ఇలా చెప్పాడు:

"అతనికి మొత్తం మూడు గాయాలు తగిలాయి. ఒకటి సులభంగా మానుతుంది. రెండోది శస్త్రం చేస్తే నయం అవుతుంది. మూడోది ప్రాణాంతకం."

సి. సుధాకర్ రావు (మహబూబ్ నగర్)

* * *

మర్యాద లేకపోతే ఎలా?

ఉపాధ్యాయుని ఉడికించడానికి ఒక విద్యార్థి గోడమీద "రావు మాస్టారు పిచ్చివాడు" అని వ్రాశాడు.

అదిచూచి ఇద్దరు విద్యార్థులు తమలో తాము ఇలా అనుకొన్నారు!

"ఇలా మాస్టార్ని గురించి వ్రాయడం చాలా ఘోరం" అన్నాడు ఒకడు.

"కాదూ మరి! శ్రీ రావు మాస్టారు అని ఉండాలి కదా" అన్నాడు రెండవ వాడు.

సి. సుధాకర్ రావు (మహబూబ్ నగర్)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.